# ప్రభుత్వ ఆసుపత్రిలో రోగి సహాయకులకు అన్నప్రసాద పంపిణీ



**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 19 (వుదయం ప్రతినిధి):**

వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా శనివారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన గణపతి స్వామికి ఆరోగ్య సిబ్బంది ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రోగుల సహాయకులకు అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని ఆర్ఎంవో డాక్టర్ కె. ప్రశాంత్, నర్సింగ్ సూపరింటెండెంట్ సంగీత ప్రారంభించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు స్వామివారి కృపతో త్వరితగతిన కోలుకొని ఆరోగ్యవంతులు కావాలని వారు ఆకాంక్షించారు.ఆసుపత్రి ఆవరణలో మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు ఆరోగ్య సిబ్బంది అన్నప్రసాద వితరణ చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 1500 మందికి పైగా రోగుల సహాయకులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి నర్సింగ్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొని విజయవంతం చేశారు.

# పాము కాటు వేస్తే భయపడొద్దు సకాలంలో చికిత్సే పరిష్కారం




**డివిజన్ డీఎంహెచ్‌వో డాక్టర్ భీమా నాయక్**

**కల్వకుర్తి, సెప్టెంబరు 19 (వుదయం ప్రతినిధి):**

అంతర్జాతీయ పాముకాటు దినోత్సవాన్ని కల్వకుర్తి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శ్రీపాద శర్వాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి డివిజన్ డీఎంహెచ్‌వో డాక్టర్ భీమా నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భీమా నాయక్ మాట్లాడుతూ,ప్రకృతిలో ప్రతి జీవికి జీవించే హక్కు ఉందని, ఏ జీవి స్వతహాగా హాని చేయదని, తన ప్రాణానికి ముప్పు వచ్చినప్పుడే కాటేసే ప్రమాదం ఉంటుందని తెలిపారు. పాము కాటు వేసినప్పుడు భయపడకుండా సకాలంలో తగిన జాగ్రత్తలు, నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు.పొలాల్లో, దట్టమైన గడ్డి ఉన్న ప్రాంతాల్లో పనిచేసేటప్పుడు మోకాళ్ల వరకు ఉండే బూట్లు,పొడవాటి ప్యాంట్లు ధరించాలన్నారు. ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం, పొడవైన గడ్డి లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని, పాము కనిపిస్తే సొంతంగా పట్టుకోవడానికి, చంపడానికి ప్రయత్నించకుండా శిక్షణ పొందిన స్నేక్ రెస్క్యూర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ గౌడ్, నేత్ర వైద్య నిపుణులు భావండ్ల వెంకటేష్, హెల్త్ ఆర్గనైజర్ రాధిక, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ రాజు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పాపయ్య, శ్రీనివాస్ గౌడ్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ గుర్తింపు లేని ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయాలి డీవైఎఫ్ఐ



**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 19 (వుదయం ప్రతినిధి):**

నాగర్ కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ గుర్తింపు లేని ప్రైవేట్ ఆసుపత్రులను సీజ్ చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగపూర్ మధు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో జరిగిన డీవైఎఫ్ఐ జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లా కేంద్రంలో ప్రైవేట్ ఆసుపత్రులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని, ఎలాంటి నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా నడుపుతున్నారని విమర్శించారు. ఇప్పటివరకు ప్రభుత్వ గుర్తింపు లేకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు.ఓపీ ఫీజుల పేరుతో ఒక్కో పేషెంట్ నుంచి 500 నుంచి 600 రూపాయల వరకు వసూలు చేస్తున్నారని, ప్రజల ఆరోగ్య సమస్యలను సొమ్ము చేసుకుంటున్నారని మండిపడ్డారు. అనేక ఘటనలు జరిగినా జిల్లా అధికారుల అండదండలతో మళ్లీ ఆసుపత్రులు కొనసాగుతున్నాయని ఆరోపించారు.వెంటనే జిల్లా వైద్యాధికారి స్పందించి గుర్తింపు లేని ఆసుపత్రులను సీజ్ చేయాలని, లేకుంటే డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.శివశంకర్, ఉపాధ్యక్షులు వి.రవి, కుర్మయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి భరత్ కుటుంబాన్ని ఆదుకోవాలి ఎస్ఎఫ్ఐ డిమాండ్




**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 19 (వుదయం ప్రతినిధి):**

విద్యార్థి భరత్ కుటుంబాన్ని ఆదుకోవాలని, వేధించిన లెక్చరర్లను టెర్మినేట్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.తారా సింగ్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బల్మూరు మండలం జినకుంటకు చెందిన కె.భరత్ నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం బీసీ గురుకుల పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడని తెలిపారు. ఈ నెల 12న కళాశాల నుంచి గ్రామానికి వెళ్లిన భరత్‌ను 15న ఫోన్ చేసి కళాశాలకు పంపాలని లెక్చరర్లు చెప్పడంతో, తల్లిదండ్రులు కళాశాలకు వెళ్లాలని చెప్పారని, దీంతో మనస్తాపానికి గురై పొలం నుంచి ఇంటికి వచ్చి ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని ఆవేదన వ్యక్తం చేశారు.కళాశాలలో నాణ్యమైన భోజనం పెట్టడం లేదని, ఉడికి ఉడకని అన్నం, నీళ్ల చారు పెడుతున్నారని, ప్రశ్నించిన విద్యార్థులను సుత్తిలతో చేతులపై కొడుతున్నారని, పచ్చి బూతులు తిడుతూ మానసికంగా వేధిస్తున్నారని ఆరోపించారు.

విద్యార్థిని వేధించిన లెక్చరర్లు ప్రభాకర్ రెడ్డి, శంకర్‌లను తక్షణమే టెర్మినేట్ చేయాలని, ప్రిన్సిపాల్‌ను ట్రాన్స్‌ఫర్ చేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వంశీ, నాయకులు శివప్రసాద్, వాసు, హైమద్, శివ, గణేష్, అజయ్, విజయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో పేద విద్యార్థుల ప్రాణాలకు విలువ లేదా?

**శ్రీపురం గురుకులాన్ని కలెక్టర్ సందర్శించాలి - బీఎస్పీ డిమాండ్**

**నాగర్ కర్నూల్ రూరల్, సెప్టెంబరు 19 (వుదయం ప్రతినిధి):**

శ్రీపురం మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల కళాశాలను జిల్లా కలెక్టర్, ఎంజేపీ గురుకులాల కార్యదర్శి తక్షణమే సందర్శించి సమగ్ర విచారణ చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్ చేసింది. విద్యార్థి భరత్ యాదవ్ ఆత్మహత్యకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరింది.

శనివారం బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బోనాసి రాంచందర్, పార్లమెంట్ ఇంచార్జ్ సి.కళ్యాణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో నాయకులు గురుకులాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, లెక్చరర్ ప్రభాకర్ రెడ్డి విద్యార్థులను తీవ్రంగా వేధించేవారని, కొట్టడం, తన్నడం, బెంచీల మధ్యలో వేసి కొట్టడం వంటి ఆరోపణలు విద్యార్థుల నుంచి వచ్చాయని తెలిపారు. లెక్చరర్ శంకర్ వ్యవహారశైలిపై కూడా ఫిర్యాదులు ఉన్నాయని, విద్యార్థులు తమ సమస్యలను ప్రిన్సిపాల్‌కు స్వేచ్ఛగా చెప్పుకోలేని పరిస్థితి ఉందని ఆరోపించారు. భరత్ యాదవ్ మృతిపై నిష్పక్షపాత విచారణ జరిపి నిజాలు నిగ్గు తేల్చాలన్నారు.

గురుకులంలో కనీస వసతులు లేవని, కిటికీలకు తలుపులు లేవని, బాత్‌రూమ్‌లలో లైట్లు లేవని, హాస్టల్ చుట్టూ ప్రహరీ గోడ లేదని ఆరోపించారు. బాత్‌రూమ్‌లో వెలుతురు లేకపోవడం వల్లే ఓ విద్యార్థి పాముకాటుకు గురై నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు.ఆరోపణలు నిజమని తేలితే లెక్చరర్ ప్రభాకర్ రెడ్డిని సర్వీస్ నుంచి తొలగించాలని, నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపాల్ కవిత, లెక్చరర్ శంకర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంజేపీ ఆర్సీవో శ్రీనివాస్ గౌడ్‌కు వినతిపత్రం సమర్పించారు. బాధ్యులపై చర్యలు తీసుకోకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో బీఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, నాయకులు శ్రీహర్ష ముదిరాజ్, శాయిన్‌పేట్ రాములు, దేవరపాగ రాముడు, జన్ను ఆంజనేయులు, అర్జున్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

**జిల్లెడబండలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.. సర్పంచ్ డి. నాగేష్ నాయుడు**

**గద్వాల సెప్టెంబర్ 19 (వుదయం బ్యూరో)**

ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు చేపడుతున్నామని జిల్లెడబండ గ్రామపంచాయతీ సర్పంచ్ డి. నాగేష్ నాయుడు తెలిపారు. గ్రామపంచాయతీ పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ఆధ్వర్యంలో నిర్వహించారు.అర్హత కలిగిన కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తూ.. ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు మరింత సులభంగా అందేలా గ్రామపంచాయతీ తరపున నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో సేవలను అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తున్నా మని తెలిపారు. గ్రామీణ కుటుంబాలకు రేషన్ సదుపాయం కీలకమైన నేపథ్యంలో అర్హులైన వారికి స్మార్ట్ రేషన్ కార్డులు అందించడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ వ్యవస్థను మరింత సమర్థవంతంగా చేరువ చేయడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తెలుగు సవరన్న, పంచాయతీ కార్యదర్శి శ్రీమతి ఇ. కవిత, జీపీఓ వీరేష్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రజా సంక్షేమమే ప్రాధాన్యం.. అభివృద్ధే లక్ష్యం గ్రామ ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను అందించడంతో పాటు, గ్రామాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు గ్రామపంచాయతీ నిరంతరం కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.




# సిద్దిపేటలో నేటి నుండి 'సిటీ పోలీసు చట్టం' అమలు

**శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ ఆంక్షలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవు — సిద్దిపేట పోలీసు కమిషనరేట్ హెచ్చరిక**

**సిద్దిపేట, సెప్టెంబర్ 19 (వుదయం బ్యూరో)**



జిల్లా వ్యాప్తంగా ప్రజాశాంతి, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా సిద్దిపేట పోలీసు కమిషనరేట్ పరిధిలో 'సిటీ పోలీసు చట్టం' అమలు చేస్తున్నట్లు పోలీసు కమిషనర్ రష్మి పెరుమాళ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ చట్టబద్ధ నిబంధనలు సెప్టెంబరు 20 ఉదయం 06:00 గంటల నుండి అక్టోబరు 05 ఉదయం 06:00 గంటల వరకు అమల్లో ఉంటాయి. ఈ ఉత్తర్వుల ప్రకారం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, నిరసన ప్రదర్శనలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించడంపై పూర్తి ఆంక్షలు విధించారు. అత్యవసర లేదా ముందస్తు ప్రణాళికాబద్ధ కార్యక్రమాలు ఏవైనా నిర్వహించాల్సి వస్తే, సంబంధిత సహాయ పోలీసు కమిషనర్ నుండి ముందస్తు అనుమతి పొందుట తప్పనిసరి. బంద్ ల పేరిట బలవంతంగా వ్యాపార సముదాయాలు, ప్రైవేటు, ప్రభుత్వ సంస్థలు లేదా కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి తెచ్చినా, బెదిరింపులకు గురిచేసినా చట్టపరంగా తీవ్రమైన చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు.

**భారీ శబ్ద పరికరాలు (డీజే) వినియోగంపై నిషేధం:-**

పర్యావరణ శబ్ద కాలుష్య నియంత్రణ చట్టాల ప్రకారం ప్రతిధ్వనించే భారీ శబ్ద పరికరాల (డీజే) వినియోగంపై కూడా ఇదే కాలమితిలో ఆంక్షలు విధించారు. చిన్నపిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారు మరియు పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా ఈ నివారణ చర్యలు చేపట్టారు. ధ్వని వర్ధక పరికరాల (మైక్ సెట్లు) వినియోగం అనివార్యమైతే, సంబంధిత విభాగాధిపతుల అనుమతి పొంది పరిమిత శబ్దంతో మాత్రమే నిర్వహించాల్సి ఉంటుంది.

**ఉల్లంఘిస్తే కఠిన చట్టపరమైన చర్యలు:**

ఈ ఆంక్షలను ఉల్లంఘించి అనుమతి లేకుండా సభలు, ఊరేగింపులు నిర్వహించినా, నిబంధనలకు విరుద్ధంగా శబ్ద పరికరాలు ఏర్పాటు చేసినా లేదా సాధారణ ప్రజాజీవనానికి భంగం కలిగించినా వారిపై కొత్త భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 223 తో పాటు సిటీ పోలీసు చట్టం మరియు ఇతర సంబంధిత చట్టాల కింద కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

# జంగపల్లి అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణమాసం

**- గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి**
**- సర్పంచ్ పాతూరి లావణ్య నరసింహారెడ్డి**

**అక్బర్ పేట భూంపల్లి సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**

సిద్దిపేట జిల్లా అక్బర్‌పేట భూంపల్లి మండలం జంగపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ పోషణమాసం కార్యక్రమాన్ని శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జంగపల్లి గ్రామ సర్పంచ్ పాతూరి లావణ్య నరసింహారెడ్డి, ముఖ్యఅతిథిగా హాజరై,ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పాతూరి లావణ్య నరసింహారెడ్డి, అంగన్వాడి సూపర్వైజర్ విజయలక్ష్మి లు మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు,చిన్నపిల్లల ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ ప్రత్యేక శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. గ్రామంలో పౌష్టికాహార లోపం లేకుండా చేయడమే ఈ పోషణ మాసం ముఖ్య ఉద్దేశమని అన్నారు. గర్భిణులు, బాలింతలు నిత్యం ఆకుకూరలు, గుడ్లు, పాలు,తాజా పండ్లను తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చిన్న పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదలకు పోషక విలువలు గల ఆహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు.



అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో ప్రదర్శించిన వివిధ రకాల పౌష్టికాహార పదార్థాలు, చిరుధాన్యాలు ప్రదర్శనను తిలకించారు. గర్భిణులకు సీమంతాలు నిర్వహించి, చిన్న పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాన్ని వైభవంగా జరిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామగళ్ల స్వామి, వార్డు మెంబర్లు గీత,ఊర్మిళ, అంగన్వాడి టీచర్లు ఎమ్.స్వప్న, పి.స్వప్న, ఆశా వర్కర్ లు లత,ప్రశాంతి లు, మహిళలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# తాండల్లో ఎల్ ఈ డి లైట్లను పంపిణి చేసిన కె. ప్రసాద్ రెడ్డి

**- చీకటి సమస్యకు చెక్ పెట్టేలా ఎల్ఈడి లైట్ల పంపిణీ**
**- ప్రతి తాండలో వెలుగులు నింపడమే లక్ష్యం: కె. ప్రసాద్ రెడ్డి**

**కోహిర్, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి )**



.కోహీర్ మండలం లోని తాండల్లో వెలుగులు నింపేందుకు చర్యలు చేపడుతున్నామని జహీరాబాద్ అసెంబ్లీ నాయకులు కె. ప్రసాద్ రెడ్డి తెలిపారు. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలంలోని గిరిజన తాండల్లో వీధి వెలుగుల సమస్యను దృష్టిలో పెట్టుకుని ఎల్ఈడి లైట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. తాండల్లోని ప్రతి వీధి చీకటి రహితంగా మారాలన్నదే తన లక్ష్యమని వారు పేర్కొన్నారు.ఇందులో భాగంగా గోపి నాయక్ తాండ, లాల్‌సింగ్ తాండ, బడంపేట్ తాండ, మన్యార్పల్లి తాండలకు ఎల్ఈడి లైట్లను అందజేశారు.గతంలో సేడియర్ గుట్ట తాండకు కూడా ఎల్ ఈడి లైట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు.తాండల్లో రాత్రివేళల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తగ్గించేందుకు అవసరమైన ప్రాంతాలను గుర్తించి వెలుగులు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.ఎల్ ఈ డి లైట్ల పంపిణీతో ఊరట ముఖ్యంగా రాత్రివేళల్లో వీధుల్లో సరైన వెలుతురు లేకపోవడంతో మహిళలు, వృద్ధులు, చిన్నారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు.చీకటి వీధుల్లో విషపురుగులు, పాముల భయం కూడా ఉంటుందని పలువురు తాండ వాసులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఎల్ఈడి లైట్ల ఏర్పాటు తమకు ఉపయోగకరంగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు.

**తాండల సమస్యలపై దృష్టి**

ఎల్ఈడి లైట్ల పంపిణీతో పాటు తాండల్లో నెలకొన్న ఇతర మౌలిక సమస్యలను కూడా సంబంధిత దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని స్థానికులు కోరారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్ తదితర సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.ప్రసాద్ రెడ్డి స్వయంగా తాండలకు వచ్చి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం సంతోషంగా ఉందని తాండ వాసులు పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలు తాండల నుంచే ప్రారంభించడం ద్వారా గిరిజన ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారనే భావన కలుగుతోందన్నారు.

**వెలుగులతో మారనున్న రాత్రి దృశ్యం**

ఎల్ఈడి లైట్లు ఏర్పాటు కావడంతో ఇంతకాలం అక్కడక్కడ చీకటిగా కనిపించిన తాండ వీధులు రాత్రివేళల్లో వెలుగులతో కళకళలాడనున్నాయి. ప్రజల భద్రతతో పాటు రాత్రివేళల్లో రాకపోకలకు కూడా సౌకర్యం కలగనుందని స్థానికులు తెలిపారు. మిగిలిన తాండల్లోనూ అవసరమైన ప్రాంతాలను గుర్తించి లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిచరాగడి తాండ సర్పంచ్, కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్, సజ్జాపూర్ ఉప సర్పంచ్ మైసయ్య, గోటీగ్యార్ పల్లి కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ కాంటెస్టెడ్ అభ్యర్థి సుభాష్ రాథోడ్,లాల్ సింగ్ తాండ వార్డు సభ్యులు సంతోష్ రాథోడ్, జైపాల్ నాయక్,సుధాకర్, నాగేష్, కిషన్,మోతీరాం, శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# కమలుద్దీన్‌పూర్ వరకు 9R మైనర్ కాలువ పనులకు శంకుస్థాపన

**తిమ్మాజిపేట, సెప్టెంబరు 19 (వుదయం ప్రతినిధి):**

తిమ్మాజిపేట మండలం చేగుంట కమాన్ వద్ద కేఎల్ఐ మంగనూరు నుంచి కమలుద్దీన్‌పూర్ వరకు చేపట్టనున్న 9R మైనర్ కాలువ పనులకు శనివారం శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పాల్గొని పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కాలువ ద్వారా ఆయా ప్రాంతాల్లో సాగునీటి సమస్య తీరి రైతులకు మేలు జరుగుతుందని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రమణ రావు, తిమ్మాజిపేట మండల నాయకులు వివేక్ రెడ్డి, మల్లయ్య గౌడ్, స్థానిక నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బుద్ధి మార్చుకోని కబ్జా రాయుళ్లు

**హద్దులు చెరిపేసి మళ్లీ కబ్జాకు యత్నం**
**పెరుగు రాజన్న కుంటను కాపాడాలని గ్రామస్తుల డిమాండ్**

**కోహెడ: సెప్టెంబర్ 19 వుదయం ప్రతినిధి**



కోహెడ మండలంలోని తిగలకుంటపల్లి గ్రామ పరిధిలో ఉన్న పెరుగు రాజన్న కుంటపై ఆక్రమణల వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. అధికారులు నిర్ణయించిన హద్దులను చెడగొట్టి చెరువు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.పెరుగు రాజన్న కుంటపై ఆశ చంపుకోలేక కబ్జారాయుళ్లు మళ్లీ కబ్జాకు యత్నిస్తున్నారని గ్రామస్తులు విమర్శించారు. గతంలో అధికారులు చేపట్టిన సర్వేలో నిర్ణయించిన హద్దులను తొలగించి, చెరువు భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు.

**క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

పెరుగు రాజన్న కుంట పరిరక్షణ కోసం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించేందుకు ప్రయత్నించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా హద్దులను చెడగొట్టిన వారిపై విచారణ జరిపి అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.చెరువు భూమి ఆక్రమణలకు గురికాకుండా శాశ్వత హద్దులు కంచె ఏర్పాటు చేసి, పెరుగు రాజన్న కుంటకు న్యాయం చేయాలని గ్రామస్తులు అధికారులను కోరారు. అధికారులు వెంటనే స్పందించి చెరువు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# "క్రషర్ వద్దు పకృతి ముద్దు ఆకుతోటపల్లి గ్రామ ప్రజలు



**రంగారెడ్డి జిల్లా ( వుదయం ప్రతినిధి )**

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండలంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు ఆకుతోటపల్లి గ్రామ ప్రజలు పర్యావరణాన్ని కాపాడడం కోసం ఆకుతోటపల్లిలో అక్రమంగా నిర్వహిస్తున్న అక్రమ క్రషర్ మైనింగ్ నిలిపివేయాలని లేనియెడల మరింత పెద్ద ఎత్తున నిరాహార దీక్ష చేస్తామని ఆమనగల్ బస్టాండ్ నుండి మండల తహసీల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆకుతోటపల్లి గ్రామ ప్రజలు మండల తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు,ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు,గ్రామ ప్రజలు,గ్రామంలో ఉన్న అన్ని రకాల యూత్ యువ నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు, మరియు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున ధర్నా చేశారు

# తాడూరు పీహెచ్‌సీ సమస్యలను పరిష్కరించాలి కేవీపీఎస్ డిమాండ్

**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 19 (వుదయం ప్రతినిధి):**



తాడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్‌లో డీఎంహెచ్‌వో డాక్టర్ కృష్ణకు వినతిపత్రం అందజేశారు.

24 గ్రామాల్లోని 38,375 మందికి సేవలందించాల్సిన పీహెచ్‌సీ నేడు సమస్యల నిలయంగా మారిందని, 20 ఏళ్ల క్రితం ఆపరేషన్లు జరిగేవని, నేడు కనీస సేవలు లేవని ఆవేదన వ్యక్తం చేశారు. పీహెచ్ఎన్ కృపమ్మ డిప్యుటేషన్ రద్దు చేయాలని, హెల్త్ సూపర్‌వైజర్, కంప్యూటర్ ఆపరేటర్, డాక్టర్ అభిరామ్ సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని, యూడీసీ, వార్డుబాయ్, స్వీపర్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. ఆటోక్లేవ్ మిషన్ మరమ్మతు, డెలివరీ సేవల పునరుద్ధరణ, 108 అంబులెన్స్ కేటాయింపు, 12 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి, యోగా భవనం వినియోగంలోకి తేవాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

# వెల్దండలో ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభం



**సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్**

**వెల్దండ సెప్టెంబర్ 19 (వు దయం)**

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ముందు ఏర్పాటు చేసిన నూతన 100 కె.వి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రామ్ నగర్ కాలనీ పరిసర ప్రాంతాల్లో గత కొంతకాలంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుండటంతో, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకుని నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరు చేయించమని తెలిపారు.

ఈ నూతన ట్రాన్స్‌ఫార్మర్ వల్ల విద్యుత్ సమస్యలు పూర్తిగా తొలగిపోయి, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందుతుందని ఆయన అన్నారు. ప్రజల అవసరాల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బస్సమోని శ్రీనివాస్, నాయకులు క్యాసరాపు వెంకటయ్య, బయ్య మల్లయ్య, బాలరాజ్, ఎస్, శేఖర్ , ముదిగొండ రమేష్,పి దేవేందర్, యాదయ్య, సంతోష్ కుమార్, లేమ్మన్ లక్ష్మణ్ , శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కోలాటాలు, భజనల మధ్య మహాగణపతి నిమజ్జనం

**సంగారెడ్డి వుదయం :**

శ్రీ వైకుంఠపురంలో వినాయక చవితి రోజున ప్రతిష్ఠించిన మహాగణపతికి ఐదు రోజులపాటు అభిషేకాలు, గణపతి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఐదో రోజు కోలాటాలు, భజనల మధ్య భక్తిశ్రద్ధలతో మహాగణపతి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జై శ్రీమన్నారాయణ చారిటబుల్ ట్రస్ట్, జగన్నాథ తది ఆరాధన ట్రస్ట్, యువ వికాస్ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



# సర్పంచ్ విద్యాసాగర్ జన్మదిన వేడుకలు



**"చింతల్‌గట్టులో సందడి.. మిత్రులు, గ్రామస్తుల శుభాకాంక్షలు"**

**కోహీర్, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం చింతల్‌గట్టు గ్రామ సర్పంచ్ బంటు విద్యాసాగర్ 35వ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల సందర్భంగా గ్రామంలో సందడి వాతావరణం నెలకొంది. మిత్రులు, గ్రామస్తులు, శ్రేయోభిలాషులు పాల్గొని సర్పంచ్ విద్యాసాగర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యాసాగర్ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని వారు ఆకాంక్షించారు. సర్పంచ్‌గా గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయాలని కోరారు.వేడుకల్లో పాల్గొన్న మిత్రులు, గ్రామ పెద్దలు విద్యాసాగర్‌తో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజలతో కలిసిమెలిసి ఉండే విద్యాసాగర్‌కు జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. మిత్రులు, అభిమానుల మధ్య వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఖలీల్, సంగన్న పాటిల్, జి. రాజు, సుధాకర్, యేసురత్నం, నర్సింలు, రాజు, విజయ్ కుమార్, మధుకర్, నాగన్న, రాజు, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుని సన్నిధిలో సేవా స్ఫూర్తి

**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం**

**శాంతి, సౌభ్రాతృత్వంతో వినాయక చవితి వేడుకలు జరుపుకోవాలి: ఎస్పీ శ్రీనివాసరావు**

**గద్వాల, సెప్టెంబర్ 19 (వుదయం కరస్పాండెంట్)**



వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని జోగులాంబ గద్వాల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు స్వయంగా కార్యక్రమంలో పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులు, భక్తులు, ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ వినాయక చవితి పండుగను ప్రజలందరూ శాంతియుతంగా, సామరస్యంతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భక్తి కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా సమాజంలో సౌభ్రాతృత్వం, పరస్పర సహకారం, శ్రేయస్సు మరింత పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ టాటా బాబు, గద్వాల సీఐ శ్రీను, అలంపూర్ సీఐ వి. ప్రదీప్, ఆర్‌ఐలు నరేష్, వెంకటేష్, హరీష్, ఎస్‌ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు రఘుపతి నాయుడు, పోలీస్ సిబ్బంది, మీడియా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

# బస్సు రద్దుతో ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు



**కల్వకుర్తి, సెప్టెంబరు 19 (వుదయం ప్రతినిధి):**

షాద్‌నగర్ నుంచి ఆమనగల్ వెళ్లే బస్సును రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు దారమేని గణేష్ ఆరోపించారు.శనివారం కల్వకుర్తి ఆర్టీసీ బస్ డిపో సూపరింటెండెంట్ ఠాగూర్, అడిషనల్ సీసీ మల్లయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్వకుర్తి డిపోకు చెందిన రోజువారీ బస్సు ఆమనగల్, తలకొండపల్లి, వివిధ గ్రామాల మీదుగా షాద్‌నగర్ వెళ్లేదని, దాన్ని రద్దు చేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ దారిలో ప్రైవేట్ వాహనాలు లేకపోవడం, ప్రజా రవాణాకు మరో ఆప్షన్ లేకపోవడంతో పల్లె వాసులు అన్ని విధాలుగా నష్టపోతున్నారని అసహనం వ్యక్తం చేశారు. గతంలో మాదిరిగానే ఈ రహదారిలో బస్సును పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో దాసరి రవి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల అనారోగ్య ఘటన: కంటిమీద కునుకు లేకుండా సేవలందించిన గ్రామ నాయకత్వం

**మునిపల్లి (వుదయం):**




పెద్దలోడి పాఠశాలలో ఆహారం వికటించి 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనతో గ్రామంలో ఆందోళన నెలకొన్న వేళ, గ్రామ సర్పంచ్ హనుమంత్ రాజు, ఉపసర్పంచ్ మన్నె ప్రేమానంద్ వెంటనే స్పందించి బాధిత విద్యార్థులకు అండగా నిలిచారు. రాత్రింబవళ్లు ఆసుపత్రుల వద్దే ఉంటూ వైద్య సేవలను పర్యవేక్షించడం, తల్లి దండ్రులకు ధైర్యం చెప్పడం, అవసరమైన సౌకర్యాలు కల్పించడం ద్వారా మానవత్వాన్ని చాటుకున్నారు.ఘటన జరిగిన వెంటనే విద్యార్థులు చికిత్స పొందుతున్న ఆసుపత్రులను సందర్శించిన సర్పంచ్ హనుమంత్ రాజు, ఉపసర్పంచ్ ప్రేమానంద్ వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రాత్రి 11 గంటల నుంచి తెల్లవారుజామున 1 గంట వరకు ఆసుపత్రుల్లోనే ఉండి వైద్యులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి విద్యార్థికి మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్యులను కోరారు.

విద్యార్థుల వెంట ఉన్న తల్లిదండ్రుల ఇబ్బందులను గుర్తించిన గ్రామ నాయకత్వం వారికి అన్ని విధాలా సహకారం అందించింది. ఆసుపత్రుల వద్ద ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం మరియు రాత్రి భోజనాల ఏర్పాట్లు చేసి, బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పింది. పిల్లలు పూర్తిగా కోలుకుని క్షేమంగా గ్రామానికి చేరుకునే వరకు నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, క్లిష్ట సమయంలో విద్యార్థుల ప్రాణాలకు ప్రాధాన్యతనిస్తూ అహర్నిశలు శ్రమించిన సర్పంచ్ హనుమంత్ రాజు, ఉపసర్పంచ్ మన్నె ప్రేమానంద్ సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులందరూ ప్రస్తుతం కోలుకుంటుండటం ఆనందదాయకమని, గ్రామ నాయకత్వం చూపిన సేవాభావం ప్రజల మన్ననలు పొందుతోందని తెలిపారు.

# ప్రమాద బాధితుడికి సీఎం రిలీఫ్ ఫండ్



**రూ.1.75 లక్షల చెక్కు అందజేసిన పానుగోటి రవీందర్‌రావు**

**వెల్దండ సెప్టెంబర్ ,19 వు దయం)**

మండలంలోని కొట్ర గ్రామానికి చెందిన చల్ల మల్ల రామస్వామి కొద్ది నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని గుర్తించిన కాంగ్రెస్ నాయకులు పానుగోటి రవీందర్‌రావు ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి దరఖాస్తు చేయించారు. ప్రభుత్వం రూ.1,75,000 సీఎం రిలీఫ్ ఫండ్‌ను మంజూరు చేసింది. మంజూరైన చెక్కును శనివారం కొట్ర గ్రామ సర్పంచ్ శారద చెన్నయ్యతో కలిసి కాంగ్రెస్ నాయకులు పానుగోటి రవీందర్‌రావు బాధితుడు చల్ల మల్ల రామస్వామికి అందజేశారు.ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడుతూ.. పేద, నిరుపేద కుటుంబాలకు ఆపద సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఆర్థిక భరోసాగా నిలుస్తోందని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరు కావడం సంతోషకరమన్నారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు కడారి శ్రీనివాస్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక 108 సిబ్బందికి రాష్ట్రస్థాయి ప్రశంసా పత్రాలు

* ఉత్తమ సేవలకు గుర్తింపు
* పైలెట్ ప్రభాకర్, ఈఎంటీ ఎల్లప్పలకు సత్కారం
* జిల్లాకు గర్వకారణమన్న స్థానికులు

**దుబ్బాక, సెప్టెంబర్ 19, వుదయం:**



సిద్దిపేట జిల్లా దుబ్బాక 108 అంబులెన్స్ సిబ్బందికి రాష్ట్రస్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. గడిచిన త్రైమాసికంలో 108 సేవల్లో ఉత్తమ సేవలు అందించినందుకుగాను దుబ్బాక 108 లో విధులు నిర్వహిస్తున్న పైలెట్ ప్రభాకర్, ఈఎంటీ ఎల్లప్పలకు స్టేట్ లెవెల్ లో ప్రశంసా పత్రాలు శనివారం అందజేశారు. ప్రమాద బాధితులు, గర్భిణీలు, అత్యవసర రోగులకు సకాలంలో సేవలు అందించడంలో వీరు చూపిన అంకితభావం, వేగవంతమైన స్పందన, మానవతా దృక్పథం ఇతర సిబ్బందికి ఆదర్శంగా నిలిచిందని ఉన్నతాధికారులు కొనియాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 108 సిబ్బందిలో ఉత్తమ పనితీరు కనబరిచిన వారిని ఎంపిక చేసి ఈ అవార్డులను ప్రదానం చేయడం జరిగింది. దుబ్బాక ప్రాంతంలో గత కొన్ని నెలలుగా 108 సేవలకు వచ్చిన కాల్స్ కు అతి తక్కువ సమయంలో స్పందించి ప్రాణాలు కాపాడడంలో ప్రభాకర్, ఎల్లప్పలు కీలక పాత్ర పోషించారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో సైతం నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు వారిని అభినందిస్తూ, ఇది దుబ్బాకకే గర్వకారణమని పేర్కొన్నారు. 108 సేవలు మరింత బలోపేతం కావాలని, ఇలాంటి సిబ్బందిని ప్రభుత్వం ప్రోత్సహించాలని కోరారు.

# కరెంటు కోతలపై రైతుల ఆందోళన

**సబ్‌స్టేషన్‌ను ముట్టడించి నిరసన.. పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన**

**10 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని ఏఈ హామీ**

**ఐజ, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**



విద్యుత్ కోతలతో పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తూ ఏక్లాస్‌పురం, దేవబండ గ్రామాలకు చెందిన రైతులు శనివారం ఐజ పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌ను ముట్టడించారు. ఇప్పటికే వర్షాలు లేక వర్షాధార పంటలు ఎండిపోతున్నాయని, కనీసం బోర్ల కింద సాగు చేస్తున్న పంటలనైనా కాపాడుకుందామంటే విద్యుత్ సరఫరా సక్రమంగా లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించాల్సి ఉండగా, సుమారు 12 గంటలు కూడా సరఫరా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోజుకు దాదాపు 7 గంటల మేర మాత్రమే విద్యుత్ అందుతుండటంతో పంటలకు సాగునీరు అందక ఎండిపోతున్నాయని తెలిపారు. విద్యుత్ సరఫరాను సక్రమంగా చేసి పంటలను కాపాడాలని డిమాండ్ చేశారు.రైతులతో స్థానిక విద్యుత్ శాఖ ఏఈ చెన్నయ్య మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పైస్థాయి నుంచి వచ్చిన ఆదేశాల మేరకు రైతులకు అందాల్సిన 10 గంటల విద్యుత్‌ను పూర్తిస్థాయిలో సరఫరా చేస్తామని తెలిపారు. దీంతో రైతులు ఆందోళనను విరమించారు. కార్యక్రమంలో సర్పంచ్ కురువ నాగన్న, మాజీ సర్పంచ్ కోడెల తిమ్మప్ప, వార్డు సభ్యులు, ఏక్లాస్‌పురం, దేవబండ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

# రామ్‌నగర్ గణనాథుడిని దర్శించుకున్న దండు జగన్ కుటుంబం



**వెల్దండ సెప్టెంబర్ 19 (వు దయం )**

మండల కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీలో కొలువుదీరిన గణనాథుడిని మండల కేంద్రానికి చెందిన దండు జగన్ కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం రాత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దండు జగన్ మాట్లాడుతూ.. వినాయక చవితి పండుగ భక్తి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందని, విఘ్నేశ్వరుడిని భక్తిశ్రద్ధలతో పూజించడం ద్వారా మనసుకు ప్రశాంతత, ఆధ్యాత్మిక భావన కలుగుతుందని అన్నారు.అలాగే తరతరాలుగా వస్తున్న సనాతన సంప్రదాయాలు,ఆచారాలను గౌరవిస్తూ వాటి విశిష్టతను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. పండుగలు ప్రజలను ఐక్యంగా ఉంచడంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని తెలిపారు. అనంతరం వినాయక భక్త బృందం సభ్యులు దండు జగన్ కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. కార్యక్రమంలో భక్త బృందం సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.

# జూరాల నీళ్లు బంద్.. రైతుల సెగతో కారు వెనక్కి!



**కుడి కాలువ మూసివేతపై భగ్గుమన్న అన్నదాతలు.. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి వాహనాన్ని అడ్డుకున్న రైతులు**

**గద్వాల సెప్టెంబర్ 19 (వుదయం కరస్పాండెంట్)**

జూరాల డ్యామ్ నుంచి సాగునీరు అందకపోవడంతో రైతుల ఆగ్రహం కట్టలు తెంచుకుంది. కుడి కాలువను అకస్మాత్తుగా మూసివేయడాన్ని నిరసిస్తూ రైతులు గద్వాల జిల్లా కేంద్రంలో రోడ్డెక్కారు. గంటల తరబడి ఆందోళన నిర్వహిస్తూ సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.రైతుల నిరసన కొనసాగుతున్న సమ యంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడి కారు అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి ఒక్క సారిగా ఉద్రిక్తంగా మారింది. ఆగ్రహించిన రైతులు కారును అడ్డుకున్నారు. దీంతో డ్రైవర్ వాహనాన్ని వెనక్కి తిప్పుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. సాగునీటి కోసం రోడ్డెక్కిన రైతులు.. సమస్య పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# తెలంగాణ జలసిరి'తో భూగర్భ జలాల పునరుజ్జీవం

**కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఫామ్ పాండ్, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్**

**ప్రజా భాగస్వామ్యంతో జిల్లాను ఆదర్శంగా నిలపాలని పిలుపు**

**సిద్దిపేట, సెప్టెంబర్ 19 (వుదయం బ్యూరో)**



వర్షపు నీటిని సంరక్షించి, భూగర్భ జల మట్టాలను పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'తెలంగాణ జలసిరి' కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో జలసిరి కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన 'ఫామ్ పాండ్' (పంటకుంట) మరియు 'రూఫ్ వాటర్ హార్వెస్టింగ్' నిర్మాణాలను (వర్షపు నీటి ఇంకుడు నిర్మాణాలు) కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కలెక్టరేట్ క్యాంప్ ఆఫీస్ ఫామ్ పాండ్‌లోకి గణనీయంగా నీరు చేరిందని, దాదాపు 3 అడుగుల మేర వర్షపు నీరు నిల్వ ఉండి భూగర్భంలోకి ఇంకుతోందని తెలిపారు. అలాగే భవనంపై పడే వర్షపు నీటిని ఒడిసిపట్టే రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణ పనులు కూడా దాదాపు పూర్తయ్యాయని వెల్లడించారు. తెలంగాణ జలసిరి లక్ష్య సాధనలో భాగంగా ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, ప్రతి పొలానికి పంటకుంట, ప్రతి గ్రామానికి నీటి సంరక్షణ నిర్మాణం చేపట్టేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ముందుగా అన్ని గ్రామాలు, మండలాల్లోని ప్రభుత్వ భవనాలపై రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలను నమూనాగా (మోడల్‌గా) ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. వర్షపు నీటిని సంరక్షించడం ద్వారానే భవిష్యత్తు తరాలకు నీటి భద్రత లభిస్తుందని, ప్రజలను ఇందులో భాగస్వాములను చేస్తూ సిద్దిపేట జిల్లాను నీటి సంరక్షణలో రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# తిమ్మప్ప స్వామి ఆలయానికి సీసీ రోడ్డు

**సంపత్‌కుమార్ విజ్ఞప్తితో మల్లు రవి నిధులు మంజూరు**

**భూమిపూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు.. ఆలయ అభివృద్ధికి కృషి**

**అయిజ, సెప్టెంబర్ 19 (వు దయం ప్రతినిధి)**

అయిజ పట్టణంలోని కట్టకింద తిమ్మప్ప స్వామి ఆలయానికి సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఆలయానికి చేరుకునే భక్తులు, స్థానిక ప్రజల రాకపోకలకు సౌకర్యం కల్పించే ఉద్దేశంతో చేపట్టిన ఈ అభివృద్ధి పనులకు కాంగ్రెస్ నాయకులు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ కట్ట కింద తిమ్మప్ప స్వామివారిని దర్శించుకున్న నాయకులు.. ఆలయానికి సీసీ రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ నిర్వహించారు.ఏఐసీసీ కార్యదర్శి, ఛత్తీస్‌గఢ్ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే డా. ఎస్.ఏ. సంపత్ కుమార్ విజ్ఞప్తి మేరకు పార్లమెంట్ సభ్యుడు మల్లు రవి సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆలయ అభివృద్ధి, ప్రజల సౌకర్యం కోసం నిధులు మంజూరు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావల్లి ఆచారి, సింగిల్ విండో చైర్మన్ పోతుల మధుసూదన్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని భూమిపూజ నిర్వహించారు. ఆలయ అభివృద్ధితో పాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు నాయకులు తెలిపారు.

**భారీగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మహబూబ్ పాషా, కౌన్సిలర్లు చిన్నికృష్ణ, ఎస్. మద్దిలేటి, మైనర్ బాబు, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు డాన్ వీరన్న, మాజీ కౌన్సిలర్లు బోయ లక్ష్మన్న, కాజా, ఎస్సీ-ఎస్టీ మానిటరింగ్ కమిషన్ సభ్యుడు మాల మల్లికార్జున్, 14వ వార్డు ఇంచార్జ్ మేస్త్రి శీను, 1వ వార్డు ఇంచార్జ్ తెలుగు తాయప్ప, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఉప్పరి బస్వరాజ్, పణంపల్లి రాములు, పెద్ద కృష్ణ, రామంజి, నరసింహ, దేవబండ లక్ష్మన్న, తుప్పత్రాల పాండు, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షాలు, యువ నాయకుడు అడ్వకేట్ కురువ వీరేష్ తదితరులు పాల్గొన్నారు.శ్రీ శ్రీ కట్టకింద తిమ్మప్ప స్వామివారి ఆశీస్సులతో అయిజ పట్టణం మరింత అభివృద్ధి చెందాలని నాయకులు ఆకాంక్షించారు.



# కేసుల సత్వర పరిష్కారానికి సమన్వయం తప్పనిసరి

**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 19 (వుదయం బ్యూరో):**



బాధితులకు సకాలంలో న్యాయం అందించడమే పోలీసు, న్యాయ వ్యవస్థల ప్రధాన లక్ష్యమని, కేసుల త్వరితగతిన పరిష్కారానికి సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ సూచించారు.

శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాకాంత్ అధ్యక్షతన కోర్ట్ కోఆర్డినేషన్ సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లలో నమోదైన కేసులు, కోర్టుల్లో విచారణ దశలో ఉన్న కేసుల పురోగతి, కోర్టు వ్యవహారాల నిర్వహణపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోక్సో కేసులు, మహిళలపై జరుగుతున్న అక్రమాలు, సైబర్ నేరాలు, హత్య, దోపిడీ వంటి తీవ్రమైన నేరాల్లో శాస్త్రీయ ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాధారాలను బలంగా సేకరించి, నిర్ణీత గడువులోగా ఛార్జ్‌షీట్‌లను కోర్టులో సమర్పించాలని ఆదేశించారు. నేరస్థులకు తగిన శిక్ష పడేలా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, కోర్ట్ లైజన్ ఆఫీసర్లు పూర్తి సమన్వయంతో పని చేయాలని సూచించారు.కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించేందుకు అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. అలాగే నిందితులపై ఉన్న నాన్‌బెయిలబుల్ వారెంట్లను వేగంగా అమలు చేసి, వారిని సమయానికి కోర్టులో హాజరుపరచాలని ఆదేశించారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం, న్యాయ సేవా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేసిన పోలీసు అధికారులను, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా డీఎస్పీలు బుర్రి శ్రీనివాసులు, సాయి వెంకట్ రెడ్డి, సీఐలు అశోక్ రెడ్డి, శంకర్, ఎస్సైలు వెంకట్ రెడ్డి, రమేష్, రాములు, అభిషేక్ రెడ్డి, కోర్టు డ్యూటీ పోలీసు సిబ్బంది, పీపీ లు తదితరులు పాల్గొన్నారు.

# గనిలో అనుమానాస్పద వాహనాలు

**కార్మికుల అప్రమత్తతతో పోలీసులకు సమాచారం**

**తాండూరు సెప్టెంబర్ 19 వుదయం ప్రతినిధి**





గనుల్లో కేబుల్ దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గని పరిసరాల్లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న రెండు వాహనాలను గని కార్మికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించిన ఘటన కలకలం రేపింది. రాత్రి సుమారు 12 గంటల సమయంలో TG08AH2496 నంబర్ గల బెలినో కారు, TS08UD2550 నంబర్ గల ర్యాలీ (ఆటో) వాహనం అనుమానాస్పదంగా కనిపించడంతో కార్మికులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించారు.గనుల్లో గతంలో పలుమార్లు కేబుల్ దొంగతనాలు జరిగిన నేపథ్యంలో కార్మికులు రాత్రివేళ ప్రత్యేక నిఘా ఉంచుతున్నట్లు సమాచారం. ఈ క్రమంలో శుక్రవారం అర్ధరాత్రి రెండు వాహనాలు అనుమానాస్పదంగా కనిపించడంతో వెంటనే గని యజమానులకు సమాచారం ఇచ్చి, పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు వాహనాలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది.గత 15 రోజుల వ్యవధిలో అనుమానాస్పదంగా సంచరించిన ఓ ఆటోతో పాటు మరో కారును కూడా పోలీసులు పట్టుకున్నట్లు సమాచారం. అయితే ఆటోలో వచ్చినట్లు అనుమానిస్తున్న వ్యక్తుల ఆచూకీ ఇప్పటివరకు లభించలేదని తెలిసింది. ప్రస్తుతం ఆటో కరణ్‌కోట్ పోలీస్ స్టేషన్ స్వాధీనంలో ఉన్నట్లు సమాచారం.ఈ ఘటనపై కరణ్‌కోట్ ఎస్ఐ వినోద్ రాథోడ్ విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. గనుల్లో జరుగుతున్న కేబుల్ దొంగతనాలకు ఈ వాహనాలకు ఏమైనా సంబంధం ఉందా? అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం. వాహనాల వివరాలు, వాటి రాకపోకలపై విచారణ కొనసాగుతున్నట్లు తెలిసింది.

# ప్రజా కళా జాతరను జయప్రదం చేయాలి

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 19(వుదయం)**



ప్రజాయుద్ధభేరి, ప్రజా కళాకారిణి విమలక్క పాటల ప్రస్థానం ప్రారంభమై 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ నెల 26, 27, 28 తేదీల్లో ఆర్టీసీ కళ్యాణ మండపం హైదరాబాద్‌లో నిర్వహించనున్న అరుణోదయ ప్రజా కళాజాతరను జయప్రదం చేయాలని అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుడుం స్వామి అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో అరుణోదయ ప్రజా కళాజాతర కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా అరుణోదయ సాంస్కృతిక సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తుడుం స్వామి మాట్లాడుతూ ప్రజల సమస్యలు, సామాజిక చైతన్యం, మహిళల చైతన్యం, హక్కుల కోసం పాటను ఆయుధంగా మలచడంలో విమలక్క సాగించిన కళా ప్రస్థానం స్ఫూర్తిదాయకమన్నారు. అలాగే తెలంగాణ ఉద్యమంలో గ్రామ గ్రామాన తిరుగుతూ తన మాట పాట ఆటలతో ప్రజలను చైతన్యం చేస్తూ ఉద్యమంలో ఉవ్వెత్తున పాల్గొనేలా చేయడంలో విమలక్క పాత్ర ఎంతో క్రియాశీలకంగా ఉందన్నారు. బహుజన బతుకమ్మ పేరుతో ఊరూరా తిరుగుతూ బతుకమ్మ యొక్క ప్రాధాన్యత తెలియజేస్తూ, కొన్ని గ్రామాలలో దళిత మహిళలు బతుకమ్మలు పండగలో పాల్గొనకుండా కుల వివక్షతకు గురైతే వారికి కూడా కులవర్గ పోరాటాలు లేకుండా తెలంగాణ ప్రజలందరూ ముఖ్యంగా మహిళలు బతుకమ్మ వేడుకలలో పాల్గొనాలని వారిని చైతన్యం చేస్తున్నారు. విమలక్క జీవితం మొత్తం ప్రజా ఉద్యమాలు బడుగు బలహీన, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాటం చేస్తున్నారు. ప్రజా కళా జాతరలో పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గూని నందు, మాసాన్ పల్లి ఎమోజి, గూని కుమార్, తిప్పారం యాదగిరి, దయ్యాల కరుణాకర్, కూచిగారి నరేష్, మాసాన్ పల్లి బాలయ్య, జోగు శ్రీకాంత్,మాసాన్ పల్లి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఇసుకపై జీఎంఆర్ చిత్రపటం

**వుదయం, తెల్లాపూర్ ప్రతినిధి (సెప్టెంబర్ 19)**

పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం అధ్యక్షులు చెన్నారెడ్డి తన అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్నారు. ఒడిశా రాష్ట్రంలోని పూరి బీచ్‌లో సముద్ర తీరంలోని ఇసుకపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చిత్రపటాన్ని ప్రత్యేకంగా వేయించారు. ఈ సందర్భంగా జీఎంఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. పూరి బీచ్‌లో ఇసుకపై ఎమ్మెల్యే చిత్రపటాన్ని రూపొందించడం స్థానికంగా ఆకట్టుకుంది.

## జాతీయ లోక్‌అదాలత్‌లో జోగుళాంబ గద్వాల జిల్లాకు నాలుగో స్థానం

**లోక్‌అదాలత్ విజయవంతానికి కృషి చేసిన అధికారులకు ప్రశంసలు – సమన్వయ సమావేశంలో అభినందించిన ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కే. కళ్యాణ్ చక్రవర్తి**

**పెండింగ్ కేసుల పరిష్కారంతో పాటు ప్రజలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం**

**గద్వాల, సెప్టెంబర్ 19 (వుదయం కరస్పాండెంట్)**



న్యాయపరమైన అంశాల పరిష్కారం, వివిధ ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, పెండింగ్ కేసుల పరిష్కారం, ప్రజలకు సత్వర న్యాయం అందించే అంశాలపై జోగుళాంబ గద్వాల జిల్లా ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో శనివారం కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కే. కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో న్యాయ, పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. సంబంధిత శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు పెండింగ్ కేసుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో సమగ్రంగా చర్చించారు. న్యాయపరమైన అంశాల్లో వివిధ శాఖల సహకారం, సమన్వయం కీలకమని అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానం సెప్టెంబర్ 12న నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో జోగుళాంబ గద్వాల జిల్లా నాలుగో స్థానం సాధించడంపై ప్రిన్సిపల్ జిల్లా జడ్జి కే. కళ్యాణ్ చక్రవర్తి హర్షం వ్యక్తం చేశారు. లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయడంలో సమన్వయంతో పని చేసిన అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. లోక్‌అదాలత్‌లో కేసుల పరిష్కారానికి కీలకంగా పనిచేసిన కోర్టు డ్యూటీ అధికారులకు ప్రత్యేకంగా ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే లక్ష్యంతో అంకితభావంతో పనిచేసిన అధికారుల సేవలను జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు కూడా ప్రశంసించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ కే. శంకర్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుమోహన్, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణ, గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల, అలంపూర్, శాంతినగర్ సర్కిల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ముస్లిం యువత ఆధ్వర్యంలో పాఠశాలకు మట్టి వినాయక విగ్రహం

**అచ్చంపేట సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి )**

ప్రకృతి పరిరక్షణ, మత సామరస్యం, సోదరభావాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో "గ్రీన్ హెల్త్ ఫౌండేషన్" సభ్యులు షరీన్, హమీద్ ,సాదిక్, రఫీక్ అచ్చంపేట SVR గ్రామర్ హై స్కూల్ విద్యార్థులకు పర్యావరణహిత మట్టి వినాయక విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీవ జాతులన్నింటికీ ఆధారమైన ప్రకృతిని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పండుగలను పర్యావరణహితంగా జరుపుకోవడంతో పాటు మత సామరస్యాన్ని, సోదరభావాన్ని చాటిచెప్పడమే తమ ఉద్దేశం అని తెలిపారు. మతాలు వేరైనా మనమంతా భారతీయులమే. ఒకరి పండుగలను మరొకరు గౌరవిస్తూ, ప్రేమతో, సోదరభావంతో కలిసి జీవిద్దాం. మతాల పేరుతో మన మధ్య గోడలు కాకుండా, మానవత్వంతో మన మధ్య బంధాలు నిర్మిద్దాం. మత సామరస్యాన్ని కాపాడుతూ సమాజంలో ఐక్యతను పెంపొందిద్దాం అని వారు పిలుపునిచ్చారు. 5 రోజులు పూజల అనంతరం మండలంలోని నడింపల్లి చేరువు లో శనివారం ఘనంగా నిమజ్జనం చేశారు .

## సీఎంఆర్ఎఫ్ పేదలకు ఆపన్నహస్తం



*** వైద్య ఖర్చులకు ఆర్థిక భరోసా.. సర్పంచ్ పంజ స్వామి**

**దౌల్తాబాద్ సెప్టెంబర్ 19 (వుదయం):**

అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ఆపన్న హస్తంగా నిలుస్తోందని గాజులపల్లి గ్రామ సర్పంచ్ పంజ స్వామి అన్నారు. ఎమ్మెల్సీ యాదవరెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

గాజులపల్లి గ్రామానికి చెందిన గొల్లపల్లి శీల భరత రమేష్‌కు రూ.2,400, తోట యాదగిరికి రూ.8,500, పడిగే బిక్షపతికి రూ.6,000, తొగుట గ్రామానికి చెందిన ఎం. మౌనికకు రూ.22,000 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా అందుతున్న సాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సర్పంచ్ తెలిపారు.

పేద ప్రజలకు ఖరీదైన వైద్యం భారంగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందే ఆర్థిక సహాయం వారికి ఎంతో ఊరటనిస్తుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పంజ స్వామి పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయడానికి సహకరించిన ఎమ్మెల్సీ యాదవరెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పంజ స్వామిని వారు అభినందించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి నర్సింలు, వడ్ల చందు, గాడి ఆంజనేయులు, మరికంటి ప్రవీణ్, పోతుగంటి మల్లారెడ్డి, మహంకాళి గంగులు, గొల్లపల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రత్యక్ష అభ్యాస అనుభూతి

**కొండపోచమ్మ సాగునీటి ప్రాజెక్ట్‌కు విద్యా పర్యటన**

**సెయింట్ విన్సెంట్స్ హైస్కూల్ విద్యార్థులకు క్షేత్రస్థాయి పరిశీలన**

**పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ జానెట్ ఆదేశాల మేరకు విజయం సాధించిన ఫీల్డ్ ట్రిప్**

**జగదేవపూర్, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**



తరగతి గది బోధనతో పాటు విద్యార్థులకు ఆచరణాత్మక, ప్రత్యక్ష జ్ఞానాన్ని అందించాలనే దృఢ సంకల్పంతో జగదేవ్‌పూర్ మండలం ఆలిరాజ్‌పేట్‌లోని సెయింట్ విన్సెంట్స్ ఉన్నత పాఠశాల 9, 10వ తరగతుల విద్యార్థులకు శనివారం కొండపోచమ్మ సాగునీటి ప్రాజెక్ట్ (రిజర్వాయర్) సందర్శన కార్యక్రమం (ఫీల్డ్ ట్రిప్) నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రెవరెండ్ సిస్టర్ జానెట్ గారి ప్రత్యేక మార్గదర్శకంలో ఈ విద్యా సంబంధ విహారయాత్రను ఏర్పాటు చేశారు.

శనివారం ఉదయం 9:40 గంటలకు పాఠశాల నుండి ప్రయాణమైన విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో సురక్షితంగా ఉదయం 10:30 గంటలకు కొండపోచమ్మ డ్యామ్‌ను చేరుకున్నారు. అక్కడికి చేరుకున్న అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులకు కొండపోచమ్మ ప్రాజెక్ట్ విశిష్టత, నిర్మించిన ఉద్దేశం, నీటి నిల్వ సామర్థ్యం, నియోజకవర్గానికి మరియు రాష్ట్రానికి సాగు, తాగునీటి నిర్వహణలో ఇది వహిస్తున్న కీలక పాత్ర గురించి క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తితో డ్యామ్‌ను, దాని పరిసర ప్రాంతాలను పరిశీలించి నీటి సంరక్షణపై ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించుకున్నారు. డ్యామ్ ప్రాంగణంలో జ్ఞానదాయకమైన సమయాన్ని గడిపిన అనంతరం మధ్యాహ్నం 1:21 గంటలకు సురక్షితంగా పాఠశాలకు చేరుకున్నారు. ఈ సందర్శన విద్యార్థులకు ఎంతగానో విజ్ఞానాన్ని, మరువలేని అనుభూతిని అందించిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమంలో 9వ మరియు 10వ తరగతుల ఉపాధ్యాయులు సిస్టర్ రేణు, డి.కె. కర్ణాకర్, మరియు ఎమ్. రమేష్ పాల్గొన్నారు.

## ధన్వాడ మోడల్ స్కూల్లో విద్యార్థులు అ స్వస్థత గురైనారు

**మరికల్ సెప్టెంబర్ ( 19 వుదయం ప్రతినిధి)**



ధన్వాడ మండల కేంద్రంలోని మోడల్ హైస్కూల్లో శనివారం ఉదయం అల్పాహారం తినే సమయంలో విద్యార్థినులకు బోండా బజ్జి తినడంతో అ స్వస్థతకు 18 మంది విద్యార్థినిలు రితిక లావణ్య వైష్ణవి విద్యాగాని తో పాటు విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారు మరియు మధ్యాహ్నం భోజనం సమయానికి అ స్వస్థత కడుపులో మంట వాంతులు విరోచనాలు కావడంతో వెంటనే ప్రిన్సిపల్ అప్రమత్తమై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు మరియు మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆరోగ్య కేంద్రానికి తరలించారు ప్రస్తుతానికి ఆరోగ్యం నిలకడ ఉందని వైద్యులు తెలిపారు

## ధన్వాడ మోడల్ స్కూల్లో విద్యార్థులు అ స్వస్థత గురైనారు

**మరికల్ సెప్టెంబర్ ( 19 వుదయం ప్రతినిధి)**



ధన్వాడ మండల కేంద్రంలోని మోడల్ హైస్కూల్లో శనివారం ఉదయం అల్పాహారం తినే సమయంలో విద్యార్థినులకు బోండా బజ్జి తినడంతో అ స్వస్థతకు 18 మంది విద్యార్థినిలు రితిక లావణ్య వైష్ణవి విద్యాగాని తో పాటు విద్యార్థులు అనారోగ్యానికి గురయ్యారు మరియు మధ్యాహ్నం భోజనం సమయానికి అ స్వస్థత కడుపులో మంట వాంతులు విరోచనాలు కావడంతో వెంటనే ప్రిన్సిపల్ అప్రమత్తమై ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకువెళ్లారు మరియు మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆరోగ్య కేంద్రానికి తరలించారు ప్రస్తుతానికి ఆరోగ్యం నిలకడ ఉందని వైద్యులు తెలిపారు

## విద్యార్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్**

**ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ**

**సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో హనుమకొండలో రాష్ట్రస్థాయి వేడుకలు**

**సిద్దిపేట, సెప్టెంబర్19 (వుదయం బ్యూరో)**




దేశంలో విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యా రంగాభివృద్ధి కోసం గత 90 ఏళ్లుగా ఏఐఎస్ఎఫ్ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ హెచ్చరించారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవాల గోడ పత్రికను (వాల్ పోస్టర్) ఆయన జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఆవిర్భవించిన భారతదేశంలోనే మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని గుర్తుచేశారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలని, విద్యా రంగంలో పెరుగుతున్న ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణను అడ్డుకోవడానికి నిరంతరం పోరాడుతున్నామని తెలిపారు. విద్యార్థులకు రావలసిన స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పక్కనబెట్టాయని, విద్యార్థులను మత రాజకీయాల కోసం వాడుకోవాలని చూస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో హనుమకొండలో నిర్వహించే 90వ వార్షికోత్సవ మహాసభలను విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో భవిష్యత్ విద్యార్థి ఉద్యమ కార్యచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల్ల నరేష్, జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్, జిల్లా నాయకులు బత్తుల రంజిత్, సందీప్, సాయి ప్రమోద్, ప్రణవ్, రోహిత్, వినయ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాల గణేష్ నిమజ్జనంలో ఉత్సాహంగా పాల్గొన్న సర్పంచ్ విద్యాసాగర్

**కోహీర్ సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి )**



కోహీర్ మండలంలోని చింతలగట్టు గ్రామంలో బాల గణేష్ నిమజ్జన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ బాల గణేష్ ఉత్సవాల్లో పాల్గొంటున్న చిన్నారులకు నిమజ్జన కార్యక్రమంలో ఉపయోగించేందుకు కోలలు అందజేశారు. నిమజ్జన ఊరేగింపులో సర్పంచ్ విద్యాసాగర్ స్వయంగా పాల్గొని చిన్నారులతో కలిసి ఉత్సాహంగా డాన్స్ చేశారు. దీంతో నిమజ్జన వేడుకల్లో మరింత సందడి నెలకొంది. సర్పంచ్ డాన్స్ చేస్తూ చిన్నారులను ఉత్సాహపరచడంతో ఉత్సవాల్లో పాల్గొన్న వారిలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా సర్పంచ్ విద్యాసాగర్ మాట్లాడుతూ బాలలలో భక్తి, ఆధ్యాత్మిక భావనలతో పాటు ఐక్యత, స్నేహభావం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బాల గణేష్ ఉత్సవ నిర్వాహకులు, గ్రామ ప్రజలు, చిన్నారులు పాల్గొన్నారు. కోలలు అందజేసి, నిమజ్జన వేడుకల్లో చిన్నారులతో కలిసి ఉత్సాహంగా పాల్గొన్న సర్పంచ్ విద్యాసాగర్‌కు నిర్వాహకులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రగతి కళాశాలలో ఘనంగా నూతన విద్యార్థుల స్వాగతోత్సవం

**(ఫ్రెషర్స్ పార్టీ) సందడిగా సాంస్కృతిక ప్రదర్శనలు**

**విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, స్పష్టమైన లక్ష్యాలను అలవర్చుకోవాలని పిలుపు**

**గజ్వేల్, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**




గజ్వేల్ పట్టణంలోని ప్రగతి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో నూతనంగా చేరిన విద్యార్థుల కోసం 'ఫ్రెషర్స్ పార్టీ'ని శనివారం అత్యంత కోలాహలంగా నిర్వహించారు. జూనియర్ విద్యార్థులకు సీనియర్లు ఆత్మీయ స్వాగతం పలకడంతో కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాల్లో విద్యార్థులు పాటలు, నృత్యాలతో తమ ప్రతిభను ప్రదర్శించి అందరినీ అలరించారు. ఈకార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అంబదాస్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడికను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థి దశలోనే భవిష్యత్తుకు స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలన్నారు. సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మట్టయ్య చౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణాన్ని అందిస్తూ, అధ్యాపకుల మార్గదర్శకత్వంలో ఉత్తమ ఫలితాలు సాధించేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ముఖ్య అతిథిగా హాజరైన వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు ఇష్టపడి చదువుకుని, తల్లిదండ్రులకు మరియు చదివించిన కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ వేడుకల్లో కళాశాల అధ్యాపకులు భాస్కర్ రెడ్డి, భిక్షపతి, అనిల్, కృష్ణ, మహిపాల్, సాయినాథ్, భానుచందర్, సంతోషి, ఆస్మా, కల్పన, భవాని, దివాకర్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## హిందీ భాషతో పాటు మాతృభాషల పరిరక్షణ అవసరం ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్, సెప్టెంబరు 19 (వుదయం బ్యూరో):**



హిందీ భాషతో పాటు మాతృభాషలను పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.

జిల్లా కేంద్రంలోని వెలమ ఫంక్షన్ హాల్‌లో శనివారం నిర్వహించిన హిందీ దివాస్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందీ భాష ప్రాధాన్యత, భారతీయ భాషల పరిరక్షణ మరియు ప్రోత్సాహం గురించి చర్చించారు. దేశ సమగ్రతకు అన్ని భాషలు అవసరమని, హిందీ జాతీయ భావాన్ని పెంపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మున్సిపల్ చైర్మన్ తీగల సునీంద్ర, పట్టణ అధ్యక్షులు జక్కా రాజ్ కుమార్ రెడ్డి, కౌన్సిలర్ పడిగే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపల్లె ఘటనపై ఎస్పీ క్షేత్రస్థాయి పరిశీలన

**కులాంతర వివాహం నేపథ్యంలో చోటుచేసుకున్న ఘటనపై పరిస్థితుల సమీక్ష**

**శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు తావులేదని స్పష్టం**

**గద్వాల, సెప్టెంబర్ 19 (వుదయం కరస్పాండెంట్)**

జోగుళాంబ గద్వాల జిల్లా గద్వాల మండలం రేపల్లె గ్రామంలో కులాంతర వివాహం నేపథ్యంలో చోటుచేసుకున్న ఇంటి కూల్చివేత ఘటనపై జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు, ఐపీఎస్ శనివారం సాయంత్రం క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. ఘటన జరిగిన ప్రదేశాన్ని సందర్శించిన ఎస్పీ.. సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడి గ్రామంలో నెలకొన్న పరిస్థితులు, శాంతిభద్రతల పరిస్థితిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు పూర్తి స్థాయిలో చర్యలు చేపడుతున్నారని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రజలు సంయమనం పాటించాలని సూచించారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోరాదని, ఏదైనా సమస్య లేదా వివాదం ఉంటే పోలీసుల దృష్టికి తీసుకువచ్చి చట్టపరమైన మార్గంలో పరిష్కరించుకోవాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ఘటనపై చట్ట ప్రకారం చర్యలు చేపట్టామని పేర్కొన్న ఎస్పీ.. గ్రామంలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు పోలీసుల పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గద్వాల డీఎస్పీ వై. మొగిలయ్య, గద్వాల రూరల్ ఎస్ఐ సీహెచ్. శ్రీకాంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## చిన్నంబావిలో కేటీఆర్ పర్యటనకు భారీ స్పందన

**తరలివచ్చిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు**

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాషరావు**

**ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి**

**మాజీ జడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి**

**మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి**

**చిన్నంబావి మండలం 19 వుదయం రిపోర్టర్**



చిన్నంబావి మండల కేంద్రం రాజకీయ సందడితో కళకళలాడింది. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) చిన్నంబావి మండల కేంద్రానికి రావడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. కేటీఆర్ పర్యటన సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కేటీఆర్ రాక సందర్భంగా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా స్వాగతం పలికారు. ఒకే వేదికపై ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ముఖ్య నేతలు ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ నాయకులు హాజరుకావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ ముఖ్య నాయకులు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో చిన్నంబావిలో సందడి నెలకొంది. కేటీఆర్ పర్యటన సందర్భంగా పార్టీ శ్రేణుల్లో ఐక్యత, సమన్వయం, భవిష్యత్ కార్యాచరణపై చర్చకు ప్రాధాన్యం లభించింది. స్థానికంగా పార్టీ కార్యకలాపాలను మరింత విస్తృతం చేయడం, నాయకులు కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం వంటి అంశాలపై నాయకులు దృష్టి సారించారు. కార్యకర్తల్లో ఉత్సాహం కేటీఆర్‌ను చూసేందుకు మండలంలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. యువత, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కార్యక్రమ ప్రాంగణం సందడిగా మారింది. కేటీఆర్ పర్యటన పార్టీ శ్రేణులకు ఉత్సాహాన్ని ఇచ్చిందని నాయకులు పేర్కొన్నారు. ఇటీవల కూడా ఈ ప్రాంతంలో బీఆర్ఎస్ కార్యకలాపాలు, నాయకుల చేరికలు, పార్టీ కార్యక్రమాలు వార్తల్లో నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండలాల ఇంచార్జ్ గోవిందు శ్రీధర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గజ్జె ఈదన్న యాదవ్, సీనియర్ నాయకులు కేసిరెడ్డి చిన్నారెడ్డి, సర్పంచ్ లు నరసింహ, మద్దూరి శంకర్, దివ్యశ్రీ రంజిత్ కుమార్, వడ్డేమాన్ రామకృష్ణ, తగరం ఆటో కుర్మయ్య, ఉగ్ర నరసింహ, సంకటి మద్దిలేటి, గూడెపు శివారెడ్డి, గంగేశ్వర్ గౌడ్, గుండా వెంకటస్వామి, మాజీ ఉపసర్పంచ్ గొల్ల బాలపీరు, వివిధ గ్రామాల మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గణేశ్ మండపాల వద్ద ఘనంగా అన్నదాన కార్యక్రమాలు

**రామాయంపేట,సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి రాజాగౌడ్):**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని గణేశ్ మండపాల వద్ద భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. వాల్మీకి యూత్, చైతన్య ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు మున్సిపల్ చైర్‌పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై అన్నదానాన్ని ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు భక్తులకు సేవలందించేందుకు యువత ముందుకు రావడం అభినందనీయమన్నారు. గణేశ్ మండపాల వద్ద భక్తుల సౌకర్యార్థం అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సేవాభావం, ఐక్యత మరింత పెంపొందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ పోచమ్మల నవనీత గణేష్, కౌన్సిలర్లు బైరం స్వప్న కుమార్, పుట్టి సందీప్, దేవుని రంజిత్, డాకి స్వామి, శ్యామల, పట్టణ అధ్యక్షుడు చింతల స్వప్న స్వామి, యూత్ నాయకులు విరాట్, నరేష్, భాను, సుధీర్ గౌడ్, నాగేంద్ర, అరవింద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**కొనారెడ్డి చెరువు వద్ద నిమజ్జన ప్రాంతాన్ని పరిశీలించిన డీసీపీ రాజా మహేంద్ర నాయక్**



**వర్ధన్నపేట, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**
వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని కొనారెడ్డి చెరువు వద్ద గణేశ్ విగ్రహాల నిమజ్జనం నిర్వహించనున్న ప్రాంతాన్ని డీసీపీ రాజా మహేంద్ర నాయక్ మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగ పాణితో కలిసి పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, గణేశ్ విగ్రహాల ఊరేగింపులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులు, సంబంధిత సిబ్బందితో చర్చించారు.నిమజ్జన ప్రాంతంలో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడింగ్, విద్యుత్, పారిశుధ్యం, తాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లను పరిశీలించారు. గణేశ్ నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరిగేలా పోలీసు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని డీసీపీ సూచించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిమజ్జన సమయంలో భక్తుల రాకపోకలకు ఆటంకాలు లేకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీఐ సంజీవరావు, ఎస్ఐ సాయిబాబు, నాయకులు నేతావత్ రాజేందర్, తిరుపెల్లి కుమారస్వామి, పాలకుర్తి శ్రీకాంత్, మున్సిపల్ శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో ఆర్థిక భరోసా

**రూ.5 లక్షల విలువైన LOC చెక్కులు అందజేత.**

**వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం అండగా**
**ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**వర్ధన్నపేట, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**
అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు అన్నారు. వైద్య చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి (LOC) కింద మంజూరైన చెక్కులను హైదరాబాద్‌లోని తన నివాసంలో లబ్ధిదారులకు అందజేశారు.ఐనవోలు మండలం కక్కిరాలపల్లి గ్రామానికి చెందిన తంజీలకు రూ.2.50 లక్షలు, హసన్‌పర్తి మండలం మడిపల్లి గ్రామానికి చెందిన బండి మంజులకు రూ.2.50 లక్షలు విలువైన LOC చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. దీంతో ఇద్దరు లబ్ధిదారులకు కలిపి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు.ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా నిలిచి, వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చిర్ర విజయ్, శ్రీరాములు, తిరుపతి, మహేందర్, రమేష్ పాల్గొన్నారు.

# పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు గొప్ప వరం

**గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ రెడ్డి**



నర్సింహులపేట సెప్టెంబర్ 19 వుదయం ప్రతినిధి. మండలంలోని పకీరతండా గ్రామంలో డోర్నకల్ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ కృషి మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గ్రామ పార్టీ అధ్యక్షులు గుగులోత్ రెడ్డి ఆధ్వర్యంలో భూక్య మంజుల 24000వేల రూపాయలు,
గుగులోత్ అనూష వేల రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలోనే తాగుతు రవి, భూక్యా లాలు, భూక్య నెహ్రూ, భూక్య కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంజేపీ విద్యార్థినుల ఎంపిక



**హసన్ పర్తి సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**
హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం జయగిరి సమీపంలోని మహాత్మా జ్యోతి భాయి పూలే బీసీ వెల్ఫేర్ బాలికల పాఠశాలకు చెందిన విద్యార్థినులు అక్షయ, అభినయ, రసజ్ఞ, లక్ష్మీ ప్రసన్నలు రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. హనుమకొండ జేఎన్ఎస్ గ్రౌండ్స్‌లో జరిగిన జిల్లా స్థాయి ఎంపికల్లో మంచి ప్రతిభ కనబర్చారు. ఎంపికైన విద్యార్థినులు నిజామాబాద్ జిల్లా కమ్మరపల్లిలో శనివారం ప్రారంభమైన 30వ సబ్ జూనియర్ సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ లో పాల్గొంటున్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులను జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ కార్యదర్శి తాబేటి రాజేందర్, ఎంజేపీబీసీ హన్మకొండ జిల్లా ఆర్ సీఓ శ్రావణ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ ప్రఫుల్లా దేవి, పిఈటీ కిరణ్మయి తో పాటు పాఠశాల సిబ్బంది అభినందించారు.

# ఉపాధ్యాయులు తల్లిదండ్రుల భాగస్వామ్యంతోనే ప్రగతి



సర్పంచ్ సపావట్ కవిత దేవునాయక్

**నల్లబెల్లి, సెప్టెంబర్ 19 (వుదయం):**
విద్యార్థుల సర్వాంగీణ వికాసానికి, పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమన్వయం ఎంతో అవసరమని గ్రామ సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ పేర్కొన్నారు. మండలంలోని మూడు చెక్కలపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులుఉపాధ్యాయుల సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందా రాజేందర్ అధ్యక్షతన వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ సపావట్ కవిత దేవు నాయక్ విద్యార్థులందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉచిత యూనిఫాంలు, షూస్, టై, బెల్టులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాంక్షించారు. పాఠశాల నిర్వహణకు, విద్యాభివృద్ధికి తమ వంతు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇస్లావత్ స్వరూప నెహ్రూ, వార్డు మెంబర్ బానోతు ప్రేమ్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయుల బృందం, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డివిజన్ వ్యాప్తంగా 21 వేలమందికి వృద్ధాప్య పెన్షన్లను అందించాలి

**వృద్ధులకు నాలుగు వేలు, వికలాంగుల 6వేలు పెన్షన్లు అందించాలి.**
**డిఆర్డిఏ డిపిఎం రేవతి కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం.**
**మాజీ ఎంపీపీ, మాజీ ఏఎంసీ చైర్మన్.**



**ఖానాపురం, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**
డివిజన్ వ్యాప్తంగా అర్హులైన వృద్ధాప్య పెన్షన్లు 21 వేల మంది ఉన్నారని వీరందరికీ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వము వృద్ధులకు 4 వేలు వికలాంగులకు 6 వేలు అందజేయాలని డిఆర్డిఏ డిపిఎం రేవతికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాప్య పెన్షన్ దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి అర్హులందరికీ పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, అధికారం వచ్చిన 100 రోజుల్లోనే వృద్ధులకు 4వేలు వికలాంగులకు 6వేలు నెలకు అందిస్తామని అధికారంలోకి వచ్చి 1000 రోజులు దాటుతున్న నేటి వరకు వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ అందించిన
దాఖలు లేవని తక్షణమే వృద్ధులకు వికలాంగులకు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు తెలుపుతూ, వృద్ధుల పట్ల నిర్లక్ష్యం వీడి, వారి సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల
పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామసహాయం ఉపేందర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, జిల్లా నాయకుడు వల్లెపు శ్రీనివాస్, నాయకులు పులిగిల్ల యాదగిరి, బుస అశోక్, ఆబోతు అశోక్ యాదవ్, బంధారపు శ్రీనివాస్ గౌడ్, నోముల నరేష్, రాపాక సురేష్ పాల్గొన్నారు.

# గోపనపల్లిలో వైద్య బృందం పర్యటన

**యువతి మృతితో అప్రమత్తమైన వైద్య సిబ్బంది..**
**ఇంటింటా ఆరోగ్య పరిస్థితుల పరిశీలన**



**పర్వతగిరి, సెప్టెంబర్ 19 ( వుదయం ప్రతినిధి ):**
పర్వతగిరి మండలం గోపనపల్లి గ్రామానికి చెందిన బోయిని నందిని (18) తీవ్ర అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన నేపథ్యంలో పర్వతగిరి పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కొంకపాక వైద్య సిబ్బంది గ్రామంలో పర్యటించారు.
నందిని కుటుంబ సభ్యుల ఇంటికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. బాలిక అనారోగ్యానికి సంబంధించిన వివరాలతో పాటు గతంలో ఆమెకు అందించిన వైద్య చికిత్సపై కుటుంబ సభ్యులను వైద్య సిబ్బంది అడిగి తెలుసుకున్నారు. నందిని గత కొద్ది రోజులుగా కండరాలు, కీళ్ల నొప్పులు, వాపులతో బాధపడినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అదేవిధంగా ఇంట్లోని ఇతర కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది పరిశీలించారు. పరిసర ప్రాంతాల్లో ఎవరైనా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారా? అనే అంశంపై స్థానికులను అడిగి వివరాలు సేకరించారు.ప్రతిరోజూ ఫీవర్ సర్వేకు సూచనగ్రామంలో ప్రజల ఆరోగ్య పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ప్రతిరోజూ ఫీవర్ సర్వే నిర్వహించాలని, అవసరాన్ని బట్టి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ప్రజలు అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి అవసరమైన వైద్య సేవలు పొందాలని వైద్య సిబ్బంది సూచించారు.

# మన ఆదిలాబాద్‌లోనే ఇక ఐటీ కొలువులు

**- త్వరలో ఐటీ టవర్ ప్రారంభం.. వేల మందికి ఉపాధి**
**- డీసీసీ అధ్యక్షుడు నరేష్ జాదవ్**



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**
"ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. మన ఆదిలాబాద్‌లోనే యువతకు ఐటీ కొలువులు అందుబాటులోకి రాబోతున్నాయి" అని డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ నరేష్ జాదవ్ అన్నారు. బట్టి సావర్గాం వద్ద నిర్మించిన ఐటీ టవర్ పనులు పూర్తికావస్తున్నాయని, త్వరలోనే రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.
శనివారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఐటీ టవర్‌ను పరిశీలించిన నరేష్ జాదవ్.. భవన నిర్మాణం, అంతర్గత సదుపాయాలు, మౌలిక వసతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టవర్ అందుబాటులోకి వస్తే స్థానిక యువతకు సుమారు 2 వేల ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉందన్నారు."ఆదిలాబాద్ యువతకు స్థానికంగానే ఉన్నత ఉద్యోగాలు కల్పించాలన్నదే మా లక్ష్యం. ఇప్పటికే మూడు ప్రముఖ ఐటీ కంపెనీలు తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు, స్థలం కేటాయించాలని దరఖాస్తు చేసుకున్నాయి. మరిన్ని కంపెనీలు కూడా ఆదిలాబాద్ వైపు చూస్తున్నాయి.
టవర్ ప్రారంభమైన వెంటనే కంపెనీల రాకతో ఉద్యోగ అవకాశాలు మరింత వేగం పుంజుకుంటాయి" అని నరేష్ జాదవ్ పేర్కొన్నారు.
స్థానిక యువతకు ఉద్యోగాలతో పాటు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు కూడా ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. మంత్రి శ్రీధర్‌బాబు సమయం తీసుకుని ప్రారంభోత్సవ తేదీని త్వరలో ఖరారు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ టీపీసీసీ జనరల్ సెక్రటరీ గండ్రత్ సుజాత, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్, మాజీ జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, టీపీసీసీ ఎస్సీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దుర్గం శేఖర్, జిల్లా ఓబీసీ అధ్యక్షుడు అంబకంటి అశోక్, రాష్ట్ర గిరిజన విభాగం
ఉపాధ్యక్షుడు ఆనందరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖిజార్‌పాషా, రూరల్ మండల అధ్యక్షుడు వెంకట్‌యాదవ్, గుడిహత్నూర్ మండల అధ్యక్షుడు తొడసం దౌలత్‌రావుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల్యంలో క్రమశిక్షణ.. బంగారు భవిష్యత్‌కు బాట

**ట్రిపుల్‌ఐటీలో జిల్లాకు మరిన్ని సీట్లు సాధించాలి... కలెక్టర్ రాజర్షి షా**




**ఆదిలాబాద్, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**
బాల్యం నుంచే క్రమశిక్షణ, మంచి అలవాట్లు, సత్ప్రవర్తనను అలవర్చుకుంటేనే బంగారు భవిష్యత్‌కు బాటలు పడతాయని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ చదువుల్లో రాణించాలని, బాసర ట్రిపుల్‌ఐటీలో జిల్లాకు మరిన్ని సీట్లు సాధించేలా కృషి చేయాలని సూచించారు.తలమడుగు మండల కేంద్రంలోని పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన 'ఆరోగ్య పాఠశాల-ఆరోగ్య జాతర', 9వ పోషణ్ మాసం కార్యక్రమాలను కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి, విద్యార్థులతో ముచ్చటించారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్ గదిని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆరోగ్యకరమైన జీవనశైలి, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించడమే ఆరోగ్య పాఠశాల, ఆరోగ్య జాతర కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులను నిరంతరం పర్యవేక్షిస్తూ సరైన మార్గనిర్దేశం చేయాలని సూచించారు. మత్తు పదార్థాల వినియోగం యువత భవిష్యత్‌ను దెబ్బతీస్తుందని, విద్యార్థులు గంజాయి వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని హితవు పలికారు. గంజాయి సాగు, విక్రయం, వినియోగానికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా విద్యార్థులు బాసర ట్రిపుల్‌ఐటీలో అధిక సంఖ్యలో సీట్లు సాధించేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థుల్లోని ప్రతిభను గుర్తించి, వారికి సరైన మార్గదర్శకత్వం అందించాలన్నారు. కంప్యూటర్ విద్య, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని పోటీ ప్రపంచంలో ముందుకు సాగాలని సూచించారు. పోషణ్ మాసం సందర్భంగా గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం, ప్రాథమిక విద్యాబోధనతో పాటు గర్భిణులు, బాలింతలకు అవసరమైన సేవలు అందుతున్నాయని తెలిపారు. ప్రజలు అంగన్‌వాడీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టులను త్వరలో భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డీఈవో మాధవి, తహసీల్దార్ రాజ్‌మోహన్, ఎంఈవో, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్‌రావు, సర్పంచ్ రాజన్న, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర మేనేజర్ సాయికిరణ్, లీగల్ ఎయిడ్ కౌన్సిలర్లు, సీడీపీవోలు సురేఖ, సౌందర్య, అంగన్‌వాడీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్యమే రైతు కుటుంబానికి బలం

**సకాలంలో వైద్యం అందిస్తే పాల ఉత్పత్తితో పాటు ఆదాయం పెరుగుతుంది**
**పశువైద్యాధికారిణి డాక్టర్ శ్రుతిలయ**



**నిజాంసాగర్, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**
పశువులకు సకాలంలో వైద్య చికిత్సలు అందిస్తూ వాటి ఆరోగ్యంపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని పశువైద్యాధికారిణి డాక్టర్ శ్రుతిలయ సూచించారు. నిజాంసాగర్ మండలం అచ్చంపేట్ గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో శనివారం ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. అచ్చంపేట్ సర్పంచ్ సంకు లక్ష్మయ్య చేతుల మీదుగా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రుతిలయ మాట్లాడుతూ పశువులకు గర్భకోశ సంబంధిత వ్యాధులు వచ్చినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు. సకాలంలో చికిత్స అందించడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు పాల ఉత్పత్తిని పెంచుకోవచ్చని, తద్వారా పశుపోషకుల ఆదాయం మెరుగుపడుతుందని తెలిపారు. ఈ శిబిరంలో గ్రామంలోని 8 పశువులకు కృత్రిమ గర్భధారణ, 20 పశువులకు గర్భ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. 12 పశువులకు ఎండోమెట్రిటిస్ వ్యాధికి చికిత్స అందించడంతో పాటు ఇతర సాధారణ అనారోగ్య సమస్యలకు వైద్య సేవలు అందించారు. దూడలకు నట్టల నివారణ మందులు, ఎదకు రావడానికి మాత్రలు, పాల దిగుబడిని పెంచేందుకు లాక్టోమిన్ ఫోర్టే పౌడర్ ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే 50 గేదెలకు గాలి కుంటూ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పశువైద్య సేవలను పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ శ్రుతిలయ కోరారు. పశువులకు క్రమం తప్పకుండా టీకాలు వేయించడంతో పాటు, అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు బస్వరాజు, సిద్ధయ్య, రఘు, నందు, గ్రామ రైతులు, పశుపోషకులు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల బస్టాండ్ ఆధునీకరణకు చర్యలు



**మంచిర్యాల /సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**
మంచిర్యాల పట్టణ ప్రజలు, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా మంచిర్యాల బస్టాండ్ పునరుద్ధరణ, ఆధునీకరణ పనులకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు తెలిపారు. శనివారం సంబంధిత అధికారులతో కలిసి ఆయన బస్టాండ్‌ను పరిశీలించారు.ఈ సందర్భంగా బస్టాండ్‌లో ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాలు, పునరుద్ధరణ పనులపై అధికారులతో చర్చించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. దాదాపు రూ.20 కోట్ల వ్యయంతో ఆధునిక బస్టాండ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు తెలిపారు. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్టాండ్‌ను అభివృద్ధి చేసి మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఈడీ రాజశేఖర్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్యమహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మున్సిపల్ అధికారులు, నాయకురాళ్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి కాలనీలో ఘనంగా అన్నసమారాధన కార్యక్రమం



**మంచిర్యాల /రామకృష్ణాపూర్/సెప్టెంబర్ 19(వుదయం ప్రతినిధి):**
క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల ప్రగతి కాలనీలో ప్రగతి గణేష్ మండలి ఆధ్వర్యంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ గొడిసెల సంధ్యారాణి-రాజా రమేష్ హాజరై స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. భక్తులు స్వామివారి దర్శనం చేసుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రగతి గణేష్ మండలి నిర్వాహకులు మాట్లాడుతూ.. వినాయక స్వామివారి కృపతో ప్రతి సంవత్సరం ప్రగతి గణేష్ మండలి ఆధ్వర్యంలో వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తుల సహకారం, స్థానిక ప్రజల భాగస్వామ్యంతో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.
కార్యక్రమంలో మండలి నిర్వాహకులు మంద వేణుగోపాల్, సంతపురి తిరుపతి, సబ్బని శ్రీనివాస్, పడిదం రాజమల్లు, కీలోతు బాలు, తక్కల్లపల్లి దేవేందర్‌రావు, ఉల్లంగుల సదానందం, ప్రగతి కాలనీ యువత తదితరులు పాల్గొన్నారు.

# పోషకాహారంతోనే చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదల

**పిల్లలకు పౌష్టికాహారం అందించడంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి**
**సర్పంచ్ గరేబోయిన చంద్రకళ వెంకటేశ్వర్లు**



**నిజాంసాగర్ సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**
చిన్నారుల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని, పిల్లలకు పౌష్టికాహారం అందించడంపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని బ్రాహ్మణపల్లి గ్రామ సర్పంచ్ గరేబోయిన చంద్రకళ వెంకటేశ్వర్లు అన్నారు. పోషకాహార వారోత్సవాల్లో భాగంగా శనివారం నిజాంసాగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరేబోయిన చంద్రకళ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతో పాటు
వారి ఆరోగ్యం, ఎదుగుదలపై తల్లులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. పిల్లల ఆరోగ్యం, ఎదుగుదలకు సంబంధించి అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు అందించే సూచనలు, సలహాలను ఎప్పటికప్పుడు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాలరాజు ,వార్డు సభ్యులు బి. సాయిలు,జి. జ్యోతి ,బి.అనిత, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిరంజీవి, అంగన్‌వాడీ కార్యకర్త జి. వి జయలక్ష్మి, ఏఎన్ఎం పుష్పలత, గ్రామ పెద్దలు, చిన్నారులు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిడ్డకు నామినేటెడ్ పదవి ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్న బొండ్ల తిరుపతి రాజుకు అవకాశం కల్పించాలని మంత్రి వివేక్‌కు బీసీ జేఏసీ వినతి
జైపూర్:సెప్టెంబర్ 19(వుదయం విలేకరి)
జైపూర్ మండలం కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం పనిచేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న బొండ్ల తిరుపతి రాజుకు నామినేటెడ్ పదవి కల్పించాలని జైపూర్ మండల బీసీ జేఏసీ నాయకులు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని కోరారు. ఈ మేరకు శుక్రవారం మంత్రికి వినతిపత్రం అందజేసి తమ విజ్ఞప్తిని తెలియజేశారు.
కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలోనూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, పార్టీ బలోపేతానికి కృషి చేసిన తిరుపతి రాజుకు ప్రస్తుతం తగిన గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందని బీసీ జేఏసీ నాయకులు పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన నాయకులకు సముచిత ప్రాధాన్యం కల్పించాలని వారు కోరారు.
పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తూ..
జైపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తిరుపతి రాజు తనవంతుగా కృషి చేస్తున్నారని బీసీ జేఏసీ నాయకులు తెలిపారు. పార్టీ కార్యక్రమాలతో పాటు ప్రజా సమస్యలపై స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహిస్తూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడంలో కీలకంగా పనిచేస్తున్నారని తెలిపారు.
ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉండే నాయకులకు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తే పార్టీకి మరింత బలం చేకూరుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా బీసీ వర్గాలకు చెందిన నాయకులకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఆయా వర్గాల్లో పార్టీపై మరింత నమ్మకం పెరుగుతుందని అన్నారు.
సింగిల్ విండో చైర్మన్ పదవి ఇవ్వాలని విజ్ఞప్తి
బొద్దా తిరుపతి రాజుకు సింగిల్ విండో చైర్మన్ పదవి కేటాయించాలని బీసీ జేఏసీ నాయకులు మంత్రిని కోరారు. పార్టీ కోసం పనిచేస్తున్న ఆయన సేవలను గుర్తించి తగిన పదవి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జైపూర్ మండలంలో బీసీ వర్గాలకు చెందిన నాయకులకు కూడా రాజకీయంగా సముచిత ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

# సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**సత్తుపల్లి ,సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**

సత్తుపల్లి మండల పరిధిలోని బి గంగారం సాయిస్ఫూర్తి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల అన్నీఇంజనీరింగ్ బ్రాంచీల వారి ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగినట్లు కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి తెలిపారు. కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరు అయి మాట్లాడుతూ ఫ్రెషర్స్ డే వేడుకలు మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ జరుపుకొనే వేడుకను ఈరోజు కళాశాల ప్రాంగణంలో జరుపు కున్నారని పత్రిక ప్రకటన విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూటు కూరి.శేషారత్నకుమారి మాట్లాడుతూ కళాశాలలు ప్రతి సంవత్సరం ఫ్రెషర్స్ పార్టీని నిర్వహిస్తాయి. ఫ్రెషర్స్ డే వేడుకల ప్రాముఖ్యతను వివరిస్తూ కొత్త ఇంజనీరింగ్ విద్యార్థులను ఓరియంట్ చేయడానికి మరియు స్వాగతించడానికి అనేక రకాల కార్యక్ర మాలు జరుగుతాయి. ఫ్రెషర్స్ డే వేడుకలు సాధార ణంగా నృత్య కార్యక్రమాలు,ప్రసంగాలు,నాటకం మొదలైనవి. వారు ఫ్రెషర్లను వారి సీనియర్లు పరిచయం చేయాలి. మొదటి సంవత్సరం కళాశాల ప్రారంభమైన కొద్ది రోజుల తర్వాత ఇది సాధార ణంగా జరుగుతుంది.ఈ ఫ్రెషర్స్ డే వేడుకల యొక్క ప్రధాన లక్ష్యం కొత్తగా వచ్చినవారికి ఆత్మీయ స్వాగతం పలకడం.ఇటువంటి ఫ్రెషర్స్ డే వేడుకలు తమ విశ్వాసాన్ని పెంపొందించుకోవడమే కాకుండా సృజనాత్మకతను వారి స్థాయికి పెంచుతాయి. ఒకరికొకరు స్నేహ భావం కలిగి వుండాలి. ఈ స్నేహంతో చదువులో ఒకరికొకరు సహకరించుకుంటూ నాలుగు సంవత్సరాలు ఈ కోర్సును కష్టపడి ఇష్టంగా చదివితే ఉన్నతమైన విలు వలతో కూడిన భవిష్యత్తు మీ సొంతం అవుతుందని అన్నారు ఇంజనీరింగ్ విద్యార్థులు అన్ని రంగాలల్లో అనేక అవకాశాలు తమ సొంతం అవుతున్నాయి అని అన్నారు. ఫ్రెషర్స్ డే వేడుకలు విద్యార్థులకు మరియు కళాశాలకు ఒక మంచి సంప్రదాయంగా వుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త,విద్యాధికులు,హెటిరో ఫార్మాస్యూ టికల్ కంపెనీ అధినేత,రాజ్యసభ సభ్యులు మరియు సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ బండి.పార్థసారథిరెడ్డి విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి.అన్విద వర్చువల్ గా మాట్లాడుతూ విద్యార్థినీ,విద్యార్థులు ఫ్రెషర్స్ డే కళాశాలలో జరు పుకోవడం ఒక మంచి సంప్రాదాయం అని చెప్పారు. కళాశాల సెక్రటరీ&కరస్పాండెంట్ శ్రీ దాసరి ప్రభాకర్ రెడ్డి ళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్:వూ టుకూరి.శేషారత్నకుమారి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్.యాకూబ్ , కళాశాల సైన్స్ & హ్యూమా నిటీస్ విభాగాధిపతి డాక్టర్ షేక్.మీరాసాహెబ్ అన్నీ




ఇంజనీరింగ్ బ్రాంచీల విభాగాధిపతులు, కళాశాల అన్నీవిభాగాల ఫ్యాకల్టీ మెంబర్స్ మొదలగువారు పాల్గొన్నారు. మరియు విద్యార్థినీ,విద్యార్థులకు అభి నందనలు తెలిపారు.

# సూర్యాపేటలో చరిత్రాత్మక బంద్ - బుల్లెట్ ట్రైన్ కోసం ఏకమైన జనం!



**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజా ఐక్యత సందేశం- సాధన సమితి కృతజ్ఞతలు**

**సూర్యాపేట, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**

సూర్యాపేట పట్టణంలో శుక్రవారం జరిగిన బంద్ ను విజయ వంతం చేసిన ప్రతి ఒక్కరికి బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కృతజ్ఞ తలు తెలిపింది. శనివారం సుధా బ్యాంకు ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో సమితి నాయకులు మాట్లాడుతూ, ఎండలను సైతం లెక్కచేయకుండా అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున బంద్ లో పాల్గొన్నారని తెలిపారు. బంద్ కు పూర్తిగా సహకరించిన వర్తక, వ్యాపార వర్గాలు, హోటల్స్ యజమానులు, మెకానిక్ లు, బ్యాంకులు, కార్పొరేట్ సంస్థలు, షాపింగ్ మాల్స్ యజమానులకు ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలలు, కళాశా లల యజమానులు, ఉపాధ్యాయ సంఘాలు, బీసీ సంఘాలు, ప్రజా సంఘాలు మద్దతుగా నిలిచాయని కొనియాడారు. సూర్యాపేట ప్రజల ఐకమత్యాన్ని ఈ బంద్ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేశామని, సూర్యాపేట బంద్ బుల్లెట్ ట్రైన్ సాధనలో ఒక కీలకమైన సంఘటన అని నాయకులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న నాయకులు బుల్లెట్ ట్రైన్ సాధన సమితి కన్వీనర్ జానకిరామిరెడ్డి, భూపతి రాములు, కాంగ్రెస్ పార్టీ నుండి పెద్దిరెడ్డి రాజా, బీఆర్ఎస్ నుండి నిమ్మల శ్రీనివాస్ గౌడ్, సీపీఎం నుండి మల్లు నాగార్జున రెడ్డి, నెమ్మది వెంకటేశ్వర్లు, సీపీఐ నుండి బూర వెంకటేశ్వర్లు, సీపీఐ (ఎంఎల్) నుండి మందాడి డేవిడ్, ప్రజాపంథా నుండి శివకుమార్, బీజేపీ నుండి చల్లమల్ల నరసింహా, సలిగంటి వీరేంద్ర, ఎల్గూరి రామ్మూర్తి, కర్నాటి కిషన్, పెద్దిరెడ్డి గణేష్ పాల్గొన్నారు.

# 3వ వార్డులో తాగునీటి ఎద్దడి తీర్చాలి: సీపీఐ




**ఖాళీ బిందెలతో మున్సిపాలిటీ ఆఫీసు ఎదుట సిపిఐ నిరసన**

**చండూరు, సెప్టెంబర్ 19 (వుదయం):**

చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో తీవ్రంగా ఉన్న తాగునీటి కొరతను తక్షణమే పరిష్కరించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం సీపీఐ చండూరు మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో వినూత్న రీతిలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి నలప రాజు సతీష్ కుమార్ మాట్లాడుతూ.. 3వ వార్డులో గత మూడు నెలలుగా కుళాయిల ద్వారా నీటి సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు చుక్క నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పిం చాల్సిన మున్సిపల్ పాలకవర్గం, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారని విమర్శించారు. నిత్యం నీటి సమస్యతో అల్లాడు తున్నా పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి వెంటనే నీటి సరఫరాను పునరుద్ధరించా లని, లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన బాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు, 4వ వార్డు కౌన్సిలర్ జెల్లా ధనమ్మ శ్రీనివాస్, నాయకులు దోటి వెంకన్న, దోటి యాదయ్య, గడ్డం నవీన్, అందిర్క పరమేష్, కురుపాటి పరమేష్‌తో పాటు స్థానిక మహిళలు సాలమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 32వ డివిజన్ శ్రీనగర్ లో అన్నదాన కార్యక్రమం

**అన్నదాన దాతలు అరవిందు ప్రవీణ**

**నల్గొండ జిల్లా**

**వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 19**

నల్గొండ పట్టణ కేంద్రంలో 32 వ డివిజన్ కాలనీ ప్రజలు నేడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు దాదాపుగా 1000 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టి ఐదు సంవత్సరాల నుంచి ఇక్కడ వినాయకుని నిలబెట్టి ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని కమిటీ నిర్వాహకులు తెలిపారు ప్రతిరోజు పూజలు సాయంత్రం వేళలో భజన కార్యక్రమాలు నిర్వహిస్తారని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తమ కోరికలు చెప్పుకుంటే వినా యకుడు నెరవేరుస్తారని నమ్మకంతో కాలనీలో ఉన్న ప్రతి ఒక్కరు ఇక్కడికి వచ్చి ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో గణేశుని వద్ద సంతోషంగా ఆనందంగా కడుతారని నిర్వాహకులు తెలిపారు లైటింగ్ దాత రేగట్టి లింగస్వామి గౌడ్ పూజారి దాత కేశాని సిద్దార్థ రెడ్డి రియా లడ్డు దాత తల మల్ల అర్జున్ తరుణ్ సౌండ్ బాక్స్ ఒంగోలు రాకేష్ స్టేజి దాత పాతనబోయిన దుర్గ చరణ్ వాహనదాత చందనబోయిన సాయికుమార్ ప్రతి సంవత్సరము



ఏదో రూపంలో దాతలు ముందుకొచ్చి వినాయకుడిని భక్తిశ్రద్ధ లతో పూజిస్తారని వారి మాటల్లో తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు వినయ్ నరేందర్ వంశీ కార్తీక్ అర్జున్ పల్లి అఖిల్ ఆకాష్ సాయి శేఖర్ భక్తులు కాలనీవాసులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ మండల, టౌన్ , ఎంఎస్పీ మండల అధ్యక్షుల ఏకగ్రీవ ఎన్నిక

**కల్లూరు,సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**







ఖమ్మం జిల్లా కల్లూరు మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నూతన కమిటీల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఖమ్మం జిల్లా ఇన్‌చార్జ్ కందికట్ల విజయ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వ హించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమా వేశంలో ఈ ఎన్నికను అధికారికంగా ప్రకటిం చారు. ఎమ్మార్పీఎస్ కల్లూరు మండల నూతన అధ్యక్షుడిగా చాట్ల సునీల్ కుమార్, టౌన్ అధ్యక్షుడిగా సంగేపు రామకృష్ణ,(ఎంఎస్పీ) మండల అధ్యక్షుడిగా పరిగడుపు రాము ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మార్పీఎస్ అధిష్టానానికి, నాయకు లకు మరియు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాదిగల హక్కుల సాధన, ఎస్సీ వర్గీకరణ ఆశయాల కోసం నిరంతరం పోరాడుతామని స్పష్టం చేశారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీలను బలోపేతం చేసి, బహు జనుల సమస్యలపై ముందుండి పోరాడుతామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన అధ్యక్షులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మెగా జాబ్ మేళాలో ప్రముఖులు

**యాదాద్రి భువనగిరి జిల్లా తేదీ : 19/09/2026**

కోదాడలోని సెయింట్ జోసఫ్ CCR విద్యానిలయంలో రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, వారి సతీమణి, కోదాడ ఎమ్మెల్యే శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ శ్రీ గుత్తా సుఖేందర్ రెడ్డి గారు, శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్ గారు, ఎమ్మెల్యే శ్రీ బత్తుల లక్ష్మారెడ్డి గారు, ఎమ్మెల్సీ శ్రీ శంకర్ నాయక్ గారు, బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ నూతి శ్రీకాంత్ గౌడ్ గారు, ఏఐసీసీ సభ్యులు శ్రీ రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి గారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ జాబ్ మేళాలో వివిధ ప్రముఖ కంపెనీలు పాల్గొని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు జాబ్ మేళాకు హాజరైన యువతతో మాట్లాడి, ఉద్యోగ అవకాశాలపై వివరాలు తెలుసుకున్నారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే దుకు ఇలాంటి మెగా జాబ్ మేళాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని పేర్కొన్నారు.



## రుద్రాక్షపల్లిలో పోషణ మాస కార్యక్రమం

**సత్తుపల్లి సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**

సత్తుపల్లి మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి సెక్టార్ బుగ్గపాడు 3 అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ రమాదేవి ఆధ్వర్యంలో పోషణ మాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమంలో సర్పంచ్ రోజా లక్ష్మి ముఖ్యఅతిథిగా హాజ రయ్యారు. మరియు ఆశలు ఎస్ హెచ్ జి సభ్యులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## సత్తుపల్లి సెక్టర్ లో పోషణ మాసం కార్యక్రమాలు

**సత్తుపల్లి సెప్టెంబర్ 19 ( వుదయం ప్రతినిధి)**

పోషణ మాసం లో భాగంగా సత్తుపల్లి ప్రాజెక్ట్ సత్తుపల్లి సెక్టార్ లో ఎన్టీఆర్ కాలనీ మరియు జలగంనగర్ అంగన్వాడీ కేద్రాలలో సీడీపీఓ సత్యవతి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో సీడీపీఓ సత్యవతి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారం తీసుకోవాలని,తెలియజేసినారు. గర్భిణీలు క్రమం తప్పకుండ ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలియజే సారు. గర్భిణీలకు శ్రీమంతలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో సెక్టార్ సూపర్ వైజర్ వి . సుజాత అంగన్వాడీ టీచర్స్ నాగలక్ష్మి, రామేశ్వరి, లక్ష్మి, రాజ్యలక్ష్మి, హెచ్. వి విజయలక్ష్మి మరియు ఆశలు పాల్గొన్నారు.



## రూ .50 వేల విలువైన 10 సిమెంట్ బెంచీల విరాళం

**యాదాద్రి భువనగిరి జిల్లా ,19 సెప్టెంబర్ 2026**

రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ ఆధ్వర్యంలో, ఔషాపూర్‌లోని కేపాల్ బోన్స్ సెట్టింగ్ సెంటర్ అధినేత డా. ఏంపల్ల బుచ్చిరెడ్డి గారి దాతృత్వంతో.. భువనగిరి జిల్లా ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి రూ.50,000 విలువైన 10 సిమెంట్ బెంచీలను అందజేశారు. ఈ బెంచీలను రోటరీ క్లబ్ ప్రతినిధులు అసిస్టెంట్ గవర్నర్ శ్రీ పకీర్ కొండల్ రెడ్డి, కార్యదర్శి శ్రీ బద్దం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి చీఫ్ సూప రింటెండెంట్ డా. జయలక్ష్మి గారికి అందజేశారు. ఈ సందర్భంగా డా. జయలక్ష్మి గారు మాట్లాడుతూ, రోగులు మరియు వారి సహాయకు లకు ఉపయోగపడేలా సిమెంట్ బెంచీలను అందించిన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి సెంట్రల్ సేవలను కొనియాడారు. సమాజ సేవలో రోటరీ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు జిల్లాల కొండల్ రెడ్డి, గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి, కొమ్మిడి రవీందర్ రెడ్డి, కోశాధికారి కొంతం పద్మారెడ్డి, సభ్యులు గూడూరు అశోక్ రెడ్డి, ఎస్పీ ఉపేందర్ రావు, ఆసుపత్రి వైద్యులు డా. చంద్రశేఖర్, డా. రాజేందర్ పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**మధిర, సెప్టెంబర్,19, వుదయం, ప్రతినిధి:**

మధిర మండలం దెందుకూరు గ్రామ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ పగిడి పల్లి శ్రీనివాసరావు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయిని (హెచ్.ఎం) రాజ్ కుమారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ ప్రతినిధులు కలిసి పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు మరియు హెచ్.ఎం రాజ్ కుమారి మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో మొక్కల ప్రాధాన్య తను వివరించారు. ముఖ్యంగా ప్రస్తుత వాతావరణంలో సంభవిస్తున్న ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాభావ పరిస్థితులు, తీవ్ర ఉష్ణోగ్రతలు, వాతావరణ మార్పులు చోటుచేసుకుంటు న్నాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రతికూల పరిస్థితులను అధి



గమించాలంటే విస్తృతంగా చెట్లు నాటడం ఒక్కటే మార్గమని విద్యార్థులకు సూచనలు చేశారు. నాటిన ప్రతి మొక్కను జాగ్రత్తగా సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ప్రజా ప్రతినిధులు, పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమం

**మధిర, సెప్టెంబర్ 19, వుదయం, ప్రతినిధి:**

మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ జి.శంకర్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఏక్ పెడ్ మా కే నామ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత హాజరై కళాశాల ప్రాంగణంలో మొక్కను నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ సామినేని సుజాత మాట్లాడుతూ పర్యావరణ పరి రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల పేరుతో మొక్కలు నాటి, వాటిని తల్లిదండ్రులుగా భావించి కంటికి రెప్పలా కాపాడుకో వాలని సూచించారు. ప్రిన్సిపాల్ జి. శంకర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం



ద్వారా విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై బాధ్యతాయుత మైన ఆలోచన పెంపొందుతుందని తెలిపారు.కళాశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ భాగ స్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# సనాతనవాది హమారా ప్రసాద్ను కఠినంగా శిక్షించాలి

**యాదాద్రి భువనగిరి జిల్లా. 19 సెప్టెంబర్ 2026**

యాదాద్రి – భువనగిరి జిల్లా కేంద్రంలో స్థానిక బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద దళిత, బహుజన మరియు ప్రజా స్వామికవాదుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇటీవల భారత రాజ్యాంగంపై, బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వాక్యాలు చేస్తున్న ఓ ఉన్మాది లాగా మనువాదులకు ఊడిగం చేసే హమారా ప్రసాద్ మూర్ఖత్వంతో డాక్టర్ అంబేద్కర్ ఒక కల్పిత నాయకుడని పుస్తకాలు రాయ పూనుకున్నాడు, మను వాదుల కుట్రలో భాగంగానే నీచమైన వాక్యాలు, నీతిలేని మాటలు మాట్లాడుతున్నాడు, ఇలాంటి నీచున్ని కఠినంగా శిక్షించాలని ప్రజా సంఘాలు, దళిత, బహుజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచం ద్రయ్య మరియు మాజీ మండల విద్యాధికారి బండారు రవివ ర్ధన్ గారలు మాట్లాడుతూ మనువాదులు చేస్తున్న కుట్రలో భాగంగా హమారా ప్రసాద్ ను ఉసిగొలిపి భారత రాజ్యాంగం పైన, బాబా సాహెబ్ అంబేద్కర్ పై దుమ్మెత్తి పోస్తూ ఈ దేశానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అవసరం లేదంటూ అనుచిత వాక్యాలు చేయడం, అలాగే మహాత్మా గాంధీని గాడ్సే చంపినట్లు అప్పుడు నేను బ్రతికుంటే అంబేద్కర్ను చంపేవాడినని దుర్మార్గపు మాటలు మాట్లాడి, ఈ దేశ పౌరుల ఆక్రోషానికి గురయ్యాడు ప్రసాద్. కేసులు పెట్టి జైలుకు పంపిన బుద్ధి మారలే. మనువాదులు చేస్తున్న నాటకంలో భాగంగా డాక్టర్ అంబేద్కర్ ఒక కల్పిత నాయకు డని, అంబేద్కర్ ఒక్కడే రాజ్యాంగం రాయలేదని తన



ఆక్రోశాన్ని వెళ్ళగక్కాడు. రాష్ట్ర పోలీసులు హమారా ప్రసాద్ ను అరెస్టు చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ, అతనిపై కఠిన మైన శిక్షలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ బొంతల నర్సింగరావు, కెవిపి ఎస్ జిల్లా కార్యదర్శి అన్నం పట్ల కృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, సిపిఐ పట్టణ కార్యదర్శి దాసరి లక్ష్మయ్య, సీనియర్ అడ్వకేట్ గాదేపాక శంకర్, మైనార్టీ నాయకులు ఎస్.కె.హమీద పాషా, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటికల దేవేందర్, పి ఎం సి, రాష్ట్ర కన్వీనర్ సురుపంగ శివలింగం, కాంగ్రెస్ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగారం శంకర్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కాకునూరి మహేందర్, మాదిగ ఉద్యోగుల సంఘం, జిల్లా అధ్యక్షుడు ఇంజ మహేష్, బిఎస్పి జిల్లా నాయకులు, వడ్డేపల్లి దాసు, విద్యుత్ ఎస్సీ ఉద్యోగుల నాయకులు దేశ పాండ్య భరత్ తది తరులు పాల్గొన్నారు.

# మరోమారు మానవత్వం చాటుకున్న మనోహర్ ప్రసాద్

**రూ.60 వేల విలువైన ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ అందజేత**

**చర్ల, సెప్టెంబర్ 19: (వుదయం ప్రతినిధి)**

తాను పుట్టిన ఊరుకు ఎంతోకొంత రుణం తీర్చుకోవా లనే ఉద్దేశంతో చర్ల మండల ప్రజలకు పలుమార్లు సేవలంది స్తున్న పరుచూరి మనోహర్ ప్రసాద్ మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో ఇప్పటికే పాఠశాలలకు బల్లలు, కుర్చీలు, విద్యా ర్థులకు పుస్తకాలు, స్టేషనరీ సామగ్రి, వారాంతపు అన్నదాన కార్యక్రమాలు, వాల్ ఆఫ్ కైండ్‌నెస్, రోగులకు ఆర్థిక సహాయం వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో శనివారం సుమారు రూ.60 వేల విలువైన ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్ మిషన్‌ను మీ కోసం మేమున్నాం సంస్థకు స్పాన్సర్‌గా అందించారు. పరుచూరి మనోహర్ ప్రసాద్ బంధువు అట్లూరి అనుపమ (తిమ్మాపురం గ్రామం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్) ఈ ఆక్సిజన్ కాన్సన్‌ట్రే టర్‌ను కీ.శే. గరిమెళ్ల కృష్ణార్జునరావు జ్ఞాపకార్థం అందజే శారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల సహాయార్థం ఈ ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌ను మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో 24 గంటలూ, 7



రోజులూ అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. వైద్యుల సలహా మేరకు అవసరమైన వారు మిషన్‌ను ఇంటికి తీసుకెళ్లి వినియోగించుకోవచ్చని, ఇందుకోసం సంస్థను సంప్రదించా లని కోరారు. కార్యక్రమంలో పరుచూరి మనోహర్ ప్రసాద్, గొట్టిపాటి శ్రీనివాసరావు, దొడ్డి సూరిబాబు, గుమ్మడి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

**మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం**

**మధిర,సెప్టెంబర్ 19,వుదయం, ప్రతినిధి:**

పచ్చదనం, పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని మధిర మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన ఏక్ పేడ్ మా కే నామ్ 3.0 కార్యక్రమంలో భాగంగా శనివారం మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇల్లందులపాడు ప్రాథమిక పాఠశాల ప్రాంగణాల్లో ఆమె మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిని ఏ విధంగా ప్రేమగా, బాధ్యతగా చూసుకుంటామో, అదే విధంగా మనం నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పలా కాపా డుకోవాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. మారుతున్న వాతావరణ పరిస్థితులను ఎదుర్కొని భావితరాలకు స్వచ్ఛమైన గాలి అందించాలంటే మొక్కల పెంపకమే ప్రధాన మార్గమని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరి రక్షణపై అవగాహన పెంచుకుని మొక్కల పట్ల శ్రద్ధ, బాధ్యత అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్



నాయకులు సూర్యదేవర కోటేశ్వరరావు, కోట డేవిడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వినతి**

**దమ్మపేట సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి ):**

హైదరాబాద్‌లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్ల సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను వారి చాంబర్‌లో అశ్వారావుపేట ★శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఏజెన్సీ విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశ్వా రావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ తమ నియో జకవర్గానికి సంబంధించిన పలు గిరిజన విద్య, ఉద్యోగ మరియు సంక్షేమ సమస్యలను వినతిపత్రం రూపంలో సమర్పించి వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ములకలపల్లి మండలంలోని గిరిజన బాలికల ఉన్నత విద్య కొరకు నూతనంగా ఆశ్రమ బాలికల ఉన్నత



పాఠశాలను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవి ధంగా ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజన యువతకు దక్కాల్సిన 75% శాతం జీవోను పునరుద్ధరించి/సమర్థవంతంగా అమలు చేయాలని మరియు రాబోయే నూతన పోలీస్ కాని స్టేబుల్ నియామకాల్లో ఏజెన్సీ ప్రాంత విద్యార్థులకు, నిరుద్యోగ యువతకు ప్రాధాన్యత కల్పించి న్యాయం చేయాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు

# ప్రజా సమస్యల పరిష్కారానికై జిల్లా కలెక్టర్‌ను కలిసిన బిఆర్ఎస్ బృందం

**ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వినతి**

**సత్తుపల్లి సెప్టెంబర్ 19 ( వుదయం ప్రతినిధి )**

ఖమ్మం జిల్లా కలెక్టర్ ని వారి కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కలిసి పలు ప్రజా సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని రైతాంగ సమస్యలు, ప్రజా సంక్షేమ పథకాలు మరియు మౌలిక వసతులకు సంబంధించిన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు, జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల (L1, L2 కేటగిరీల) లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిబంధనలకు విరుద్ధంగా సాగుతోందని నాయకులు తెలిపారు. అధికార పార్టీ క్యాంప్ కార్యాలయాల్లో రూపొందించిన అనధికారిక జాబితాలను ఎంక్వైరీలకు పంపిస్తూ స్థానిక సర్పంచుల హక్కులను, స్థానిక సంస్థల స్వయంప్రతిపత్తిని కాలరాస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఆ అనధికారిక జాబితాలను రద్దు చేసి, సర్పంచుల అధ్యక్షతన అధికారికంగా గ్రామసభలు నిర్వహించి నిరుపేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లి నియోజకవర్గం, తల్లాడ మండలం పరిధిలోని సిరిపురం మేజర్ కాలువ ఆధునికీకరణ పనులు పెండింగ్‌లో ఉండటం వల్ల సుమారు 11,000 ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. సీతారామ సాగర్ జలాలు సమీపంలో ప్రవహిస్తున్నప్పటికీ, పెండింగ్ పనుల వల్ల కాలువలోకి నీరు చేరక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని, యుద్ధప్రాతిపదికన పనులు పూర్తి చేసి నీటిని విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. పెనుబల్లి మండలంలోని రాతోని (2,300 ఎకరాలు, 5 గ్రామాలు), తాళ్లపెంట (1,600 ఎకరాలు, 2 గ్రామాలు) ఎత్తిపోతల పథకాల పరిధిలో దాదాపు 3,900 ఎకరాల ఆయకట్టుకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్లు దొంగతనానికి గురై ఏడాది గడుస్తున్నా ఇంతవరకు పునరుద్ధరించలేదని గుర్తుచేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తయినందున



సాధారణ గడువు నిబంధనలతో సంబంధం లేకుండా తక్షణమే ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసి చేతికొచ్చిన పంటలను కాపాడాలని కోరారు రఘునాథపాలెం మండలం జింకలతండా పరిధిలో గత 55 సంవత్సరాలుగా ఈద్గా, ఖబరస్థాన్‌కు సరైన స్థలం లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి కేటాయించిన ప్రభుత్వ భూమి ప్రక్రియను వేగవంతం చేసి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. తదితర జిల్లా సమస్యలు పేర్కొన్నారు.

# కామ్రేడ్ కోట బక్కయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**మునగాల, సెప్టెంబర్ 19 (వుదయం):-**



సీపీఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ కోట బక్కయ్య మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మునగాల మండల పరిధిలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన కేవీపీఎస్ జిల్లా నాయకులు కోట గోపి తండ్రి కోట బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, శనివారం నిర్వహించిన దశదిన కార్యక్రమానికి జాన్ వెస్లీ హాజరై బక్కయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ నర్సింహులగూడెం గ్రామంలో సీపీఎం పార్టీ బలోపేతానికి కోట బక్కయ్య చేసిన కృషి మరువలేనిదన్నారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా అమరవీరుల పోరాట స్ఫూర్తితో పేద ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడే ఉద్యమాలకు ఆయన అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తన కుమారుడిని సైతం పేద ప్రజల సేవకు అంకితం చేసిన గొప్ప మానవతావాది కోట బక్కయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సైల్కుబ్, సీపీఎం మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, సర్పంచ్ కుంచం ఇందిరా నర్సయ్య, సీపీఎం పార్టీ కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మెదరమెట్ల వెంకటేశ్వరరావు, నెమ్మది వెంకటేశ్వర్లు, న్యాయవాది ఉయ్యాల నర్సయ్య, పార్టీ నాయకులు జూలకంటి కొండారెడ్డి, విజయలక్ష్మి, సీతారాములు, అబ్రహం, కలకోవ సర్పంచ్ మండవ వెంకటాద్రి, స్టాలిన్, పిచ్చయ్య, రామకృష్ణారెడ్డి, వీరబోయిన వెంకన్న, సైదా, స్వరాజ్యం తదితరులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

# కిష్టాపురం 2వ కాలువ గండిని తక్షణమే పూడ్చాలి

**నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి**

**అనంతగిరి సెప్టెంబర్ 19 వుదయం**



మండలంలోని కిష్టాపురం 2వ కాలువకు గండి పడి నాలుగు రోజులు గడుస్తున్నా సంబంధిత అధికారులకు సమాచారం అందించినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. కాలువకు గండి పడటంతో నీరు వృథాగా ప్రవహిస్తూ, సాగునీటిపై ఆధారపడిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంటలకు అవసరమైన సాగునీరు సక్రమంగా అందక రైతులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతోంది. రైతుల సమస్యపై అధికారులు తక్షణమే స్పందించి కిష్టాపురం 2వ కాలువకు పడిన గండిని వెంటనే పూడ్చి, నీరు వృథాగా పోకుండా చర్యలు తీసుకోవాలి. అలాగే నాలుగు రోజులుగా సమాచారం ఉన్నప్పటికీ సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ఇకనైనా స్పందించి సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని కోరుతున్నాము.

# డ్యూటీలో ఖమ్మం కండక్టర్ గుండెపోటుతో మృతి

**చింతకాని. సెప్టెంబర్ 19 (వుదయం):**



మండల పరిధిలోని పాతర్లపాడు గ్రామానికి చెందిన సామినేని లక్ష్మీ నారాయణ ఆర్టీసీ కండక్టర్ గా ఖమ్మం డిపో లో పనిచేస్తునాడు ఉదయం డ్యూటీ లో హైదరాబాద్ బస్ స్టేషన్ కి వెళ్ళగా ఒక్కసారిగా గుండెపోటు రావడంతో ఆన్ డ్యూటీ లో ఉండి హైదరాబాద్ బస్ స్టేషన్ నందు అకాల మృతి చెందాడు.

# మహాశక్తి మోక్ష గణపతి హోమం ఘనంగా నిర్వహణ

**యాదాద్రి భువనగిరి జిల్లా , 19 సెప్టెంబర్ 2026**



భువనగిరి పట్టణంలోని ఓంకార్ నగర్ కాలనీలో నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఓంకార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహాశక్తి మోక్ష గణపతి హోమంఘనంగా నిర్వహించారు. 9 హోమ గుండాలతో నిర్వహించిన ఈ పవిత్ర హోమ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు, హోమ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

# రెండవ రోజు వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం మద్దతు ఇచ్చిన నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత




**నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి సెప్టెంబర్ 19**

నల్గొండ పట్టణ కేంద్రంలో కలెక్టర్ ఆఫీస్ వద్ద రెండవ రోజు పట్టణ వర్కింగ్ జర్నలిస్టులో రిలే నిరాహార దీక్షలో భాగ్యస్వాములైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు పూలమాల ఏసి దీక్షను ప్రారంభించి సంపూర్ణ మద్దతు ప్రకటించిన నల్గొండ జిల్లా డిసిసి పున్న కైలాస్ నేత మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ TUWJ – IJU నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ జర్నలిస్టుల ఇంటి స్థలాల కోసం నల్గొండ పట్టణంలోని కలెక్టరేట్ ఆఫీస్ ముందు రిలే నిరహార దీక్షకు సంఘీభావం తెలియచేస్తూ రిలే దీక్షలో పాల్గొన్న నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్న కైలాష్ నేత. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలకు తన మద్దతును ప్రకటించారు. జర్నలిస్టుల ఇంటి స్థలాల సమస్య పరిష్కారానికి ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు జిల్లా ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కొరకు కృషి చేస్తానని తెలియచేశారు జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రదానకార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి, నాయకులు జక్కల పరమేష్, దోటి శ్రీనివాస్, మాధురి యాదగిరి, ఎస్కే సలీం, జిల్లా యాదయ్య, ఆశ్వక్ అహ్మద్, చల్లా సాం బశివారెడ్డి, జనార్ధ న్రెడ్డి, ఆర్. అంజయ్య గౌడ్, మదనాచారి, పిట్టల రామకృష్ణ, కత్తుల యాదగిరి, వంగాల శ్రీనివాస్డి, చింత యాదగిరి, సయ్యద్, తెలగమల్ల దశరథ, బుంగ సతీష్, రమేష్, చనపల్లి చంద్రశేఖర్, చెనగోని గిరిప్రసాద్. మేకల వెంకటరెడ్డి, రెడ్డిపల్లి యాదగిరి, చేపూరి రవి, వినోద్, మధు, సైదాచారి, లింగయ్య, సుధాకర్, స్రవంతి, వెంకన్న, గుండాల యాదగిరి, ఈశ్వర్, ప్రవీణ్, సూరారపు రాంప్రసాద్, ఉపేందర్, ముచ్చర్ల విజయ్, యుచ్చర్ల శ్రీను, నగరా భాస్కర్, కంది సూర్యనారాయణ, స్వామి, సోమ చంద్రశేఖర్ తదితరులు దీక్షలో పాల్గొన్నారు.



# నిరుద్యోగ యువతకు ఉపాధే లక్ష్యం : గుత్తా సుఖేందర్‌రెడ్డి

**కోదాడ, సెప్టెంబర్ 19(వుదయం )**

తెలంగాణలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనే తపనతోనే మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భారీ జాబ్‌మేళా నిర్వహించారని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. కోదాడలో జరిగిన మెగా జాబ్‌మేళాలో ఆయన మాట్లాడుతూ ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించి యువతకు అవకాశాలు కల్పించిన మంత్రి ఉత్తమ్‌కు ధన్యవాదాలు తెలిపారు. రైతుల పంటలకు సాగునీరు అందించడంతో పాటు ధాన్యం కొనుగోళ్లలో ఉత్తమ్ కీలకంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. రైతులు, ప్రజలు, యువత సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని గుత్తా అన్నారు.

# బాలల రక్షణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

- ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల
- మిషన్ బాల సురక్ష–శిక్షా, న్యాయ 2026లో భాగంగా ఉపాధ్యాయులకు ఒకరోజు అవగాహన కార్యక్రమం



**పెద్దపల్లి, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**

పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో మిషన్ బాల సురక్ష–శిక్షా, న్యాయ 2026లో భాగంగా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులకు పిల్లల హక్కులపై వన్ డే సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల, అదనపు జిల్లా సెషన్స్ జడ్జి (పోక్సో) కె. స్వప్న రాణి, డీసీపీ రాంరెడ్డి తదితరులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ, పాఠశాలల్లో విద్యార్థుల భద్రత, రక్షణతో పాటు వారి భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా అవగాహన ఒప్పందం (MOU) కుదుర్చుకున్నాయని తెలిపారు. పిల్లలు తల్లిదండ్రుల కంటే ఎక్కువ సమయం పాఠశాలల్లో ఉపాధ్యాయులతో గడుపుతారని, కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులతో పంచుకోలేని సమస్యలను కూడా ఉపాధ్యాయులతో పంచుకునే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఉపాధ్యాయులకు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా బాధ్యతలు అప్పగించారని తెలిపారు. చిన్నారులపై జరుగుతున్న లైంగిక వేధింపులు, అఘాయిత్యాలను అరికట్టడంతో పాటు పిల్లలను రక్షించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. పిల్లలపై నేరాలకు పాల్పడే వారిలో ఎక్కువ మంది వారికి తెలిసినవారే ఉండే అవకాశం ఉన్నందున, పిల్లల భద్రత విషయంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పిల్లలకు చదువుతో పాటు మంచి నడవడిక, రక్షణ, భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించడం ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ముఖ్య బాధ్యత అని జిల్లా జడ్జి తెలిపారు. బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ కల్పించే పోక్సో చట్టం (POCSO Act) గురించి, బాలురు, బాలికలకు లభించే చట్టపరమైన రక్షణలు, న్యాయపరమైన చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఉపాధ్యాయులు కేవలం పాఠాలు బోధించడానికే పరిమితం కాకుండా విద్యార్థుల మానసిక స్థితిని కూడా గమనించాలని, కార్యక్రమంలో పొందిన అవగాహనను తమ పాఠశాలల్లోని తోటి ఉపాధ్యాయులకు కూడా విస్తరించాలని సూచించారు.ఆఫీసర్లుగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని శ్రద్ధగా తీసుకుని, పాఠశాలలకు వెళ్లిన అనంతరం తోటి ఉపాధ్యాయులకు కూడా బాలల హక్కులు, రక్షణ, పోక్సో చట్టం, మాదకద్రవ్యాల నివారణ తదితర అంశాలపై అవగాహన కల్పించాలని డీసీపీ కోరారు. అనంతరం సాధన సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన "Just Rights for Children" పోస్టర్‌ను ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి సునీత కుంచల ఆవిష్కరించారు. బాలల హక్కులు, వారి రక్షణకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేశం, జిల్లా విద్యాశాఖ అధికారి (ఇన్‌చార్జి) వి. హన్మంతు, గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కవిత, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ జితేందర్, లీగల్ కం ప్రొవిషన్ ఆఫీసర్ రజిత, న్యాయ, పోలీస్, విద్యాశాఖ అధికారులు, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నామినేట్ చేసిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తంగడిపల్లిలో 27న మెగా జాబ్‌మేళా

**చండూరు, సెప్టెంబర్ 19(వుదయం):**



మునుగోడు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆసరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 27న తంగడిపల్లిలో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసరా ఫౌండేషన్ చైర్మన్ బొల్ల శివశంకర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం జరగనుంది. సుమారు 50 ప్రముఖ కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా చండూరు పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శివకుమార్ జాబ్‌మేళాకు సంబంధించిన వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ అర్హతలకు అనుగుణంగా ఉద్యోగాలు పొందాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఆసరా ఫౌండేషన్ గట్టుప్పల్ మండల కోఆర్డినేటర్ మహమ్మద్ అబ్బాస్, దామెర ఉత్తరయ్య, ఏఎస్సై, పోలీసు సిబ్బంది, నారపాక అంజి, కృష్ణ, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# గుర్రాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం

**యాదాద్రి భువనగిరి జిల్లా, 19 సెప్టెంబర్ 2026**

ఈ రోజు భువనగిరి పట్టణం లోని స్థానిక 13 వార్డ్ ప్రగతి నగర్ లో గుర్రాల ఫౌండేషన్ అధ్యక్షులు గుర్రాల సంతోష శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో గణేష్ మండపం వద్ద అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం ముఖ్య అతిగా తాంగేళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ గారు మరియు గ్రంధాలయ సంస్థ చైర్మన్ అవైస్ చిస్తీ గారు పాల్గున్ని అన్న దాన కార్యక్రమం ప్రారంభిచారు ఈ సందర్బంగా వారు మాట్లాడు తు గణేష్ నవ రాత్రలు సందర్బంగా ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషం ఉంది అని తెలిపారు ఈ కార్యక్రమం గ్యాస్ చిన్న యూత్ సభ్యులు తదితరులు పాల్గున్నారు.

# ముళ్లబాటకు ముగింపు.. రైతులకు ఊరట

**ముత్తారం సెప్టెంబర్ 19(వుదయం ప్రతినిధి):**



ముత్తారం మండలం మచ్చుపేట గ్రామ పరిధిలోని కుంటల బాటలో ముళ్లపొదలను తొలగించి,సుమారు రెండు కిలోమీటర్ల మేర రహదారిని అభివృద్ధి చేయడంతో రైతులకు రాకపోకలు సులభమయ్యాయి. బొంతల మాటు నుంచి దర్గా వరకు శనివారం చేపట్టిన ఈ పనులతో ట్రాక్టర్లు,వ్యవసాయ వాహనాల సంచారం సౌకర్యవంతంగా మారిందని రైతులు తెలిపారు.రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనులు చేపట్టిన సర్పంచ్ చిలివేరి జ్యోతి లక్ష్మణ్‌కు గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# నిమ్స్‌లో సాధ్యం కానిది.. సూర్యాపేట మన అమ్మ హాస్పిటల్‌లో సుసాధ్యం!

- సూర్యాపేట వైద్య రంగంలో సంచలనం
- మన అమ్మ పేరుతో.. అమ్మ ప్రేమ చూపిన డాక్టర్ దాచేపల్లి సుధీర్

**సూర్యాపేట సెప్టెంబర్ 19 వుదయం ప్రతినిధి**



హైదరాబాద్ ప్రఖ్యాత నిమ్స్ ఆసుపత్రి వైద్యులు సైతం కష్టమని చేతులెత్తేసిన అరుదైన శస్త్రచికిత్సను సూర్యాపేటలోని మన అమ్మ హాస్పిటల్ అధినేత డా. దాచేపల్లి సుధీర్ విజయవంతంగా నిర్వహించి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. పెన్‌పహాడ్ మండలానికి చెందిన మాజీ జెడ్పీటీసీ పిన్నేని కోటేశ్వరరావు కుమారుడు సంపత్ 45 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వెన్నుముక, తొడ ఎముక కలిసే ప్రాంతంలో మల్టిపుల్ ఫ్రాక్చర్స్ కావడంతో పరిస్థితి విషమించింది. వెంటనే హైదరాబాద్ నిమ్స్‌కు తరలించగా, రెండు వారాల చికిత్స అనంతరం వాపు తగ్గాక ఆపరేషన్ అని చెప్పి డిశ్చార్జి చేశారు. మళ్లీ వెళితే ఆపరేషన్ చాలా కష్టం, నిదానంగా సెట్ అవుతుందని చెప్పి ఇంటికి పంపించారు. దీంతో సంపత్ తీవ్ర నొప్పితో లేవలేక, కూర్చోలేక 45 రోజులుగా మంచానికే పరిమితమయ్యాడు. మిర్యాలగూడ సహా పలు ప్రాంతాల వైద్యులను సంప్రదించినా ఫలితం లేకపోయింది.

**చివరి ఆశగా మన అమ్మ హాస్పిటల్...**

చివరి ప్రయత్నంగా రిపోర్టులను డా. సుధీర్ గారికి చూపించగా, పేషెంట్‌ను తీసుకురావాలని సూచించి, అవసరమైన పరీక్షలు చేసి "ఆపరేషన్ చేస్తాను" అని ధైర్యం చెప్పారు. ఐదు రోజుల క్రితం తుంటి జాయింట్‌లోని ఎసిటాబులం భాగం విరిగి, తొడ ఎముక స్థానం తప్పిన అత్యంత క్లిష్టమైన ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు. ఆపరేషన్ జరిగిన రెండు రోజులకే సంపత్ లేచి కూర్చోవడంతో కుటుంబ సభ్యుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఈ సందర్భంగా పిన్నేని కోటేశ్వరరావు మాట్లాడుతూ "నిమ్స్ వంటి పెద్ద ఆసుపత్రిలోనే కుదరదన్నారు. కానీ మన అమ్మ హాస్పిటల్‌లో డా. సుధీర్ గారు ఛాలెంజ్‌గా తీసుకుని మా అబ్బాయికి మరో జన్మను ఇచ్చారు. ఆయన నిజంగా దేవుడే" అని భావోద్వేగంతో చెప్పారు.



# విద్యుత్ తీగలకు ఉరితాళ్లుగా మారిన చెట్లు

**అనంతగిరి సెప్టెంబర్ 19 వుదయం**

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామం 1వ వార్డులో ప్రైవేటు స్థలంలో విచ్చలవిడిగా పెరిగిన చెట్లు విద్యుత్ తీగలకు ఉరితాళ్లుగా మారాయి.తీగలను తాకుతూ,అల్లుకుపోయిన కొమ్మల కారణంగా ప్రతిరోజూ షార్ట్ సర్క్యూట్,నిప్పురవ్వలు,గంటల తరబడి కరెంటు కట్ తో వార్డు ప్రజలు నరకం అనుభవిస్తున్నారు.

గాలి వీచితే చాలు తీగలు తెగి ఇళ్లపై పడే ప్రమాదం ఉందని,ఏ క్షణంలో ఏ ప్రాణం పోతుందోనని 1వ వార్డు వాసులు భయంతో వణికిపోతున్నారు.రాత్రిళ్లు చిన్న పిల్లలు,వృద్ధులు ఉక్కపోతతో అంధకారంలో మగ్గుతున్నారు.విద్యుత్ శాఖ అధికారులు మాత్రం చెట్ల తొలగింపునకు సిద్ధంగా ఉన్నామని,స్థల యజమాని అనుమతి ఇస్తే చాలు వెంటనే జెసిబితో తొలగించి శాశ్వత పరిష్కారం చూపుతామని స్పష్టం చేశారు.అయినా స్థల యజమాని ఇప్పటి వరకు స్పందించకపోవడం పట్ల వార్డు ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా స్థల యజమాని మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి చెట్ల తొలగింపునకు సహకరించాలని,లేని పక్షంలో అధికారులే చర్యలు తీసుకొని గ్రామస్తుల ప్రాణాలను కాపాడాలని 1వ వార్డు వాసులు డిమాండ్ చేస్తున్నారు.

# భూ విక్రయ కమీషన్ రచ్చ

- రూ. 5 లక్షల బకాయి చెల్లించకుండా వేధింపులు
- నాకు కొలిపాక శ్రీనివాస్ తో ప్రాణహాని ఉంది
- రక్షణ కల్పించాలని అధికారులకు విజ్ఞప్తి
- బాధితుడు గాజుల నాగభూషణం

**పెద్దపల్లి,సెప్టెంబర్19 (వుదయం ప్రతినిధి)**



భూమి విక్రయానికి సంబంధించిన రూ.5 లక్షల కమిషన్ బకాయిలు చెల్లించకపోగా, తప్పుడు ఎస్సీ,ఎస్టీ కేసులతో తనపై ఒత్తిడి తెస్తూ కొలిపాక శ్రీనివాస్ ఆయన అనుచరులు తీవ్ర వేధింపులకు గురిచేస్తున్నారని బాధితుడు గాజుల నాగభూషణం సంచలన ఆరోపణలు చేశారు.శనివారం పెద్దపల్లి ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నాగభూషణం మాట్లాడుతూ ఆరేపల్లి శారదకు చెందిన భూమి అమ్మకంలో తాను మధ్యవర్తిగా ఉండి విక్రయం పూర్తి చేశానని నాగభూషణం తెలిపారు.అయితే తనకు రావాల్సిన రూ.5 లక్షల కమిషన్‌ను కొలిపాక శ్రీనివాస్ ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కొలిపాక శ్రీనివాస్‌తో తనకు ఎలాంటి ఆర్థిక సంబంధాలు లేవని ప్రచారం చేయడం అబద్ధమని కొట్టిపారేశారు.ఈ సందర్భంగా జూన్ నెలలో శ్రీనివాస్ పంపిన రూ.50 వేలు,ఆగస్టు12న కొలిపాక చిరంజీవి పంపిన రూ.40 వేలు,ఆగస్టు14న రెండు విడతల్లో రూ.30 వేల చొప్పున ఆన్‌లైన్ ద్వారా తన ఖాతాకు నగదు బదిలీ అయిన బ్యాంక్ రశీదులు,స్క్రీన్ షాట్లను ఆయన మీడియాకు చూపించారు.సెప్టెంబర్ 17న జరిగిన మీడియా సమావేశంలో కొలిపాక శ్రీనివాస్ అనుచరులు అరపెల్లి శారద, దయ్యాల శివలు నాగభూషణం ఎవరో తమకు తెలియదని బొకాయించారని పేరొన్నారు.అయితే అదే సమావేశంలో కుక్క కనకరాజు మాట్లాడుతూ నాగభూషణంకు రావాల్సిన కమిషన్ డబ్బులు పూర్తిగా ఇచ్చేశామని చెప్పారని గుర్తుచేశారు.పరిచయమే లేని వ్యక్తికి కమిషన్ డబ్బులు ఎలా అందజేశారో సమాధానం చెప్పాలి అని నాగభూషణం ప్రశ్నించారు.ఈ భూమి వివాదాలు,ఎస్సీ,ఎస్టీ కేసు విషయాలను బయటకు చెప్పకుండా నోరు మూయించేందుకే కొలిపాక శ్రీనివాస్ స్వయంగా తన ఇంటికి వచ్చి పూజలు చేసి ఉచితంగా బోరింగ్ వేయించారని ఆరోపించారు.తాను చెబుతున్న విషయాలన్నీ అక్షరసత్యాలని, తన ఇద్దరి పిల్లలపై ఒట్టు వేసి కులదైవమైన పోషమ్మ గుడిలో ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నానని నాగభూషణం స్పష్టం చేశారు.నిజాయితీ ఉంటే కొలిపాక శ్రీనివాస్ కూడా వారి కులదైవమైన పెద్దమ్మ గుడిలో తన పిల్లలపై ప్రమాణం చేయగలరా అని సవాలు విసిరారు.ప్రస్తుతం కొలిపాక శ్రీనివాస్ తోపాటు ఆయన అనుచరుల నుంచి తనకు తీవ్ర ప్రాణహాని ఉందని నాగభూషణం ఆందోళన వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్,డీసీపీ,ఏసీపీ తదితర ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని తనకు రక్షణ కల్పించాలని,తనకు రావాల్సిన కమిషన్ బకాయిలు రూ.5 లక్షల ఇప్పించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# వినాయక నిమజ్జన వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ లతో కలిసి ఏర్పాట్ల పరిశీలన**

**కోరుట్ల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**





భక్తి శ్రద్ధలతో కోరుట్ల పట్టణంలో ఈ నెల 23, 24వ తేదీలలో వినాయక నిమజ్జన వేడుకలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ తెలిపారు కోరుట్ల పట్టణం లోని వాగు వద్ద వినాయక నిమజ్జన వేడుకల కోసం మున్సిపల్ పోలీస్ రెవెన్యూ అగ్నిమాపక ఇతర శాఖల ఆద్వర్యంలో చేస్తున్న ఏర్పాట్లను శనివారం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ వినాయక మండపాల నిర్వాహకులు తమ విగ్రహాలను భక్తి శ్రద్ధల మధ్య వేడుకలు నిర్వహిస్తూ వైభవంగా తరలించాలని సూచించారు ప్రతి ఒక్క నిర్వాహకులు అధికారులకు పూర్తి స్థాయిలో సహకరించాలని ఎటువంటి సంఘటనలు జరగకుండా శోభయాత్ర నిమజ్జనం వేడుకలు చేసుకోవాలని కోరారు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పక్కా ప్రణాళికతో వేడుకలను విజయవంతం చేయాలని ఆదేశించారు వినాయక నిమజ్జనానికి కావలసిన స్టేజ్ విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలని వైద్య సేవలు అగ్ని మాపక శాఖ మత్స్యశాఖ అధికారులు సేవలు అందించాలని నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్య పనులు చేయించాలని భారీ క్రేన్లు చిన్న క్రెన్ లు గజ ఈతగాళ్ళు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకోవాలని అవసరమైతే అదనంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు పట్టణ వాసులతో పాటు భక్తులు పిల్లలు తరలివచ్చే అవకాశం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు నిమజ్జనం వేడుకలు భక్తులందరూ భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో చేసుకోవాలని పిలుపునిచ్చారు ఈ పరిశీలనలో ఆర్డిఓ జివాకర్ రెడ్డి డీఎస్పీ రాములు సర్కిల్ ఇన్స్పెక్టర్ కె లక్ష్మీనారాయణ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ వరుణ్ కుమార్ తహసీల్దార్ కృష్ణ చైతన్య సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బాలల హక్కుల పరిరక్షణకు సమష్టిగా కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా నిర్మూలనపై విస్తృత అవగాహన
- ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేయాలి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**

బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నివారణ, బాలల అక్రమ రవాణా అరికట్టేందుకు ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. బాలల హక్కుల పరిరక్షణపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అవగాహన పోస్టర్‌ను సాధన సంస్థ డైరెక్టర్ డా. ఆలూరి కామేశ్వరి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. బాలల హక్కులను పరిరక్షించడం, వారికి సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా వంటి సమస్యలను అరికట్టేందుకు ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. బాలల హక్కులకు సంబంధించిన అంశాలపై ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. బాలల సమస్యలను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, వారికి అవసరమైన రక్షణ, సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



**బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థపై అవగాహన**

బాల్య వివాహాల వల్ల బాలికలపై పడే ప్రభావం, బాల కార్మిక వ్యవస్థ వల్ల పిల్లల విద్య, భవిష్యత్తుపై కలిగే నష్టాలపై తల్లిదండ్రులు, ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పిల్లలను పనిలోకి పంపకుండా వారి విద్య, భద్రత, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్, సాధన సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణ, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా నిర్మూలనపై కామారెడ్డి, నిజామాబాద్, వికారాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి, పెద్దపల్లి జిల్లాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సాధన సంస్థ డైరెక్టర్ డా. ఆలూరి కామేశ్వరి తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాధన సంస్థ డైరెక్టర్ డా. ఆలూరి కామేశ్వరి, సంబంధిత అధికారులు, సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తండ్ర అక్షిత రాణిరికి దాసరి ఉష నివాళి

**పెద్దపల్లి, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**



సుల్తానాబాద్ మండలం, రేగడి మద్దికుంట గ్రామానికి చెందిన తండ్ర అక్షిత రాణి మరణవార్త తెలిసిన బిఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష గారు రేగడి మద్దికుంటలోని వారి నివాసానికి చేరుకుని, శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిని శ్రీనివాస్ గారు, రంజిత్, రాహుల్, మాలిక్, తదితరులు పాల్గొన్నారు.

# పంటలకు డిజిటల్ సర్వే

**పెద్దపల్లి, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**



డిజిటల్ పంటల సర్వేకు రైతులు సహకరించాలని వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ)కదారి ప్రశాంత్ కోరారు. ఈ మేరకు శనివారం మండలంలోని మారేడుగొండ లో క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. వ్యవసాయ శాఖ చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే ప్రక్రియ వేగంగా కొనసాగుతుందని, అలాగే సాగు భూములను సందర్శించి సర్వే పనులను ప్రత్యక్షంగా పరిశీలించడం జరిగిందని పేర్కొన్నారు. అనంతరం వాలంటీర్ మొబైల్ అప్లికేషన్ ద్వారా చేపడుతున్న జియో ట్యాగింగ్ విధానాన్నీ , సాగు వివరాల నమోదును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా ప్రతి ఎకరాను పక్కాగా రికార్డు చేయాలని సిబ్బందికి మార్గనిర్దేశం చేశారు.రైతుల సమక్షంలో వాలంటీర్ నమోదు చేసిన పూర్తి పంట వివరాలు తక్షణమే సంబంధిత రైతు ఫోన్ నంబర్‌కు ఎస్ఎంఎస్ ద్వారా చేరతాయని ఏఈఓ వివరించారు. ఈ వివరాలను రైతులు క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని, ఒకవేళ సాగు విస్తీర్ణం, వేసిన పంట రకం లేదా సర్వే నంబర్‌లో ఏమైనా పొరపాట్లు ఉంటే వెంటనే గుర్తించాలని తెలిపారు. సందేశం వచ్చిన 72 గంటల వ్యవధిలోనే ఏఈఓ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన సవరణలు పూర్తి చేసుకోవాలని రైతులకు సూచించారు. గడువు దాటితే రికార్డుల్లో మార్పులు చేయడం సాధ్యపడదని వివరించారు. వాలంటీర్లకు రైతులు సహకరించాలని కోరారు.

# ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్
- 27న రాయికల్ శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం) లో వేడుకలు
- డిజిటల్ అజెండా కృత్రిమ మేధస్సుతో పర్యాటక రంగం పునర్‌రూపకల్పన ఈ ఏడాది థీమ్

**జగిత్యాల సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**



ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న జగిత్యాల జిల్లాలోని రాయికల్ గ్రామం మండలంలోని శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం) లో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు పర్యాటక రంగం ప్రాధాన్యత ఆర్థిక అభివృద్ధి ఉపాధి కల్పన సాంస్కృతిక మార్పిడి సుస్థిర అభివృద్ధిలో పర్యాటక రంగం పోషించే కీలక పాత్రపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు 2026 సంవత్సరానికి "డిజిటల్ అజెండా కృత్రిమ మేధస్సుతో పర్యాటక రంగం పునర్‌రూపకల్పన" అనే థీమ్‌ను నిర్ణయించినట్లు తెలిపారు ఈ నేపథ్యంలో జిల్లాలోని పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేస్తూ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు ప్రపంచ పర్యాటక దినోత్సవ నిర్వహణపై ఈ నెల 9న రాష్ట్ర ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో నిర్వహించిన వర్చువల్ సమావేశంలో తాను పాల్గొన్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలో ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను రాయికల్ లోని శ్రీ చెన్నకేశవనాథ ఆలయం (త్రికూటాలయం) లో నిర్వహించాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు జిల్లాలోని చారిత్రక ఆధ్యాత్మిక సాంస్కృతిక పర్యాటక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాల విశిష్టతను ప్రజలకు తెలియజేస్తూ పర్యాటక రంగ అభివృద్ధికి అవసరమైన కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

# మాణిక్యమ్మ ద్వాదశ దిన కర్మకు హాజరైన పుట్ట మధూకర్



**మంథని, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**

మంథని మండలం సూరయ్యపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు, న్యాయవాది మాదాడి ప్రభాకర్ రెడ్డి సతీమణి మాదాడి మాణిక్యమ్మ ద్వాదశ దిన కర్మ కార్యక్రమానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హాజరయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో మాణిక్యమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాదాడి ప్రభాకర్‌రెడ్డిని, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మాణిక్యమ్మ మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ, కుటుంబ సభ్యులకు ధైర్యం కలగాలని ఆకాంక్షించారు. మాణిక్యమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని పుట్ట మధూకర్ ప్రార్థించారు. బిజెపి నాయకులు చందుపట్ల సునీల్ రెడ్డి పురుషోత్తం రెడ్డి గుమ్మనూరు భాస్కర్ రెడ్డి మిరియాల ప్రసాద్ రావు శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు,

# తెలంగాణ రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా... సంక్షేమానికి పెద్దపీట

**ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్**

**జగిత్యాల సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**



జగిత్యాల రూరల్ మండలం వంజరుపల్లి గ్రామంలో 10 లక్షల నిధులతో నూతనంగా నిర్మించనున్న శ్రీ లక్ష్మీపార్వతి మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు 10 లక్షల రూపాయలతో లక్ష్మీపార్వతి మహిళా సమాఖ్య భవన నిర్మాణం మహిళా సంఘం భవనం మహిళల ఆత్మాభిమానం అని మహిళా సంఘం స్థలం విషయంలో సమస్య పరిష్కారానికి రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఏటిసి కేంద్రం ఏర్పాటు తో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర ప్రభుత్వం యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యం లో మహిళలకు ఆర్ సెటి తో శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు టామ్ కాం సంస్థ ద్వారా ఉద్యోగ అవకాశాలకు ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని జర్మనీ భాష నైపుణ్యం కోసం ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుందిని సీనియర్ నాయకులు విమర్శ సద్విమర్శ గా ఉండాలి ప్రజలకు ఉపయోగపడేదిగా ఉండాలన్నారు మహిళల కి ఉచిత బస్సు తో 12 వేల కోట్ల ను ప్రభుత్వం కేటాయించిందని సన్న బియ్యం తో ఆహార భద్రత కల్పించిందని ఉచిత విద్యుత్ తో పేద మధ్యతరగతి కుటుంబాలలో వెలుగులు నింపిందన్నారు ఎల్ నీ నో వల్ల రైతులు ఆరు తడి పంటలు పండించే విదంగా చొరవ తీసుకోవాలన్నారు సీసీ కెమెరాలుతో గ్రామాల్లో నిఘా పెరికి అవాంఛనీయ సంఘటనలను అరికట్టే అవకాశం ఉందని గ్రామాల్లో ప్లాస్టిక్ నియంత్రణ కోసం మహిళలు తమ వంతుగా కృషి చేయాలన్నారు

ఏకకాలంలో 21 వేల కోట్ల రూపాయల రుణ మాఫీ అమలు చేసిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిదేనని ఇందిరమ్మ ఇండ్ల తో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు లో అర్హులకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు అనంతరం వంజరిపల్లి గ్రామ ఉప సర్పంచ్ తిరుపతి కి ఇటీవల గుండె శస్త్ర చికిత్స కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య సర్పంచ్ గంగమల్లయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి మాజీ సర్పంచ్ బాల ముకుందం తహసీల్దార్ హకీమ్ సబ్ ఇన్స్పెక్టర్ ఉమా సాగర్ సర్పంచులు వంశీ మాజీ ఎంపీటీసీ కూడుకల లక్ష్మణ్ ఎంపీఓ రవి బాబు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు డీలర్ రవి మాజీ ఉప సర్పంచ్ హరీష్ మాజీ సర్పంచ్ గంగారం ఏఈ విజయ్ ఏపీఎం రాజు జిల్లా యూత్ ఉపాధ్యక్షులు సాయి అధికారులు మహిళ సమాఖ్య సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీతో కనువిందు.. సుల్తానాబాద్‌లో రూ.9.99 లక్షల నోట్లతో అలంకరణ

**పెద్దపల్లి,(సుల్తానాబాద్) సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**



గణేశ్ ఉత్సవాల్లో పట్టు వస్త్రాలు, పరిమళించే పుష్పాలతో కొలువైన గణపతులను చూడటం సహజం. కానీ ఆ మండపంలో మాత్రం గజాననుడు సిరుల కాంతులతో దేదీప్యమానంగా దర్శనమిస్తూ సాక్షాత్కరించాడు. ఏకంగా లక్షల రూపాయల నోట్ల కట్టలతో రూపొందించిన ఆ అద్భుత అలంకరణ భక్తుల కళ్లను ఎలా కట్టిపడేసింది? ఆ వినూత్న వైభవం వెనుక ఉన్న విశేషాలేమిటి?

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో కొలువుదీరిన లంబోదరుడిని శుక్రవారం రాత్రి కరెన్సీ నోట్లతో అపురూపంగా అలంకరించారు. స్థానిక ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వాహకులు శ్రమించి ఏకంగా రూ.9,99,999 విలువైన నోట్ల మాలలతో స్వామివారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. రూ.20, రూ.50, రూ.100, రూ.500 ముఖవిలువ గల సరికొత్త కరెన్సీ నోట్లను నైపుణ్యంతో దండలుగా అల్లి, విగ్రహం చుట్టూ అత్యంత ఆకర్షణీయంగా అమర్చారు. ఈ అపురూప దృశ్యాన్ని వీక్షించేందుకు పట్టణంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అర్చకులు పారువెల్ల అభిషేక్ శర్మ పౌరోహిత్యంలో చకిలం మారుతి–లత, చిట్టిమల్ల వినయ్–వర్షిత దంపతులు విశేష పూజలు, మహామంగళహారతులు సమర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రామ్మూర్తి, అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్, కార్యదర్శి తోడుపునూరి రాజేంద్రప్రసాద్, కోశాధికారి కేబీ శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు బాదం వాణి తదితరులు పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి




- కోరుట్ల పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ
- జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్

**కోరుట్ల సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలోని పోలీస్ స్టేషన్ల పనితీరు నేరాల దర్యాప్తు పురోగతి ప్రజలకు అందిస్తున్న సేవలను పరిశీలించే క్రమంలో జిల్లా సుపరేండెంట్ అఫ్ పోలీస్ అశోక్ కుమార్ శనివారం కోరుట్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్ లను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి స్టేషన్ రికార్డుల నిర్వహణ బీట్ వ్యవస్థ అమలు రౌడీషీటర్లు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ ప్రత్యేకంగా ఆరా తీశారు ప్రస్తుతం జరుగుతున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది మరింత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు గణేష్ మండపాల వద్ద భద్రతా చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని మండపాల నిర్వాహకులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు గణేష్ విగ్రహాల ఊరేగింపు మార్గాలను ముందుగానే పరిశీలించి ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు అదేవిధంగా నేరాల నియంత్రణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అనుమానాస్పద వ్యక్తులు వాహనాల కదలికలపై నిఘా ఉంచాలన్నారు పాత నేరస్తుల కదలికలను గమనిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై వెంటనే స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు గంజాయి అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ సబ్ ఇన్స్పెక్టర్ శ్యామ్ రాజ్ సిబ్బంది పాల్గొన్నారు.



# వినాయక మండపం వద్ద ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం

**కోరుట్ల సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల మండలం ధర్మారం గ్రామంలో ది బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమం స్థానిక సర్పంచ్ దూడ రంజిత్ రెడ్డి తో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లాపూర్ సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినాయకుని ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొని వినాయకుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



# ఎస్ జి ఎఫ్ బ్యాట్మెంటెన్ పోటిల్లో ద్వితీయ బహుమతి పొందిన బాశెట్టి నైసి

**బాశెట్టి నైసి ని అభినందించిన లిటిల్ జీనియస్ హైస్కూల్ యాజమాన్యం**

**కోరుట్ల సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**

జగిత్యాల జిల్లా స్థాయి ఎస్ జి ఎఫ్ బ్యాట్మెంటెన్ ఆటల పోటీలలో కోరుట్ల పట్టణ లిటిల్ జీనియస్ హైస్కూల్ లో 8వ తరగతి చదువుతున్న బాశెట్టి నైసి బ్యాట్మెంటెన్ అండర్ 14 విభాగంలో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి అందుకున్నారు ఆ విద్యార్థిని ని పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్ ప్రిన్సిపాల్ రాధాకృష్ణ డైరెక్టర్ రాజు ప్రైమరీ ప్రిన్సిపాల్ వినోద ప్రీ ప్రైమరీ ప్రిన్సిపాల్ సంధ్యారాణి అడ్వైజర్ కటుకం శంకర్ లు అభినందించారు ఈకార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సంగ మహేష్ అనసూర్య పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఏసీపీ మడత రమేష్‌ను కలిసిన గౌతమేశ్వరాలయ చైర్మన్ గుండా రాజు

**మంథని, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**

మంథని ఏసీపీ మడత రమేష్‌ను శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయ నూతన చైర్మన్ గుండా రాజు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. దేవాలయ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన గుండా రాజుకు ఏసీపీ మడత రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో గోదావరి తీరంలో నిర్వహించనున్న వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఏసీపీని కోరారు. నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. . ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్‌ను శాలువాతో సన్మానించారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ నిర్వహణ కమిటీ ఎన్నికలకు నోటిఫికేషన్

- జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్
- 15 నిర్వహణ కమిటీ స్థానాలకు ఎన్నికలు
- సెప్టెంబర్ 24 నుంచి నామినేషన్ల స్వీకరణ
- అక్టోబర్ 4న రహస్య బ్యాలెట్ విధానంలో ఎన్నికలు

**పెద్దపల్లి, సెప్టెంబర్-19 (వుదయం ప్రతినిధి)**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ నిర్వహణ కమిటీని ఏర్పాటు చేసేందుకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసినట్లు జిల్లా ఉపాధి అధికారి ఎం. రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షుల ఆదేశాల మేరకు ఎన్నికల ప్రక్రియ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా శాఖ నిర్వహణ కమిటీలోని మొత్తం 15 స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అవసరమైతే అక్టోబర్ 4, 2026న రహస్య బ్యాలెట్ విధానంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు, నిర్వహణ కమిటీ సభ్యుల పదవులకు పోటీ చేయదలచిన అభ్యర్థుల నుంచి సెప్టెంబర్ 24, 2026న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు,నామినేషన్లను జిల్లా ఉపాధి కార్యాలయం కలెక్టరేట్ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, రూమ్ నెం. 233లో దాఖలు చేయాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ 25న ఉదయం 10.00 గంటల నుంచి నామినేషన్ల పరిశీలన నిర్వహించి, చెల్లుబాటయ్యే నామినేషన్ల జాబితాను ప్రకటించనున్నట్లు, సెప్టెంబర్ 26న ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అదే రోజు తుది నామినేషన్ల జాబితాను ప్రకటించి, ఎన్నికల గుర్తులను కేటాయించనున్నట్లు తెలిపారు. అవసరమైతే అక్టోబర్ 4న ఉదయం 8.00 గంటల నుంచి మధ్యాహ్నం 3.00 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ఎం. రాజశేఖర్ తెలిపారు. సాయంత్రం 4.00 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని, లెక్కింపు పూర్తయిన వెంటనే ఫలితాలను ప్రకటించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కార్యవర్గ బాధ్యుల ఎన్నిక నిర్వహించనున్నట్లు తెలిపారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన కార్యక్రమాలు కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు రూ.10,000/–నామినేషన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుందని, ఈ ఫీజు తిరిగి చెల్లించబడదని ,ఎన్నికలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం ఎన్నికల అధికారి ఫోన్ నంబర్ 9640016079ను సంప్రదించవచ్చని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వర్ధంతి వేడుకలను విజయవంతం చేయండి



**పోస్టర్ ఆవిష్కరణ**

**కోరుట్ల సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**

కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో శనివారం పద్మశాలి సంఘ భవనంలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి జయంతి కార్యక్రమాలను విజయవంతం చేయాలని పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రుద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపిత జయంతి వర్ధంతి వేడుకలకు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.

# శ్రీ గణపతి కళ్యాణం

**కోరుట్ల సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల పట్టణంలో గల అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కోరుట్ల పట్టణానికి చెందిన హైందవసేన సభ్యులచే శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ గణపతి కళ్యాణం వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకులు బీర్నంది నర్సింహాచారి వైదిక నిర్వహణలో అత్యంత వైభవంగా నిర్వహించారు కళ్యాణ అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో హైందవసేన సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జైపూర్ లో వెంకటేశ్వర స్వామి ఆలయ గణేష్ మండపం వద్ద అన్నదానం



**ధర్మపురి సెప్టెంబర్19(వుదయం ప్రతినిధి):**

జైపూర్ గ్రామం లో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వినాయక మండపం వద్ద శనివారం అన్నదాన కార్యక్రమా న్ని ఘనంగా నిర్వహించారు. సుమారు వెయ్యి మంది భక్తులకు అన్నప్రసాదా న్ని అంద జేశారు.ధర్మపురి పట్టణ ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడిగా పిన్న శ్రీనివాస్ ఎన్నికైన సందర్భంగా జైపూర్ గ్రామస్థులు,వినాయక మండపం నిర్వాహకులు ఆయ నను ఘనంగా సన్మా నించారు. పిన్న శ్రీనివాస్,ఆయన కుటుంబ సభ్యుల ఆర్థిక సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హిం చినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పిన్న శ్రీనివాస్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని, ప్రజాసేవలో మరింత ముందుకు సాగా లని ఆకాంక్షించారు.ఆయనకు అన్ని విధాలా విజయాలు, ఆయురారోగ్యా లు కలగాలని, గణేశుని అనుగ్రహంతో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని కోరుకున్నారు.స్వామి వారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,సుభి క్షంగా ఉండాలనే ఆకాంక్షతో అన్నదానం చేపట్టి నట్లు పేర్కొన్నారు.అనంతరం భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అర విందరావు,రాజయ్య,మాజీ ఎంపీటీసీ లింగ స్వామి,మాజీ ఉపసర్పంచ్ నర సింహారెడ్డి,నాయకులు కృష్ణారావు, వినాయక మండపంకార్యకర్తలు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పిల్లలకు పోక్సో చట్టాలపై అవగాహన కార్యక్రమం

**పెద్దపల్లి, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**



ఈరోజు నిట్టూరు గ్రామంలోని ZPHS స్కూల్లో పోక్సో చట్టాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించనైనది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన పెద్దపల్లి రూరల్ ఎస్సై మధుకర్ సార్ గారు పిల్లలకు గుడ్ టచ్ , బాడ్ టచ్ గురించి ప్రాక్టికల్గా అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గణేశుని ఆశీస్సులతో విద్యార్థులు విజయాలు సాధించాలి

**కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్‌రెడ్డి**

**మంథని, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**



గణేశుని ఆశీస్సులతో విద్యార్థులు విద్యా రంగంలోనే కాకుండా జీవితంలోని అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని కాకతీయ పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్‌రెడ్డి ఆకాంక్షించారు. శనివారం మంథని పట్టణంలోని కాకతీయ పాఠశాలలో ప్రతిష్ఠించిన గణేశుని నిమజ్జన కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ప్రదీప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థుల సమక్షంలో నిమజ్జన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. ఏకాగ్రత, పట్టుదల, ఆత్మవిశ్వాసానికి విఘ్నేశ్వరుడు ప్రతీక అని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాల్లోని ఆటంకాలు తొలగిపోయి, వారు విజయపథంలో పయనించేలా గణేశుని ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నిమజ్జన వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 26న యువ టూరిజం క్లబ్స్ జిల్లా స్థాయి పోటీలు

**జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి ఎ. సురేష్**

**పెద్దపల్లి, సెప్టెంబర్-19 (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల విద్యార్థుల్లో పర్యాటక ప్రాంతాలు, సాంస్కృతిక వారసత్వం, పర్యావరణ పరిరక్షణతో పాటు తెలంగాణ పర్యాటక ప్రాధాన్యతపై అవగాహన పెంపొందించే ఉద్దేశంతో యువ టూరిజం క్లబ్స్ (Yuva Tourism Clubs) జిల్లా స్థాయి పోటీలు సెప్టెంబర్ 26న పెద్దపల్లి కలెక్టరేట్ మీటింగ్ హాల్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి ఎ. సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రతి పాఠశాల లేదా కళాశాల నుంచి ముగ్గురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు పోటీల్లో పాల్గొనవచ్చని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలకు వేర్వేరుగా ఐదు పోటీ విభాగాలను ఏర్పాటు చేశామని, వాటిలో ఏవైనా మూడు విభాగాల్లో పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

పాఠశాలల విద్యార్థులకు పోస్టర్ మేకింగ్/ఎలోక్యూషన్/స్థానిక పర్యాటక, వారసత్వ ప్రాంతాలపై ప్రెజెంటేషన్, పర్యాటక అవగాహన స్కిట్స్/పాటలు/నృత్యం/నాటకం, అంతగా ప్రాచుర్యం పొందని పర్యాటక ప్రాంతాలు–మరచిపోయిన కళలు లేదా చేతి వృత్తులపై నివేదిక, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో కమ్యూనిటీ పార్టిసిపేషన్ యాక్టివిటీ, వినూత్న ఆలోచన వంటి ఐదు విభాగాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కళాశాలల విద్యార్థులకు షార్ట్ ఫిల్మ్/రీల్ పోటీ/సోషల్ మీడియా టూరిజం క్యాంపెయిన్, పర్యాటక అవగాహన స్కిట్స్/పాటలు/నృత్యం/నాటకం, అంతగా ప్రాచుర్యం పొందని పర్యాటక ప్రాంతాలు–మరచిపోయిన కళలు లేదా చేతివృత్తులపై నివేదిక, ప్రముఖ పర్యాటక ప్రాంతాల్లో కమ్యూనిటీ పార్టిసిపేషన్ యాక్టివిటీ, వినూత్న ఆలోచన వంటి ఐదు విభాగాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు నగదు బహుమతులతో పాటు మెమెంటోలు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు ఎ. సురేష్ తెలిపారు. పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతిగా రూ.15,000, ద్వితీయ బహుమతిగా రూ.12,000, తృతీయ బహుమతిగా రూ. 10,000 అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కళాశాలల విభాగంలో ప్రథమ బహుమతిగా రూ.20,000, ద్వితీయ బహుమతిగా రూ.15,000, తృతీయ బహుమతిగా రూ.12,000 నగదు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానం పొందిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేయనున్నట్లుపేర్కొన్నారు.

పోటీల్లో పాల్గొనదలచిన పాఠశాలలు, కళాశాలలు సెప్టెంబర్ 23, 2026 సాయంత్రం 5.00 గంటలలోపుజిల్లా యువజన మరియు క్రీడాశాఖ అధికారి కార్యాలయం, ఐడీఓసీ కాంప్లెక్స్, మొదటి అంతస్తు, రూమ్ నెం. 232లో స్వయంగా లేదా ఫోన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా యువజన మరియు క్రీడాశాఖ అధికారి ఎ. సురేష్ కోరారు. సెప్టెంబర్ 26న ఉదయం 10.00 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, పాల్గొనే విద్యార్థులు, ఉపాధ్యాయులు నిర్ణీత సమయానికి హాజరు కావాలని, పోటీలకు హాజరయ్యే వారికి భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. పోటీలకు సంబంధించిన ఇతర వివరాల కోసం 9963960063నంబర్‌లో సంప్రదించాలని జిల్లా యువజన, క్రీడాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వినాయక నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**



వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నామని మున్సిపల్ చైర్‌పర్సన్ బండారి అనూషా సతీష్ తెలిపారు. గణేష్ మండళ్ల నిర్వాహకులతో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె మాట్లాడారు. నిమజ్జన మార్గాల్లో గుంతలు పూడ్చడంతో పాటు చాందావాగు, పెంగంగా పరివాహక ప్రాంతాల్లో లైటింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. నిమజ్జన ప్రాంతాల్లో మున్సిపల్ సిబ్బందిని అందుబాటులో ఉంచుతామని చెప్పారు. అన్నదాన కార్యక్రమాల నేపథ్యంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపడుతున్నామని తెలిపారు. నిమజ్జనాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

## వినాయకచవితి నవరాత్రుల సందర్భంగా అన్నప్రసాద కార్యక్రమం

**కామారెడ్డి, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):-**



మున్సిపల్ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నప్రసాద కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు. వినాయక చవితి నవరాత్రులను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, సుఖ సంతోషాలతో ఉండాలని చైర్పర్సన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ మధుసూదన్, సిఐ నరహరి, తహసీల్దార్ హిమబిందు, మున్సిపల్ కౌన్సిలర్స్,కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## విషాదంలో ఉన్న కుటుంబాలకు.. గజేందర్ పరామర్శ



**ఆదిలాబాద్, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**

తాంసి మండలం జామిడి గ్రామంలో విషాదంలో ఉన్న కాంగ్రెస్ నాయకుల కుటుంబాలను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆడే గజేందర్ శనివారం పరామర్శించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుభాష్‌రెడ్డి తండ్రి, నర్సింగ్‌రెడ్డి తల్లి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్న గజేందర్.. కష్టకాలంలో కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, ఏ అవసరం వచ్చినా తన సహకారం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఇచ్చోడ బ్లాక్ ఆత్మ చైర్మన్ కౌడల నారాయణ, తాంసి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కౌడల సంతోష్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు గంద్రత్ అరుణ్, ఉప సర్పంచ్ వినోద్‌రెడ్డి, నాయకులు బాపురెడ్డి, ఎండీ సద్దాం, వామన్‌రెడ్డి, నర్సింలు పాల్గొన్నారు.

# న్యాయ వ్యవస్థను ప్రజలకు మరింత వేగవంతంగా అందించాలంటే కోర్టులు.. పోలీస్ సమన్వయం అత్యవసరం

- **జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి**
- **జాతీయ మెగా లోక్ అదాలత్ విజయానికి కృషి చేసిన న్యాయ శాఖ పోలీస్ అధికారులకు ప్రశంసా పత్రాలు...**

**జగిత్యాల సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**



న్యాయ వ్యవస్థను ప్రజలకు మరింత సులభంగా వేగవంతంగా పారదర్శకంగా అందించాలంటే కోర్టులు పోలీస్ శాఖల మధ్య సమన్వయం అత్యంత కీలకమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రత్న పద్మావతి అన్నారు ఈ దిశగా జిల్లా కోర్టు ప్రాంగణంలో జిల్లా కోర్టు కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించబడింది ఈ సందర్భంగా జిల్లాలో తేదీ 12 9 2026 శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్ అదాలత్ ను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించిన న్యాయ శాఖ పోలీస్ అధికారులు సిబ్బంది బార్ అసోసియేషన్ సభ్యులను జిల్లా జడ్జి రత్న పద్మావతి అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు ఇట్టి సమావేశంలో జిల్లాలోని వివిధ కోర్టులకు చెందిన న్యాయమూర్తులు పోలీస్ శాఖకు చెందిన ఉన్నతాధికారులు కోర్టు అధికారులు పాల్గొన్నారు సమావేశంలో ముఖ్యంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు వాటి పురోగతి దర్యాప్తు నాణ్యత చార్జ్ షీట్‌లను సకాలంలో దాఖలు చేయడం సమన్ల అమలు నాన్ బెయిలబుల్ వారెంట్‌ల (ఎన్ బి యం) అమలు సాక్షుల హాజరు ఫోరెన్సిక్ నివేదికలు వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది కేసుల విచారణలో అనవసరమైన ఆలస్యం జరగకుండా పోలీస్ అధికారులు మరియు ప్రాసిక్యూషన్ విభాగం మరింత సమన్వయంతో పని చేయాలని జిల్లా జడ్జి సూచించారు

కోర్టు ఆదేశాలను కచ్చితంగా అమలు చేయడం నోటీసులు సమన్లను వేగవంతంగా అందించడం కేసు డైరీలు రికార్డులను సక్రమంగా నిర్వహించడం ద్వారా న్యాయ ప్రక్రియ మరింత సమర్థవంతంగా మారుతుందని తెలిపారు అలాగే పోలీస్ అధికారులు బార్ అసోసియేషన్ కోర్టు సిబ్బంది సమిష్టిగా కృషి చేసి కేసుల్లో ఉన్న కక్షిదారులను స్వయంగా కలసి రాజీ మార్గమే రాజమార్గమని లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం సాధ్యమవుతుందని అవగాహన కల్పించిన ఫలితంగా మొత్తం 2561 కేసులు పరిష్కారమయ్యాయని తెలిపారు కేసుల పరిష్కారంలో చక్కటి సేవలందించిన న్యాయమూర్తులు బార్ అసోసియేషన్ పోలీస్ అధికారులు సిబ్బందిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు రానున్న రోజుల్లోనూ ఇదే స్ఫూర్తితో పని చేయాలని అధికారులను కోరారు.

## ఆటో బ్యాటరీలు దొంగిలించిన వ్యక్తి అరెస్ట్

**పరారీలో మరొకరు**

**జన్నారం,సెప్టెంబర్ 19 (వుదయం విలేఖరి)**



జల్సాల కోసం దొంగతనాలు చేస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేయగా మరొక వ్యక్తి పరారీలో ఉన్నట్లు జన్నారం ఎస్సై ఉదయ్ కిరణ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..ధర్మారం గ్రామానికి చెందిన గడ్డి చంద్రశేఖర్ అనే వ్యక్తి సెంట్రింగ్ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.జల్సాలకు అలవాటు పడిన చంద్రశేఖర్ కు డబ్బులు సరిపోక ఈజీ మనీ కోసం దొంగతనం చేయాలని నిర్ణయించుకున్నాడు.దీంతో జన్నారంకు చెందిన ఆటో డ్రైవర్ ఎల్కపల్లి నరేశ్,పక్కనే ఉన్న మరొక డ్రైవర్ సంబరాజుల రాజశేఖర్ లకు చెందిన ఇరువురి ఆటోలను ఇంటి బయట పార్కు చేసి ఉండగా గత బుధవారం రోజున రాత్రి ఆటోల లోని బ్యాటరీలు చోరీ అయ్యాయి.మరుసటి రోజు ఉదయం గమనించిన బాధితులు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఈ క్రమంలో చంద్రశేఖర్ జన్నారంలో బ్యాటరీలు అమ్ముతుండగా పోలీసులు వల పన్ని నిందితున్ని పట్టుకున్నారు. అతని వద్ద నుండి రెండు ఎక్సైడ్ కంపెనీ బ్యాటరీలు స్వాధీనం చేసుకున్నామని వాటి విలువ పదివేల రూపాయలు ఉంటుందని అలాగే నిందితున్ని రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.అలాగే మరొక నిందితుడు ఎరుకల అరుణ్ పరారీలో ఉన్నాడని అతని కోసం పోలీసులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారని ఎస్సై వివరించారు.

## గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు

**ఎస్ఐ ఆంజనేయులు**

**నిజాంసాగర్ సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**



గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు పిట్లం ఎస్ఐ ఆంజనేయులు తెలిపారు. శనివారం పిట్లం మండల కేంద్రంలోని నిమజ్జన రూట్‌మ్యాప్‌తో పాటు చెరువు వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లను తహసీల్దార్ మహేందర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఆంజనేయులు మాట్లాడుతూ.. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. వర్షాభావంతో చెరువులు, కుంటలు నిండుగా ఉండటంతో నిమజ్జనం చేసే సమయంలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ప్రమాదాలకు తావులేకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఊరేగింపులో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా పోలీసుల సూచనలు పాటించాలని, భక్తిశ్రద్ధలతో భజనలు నిర్వహిస్తూ డీజేలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, ఉప సర్పంచ్ అవైజ్ బేగ్, జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్రోజ్, పంచాయతీ కార్యదర్శి బలరామ్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచికల్ పేట ఎస్సై అనిల్ కుమార్ కు సన్మానం



**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి )**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా దరోగపల్లి గ్రామంలో శివ పార్వతి గణేష్ మండలి నిమజ్జన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా వచ్చిన పెంచికల్పేట్ ఎస్సై అనిల్ కుమార్, గ్రామ సర్పంచ్ హరీష్ కృష్ణవేణిలకు గ్రామ యువకులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్సై అనిల్ కుమార్ అన్నదానం కార్యక్రమంలో పాల్గొని యువతకు ఆదర్శంగా నిలిచారు, అలాగే గ్రామ ప్రజలు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా గణేష్ నిమజ్జనాలు జరుపుకోవాలని, ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనాలు చేసుకోవాలని సూచించారు. అన్నదాన కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి



**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు**

**మంచిర్యాల /సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శనివారం జిల్లాలోని హాజీపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విచారణలు పూర్తైన కేసులకు సంబంధించిన డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు అవసరమైతే సెలవు రోజుల్లోనూ కార్యాలయ సిబ్బంది విధులు నిర్వహించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసి, ప్రక్రియలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అనంతరం హాజీపూర్ తహసీల్దార్‌తో కలిసి ముల్కల్ల గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తపల్లి హామ్లెట్ సందర్శించి రీ-సర్వే ప్రక్రియ ప్రారంభంలో భాగంగా చేపడుతున్న గ్రామ సరిహద్దుల నిర్ధారణ పనులను పరిశీలించారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ, రీ-సర్వేకు సంబంధించిన పనులను నిబంధనల ప్రకారం సమన్వయంతో చేపట్టి, ప్రక్రియను సక్రమంగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులకు సూచించారు.



## స్మార్ట్ రేషన్ కార్డులు అందజేత

- **మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్**
- **తహసిల్దార్ కృష్ణ చైతన్య**

**కోరుట్ల సెప్టెంబర్ 18 (వుదయం ప్రతినిధి)**

కోరుట్ల పట్టణ 13వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నూతన స్మార్ట్ రేషన్ కార్డులను తాసిల్దార్ కృష్ణ చైతన్య తో కలిసి పంపిణీ చేసిన మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ అనంతరం చైర్పర్సన్ మాట్లాడుతూ ప్రజలకు మరింత మెరుగైన సదుపాయాలు కల్పించాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని అందులో భాగంగానే స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో 14వ వార్డు కౌన్సిలర్ రేంజర్ల కళ్యాణి నాయకులు జాల వినోద్ స్మార్ట్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సంగెం వాసికి డాక్టరేట్...

**కోరుట్ల సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి)**



కోరుట్ల మండలం సంగెం గ్రామానికి చెందిన అధ్యాపకులు దూల తిరుపతి స్థూల ఆర్థిక విధానం ఆర్థిక స్థిరత్వంపై ద్రవ్య కోశ విధానాల పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి రాజస్థాన్ యూనివర్సిటీ నుండి పీహెచ్డీ ని శనివారం డీన్ చేతుల మీదుగా అందుకున్నారు ఇట్టి విషయమే గ్రామస్తులు డాక్టర్ ధోని తిరుపతిని అభినందించారు ప్రస్తుతం అతను ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా పనిచేస్తున్నారు.



## ఉడుముని రక్షించిన అటవీ అధికారిణి

**ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి)**

కీటకాలను వేటాడి తినే ఉడుము దారితప్పి సిర్పూర్(టి) లోని ఓ ఇంట్లోకి ప్రవేశించడంతో, సమాచారం అందుకున్న బీట్ అధికారిణి రవినా, బేస్ క్యాంప్ వాచర్ జాకీర్ సహాయంతో దానిని రక్షించి, సురక్షితంగా సమీప అటవీప్రాంతంలో విడిచిపెట్టారు. దారితప్పి గ్రామంలోకి లేదా ఇళ్లల్లోకి ప్రవేశించే అడవి జంతువులను చంపడం చట్ట రీత్యా నేరమని, వన్యప్రాణులు గ్రామంలోకి ప్రవేశించినట్లయితే వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని ఎఫ్ఆర్ఓ శ్రీనివాస్ తెలిపారు. ఉడుమును రక్షించిన బీట్ ఆఫీసర్ రవీనా, వాచర్ జాకీర్ లను ఆయన అభినందించారు.

## చెట్టుకు ఉరి వేసుకుని ఒకరి మృతి

**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 19 (వుదయం న్యూస్):**



పట్టణంలోని భగత్ సింగ్ నగర్ కు చెందిన గుర్రాల జయకర్ (40) అనే వ్యక్తి శనివారం చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడని ఎస్ఐ గోపతి సురేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. మృతునికి కుటుంబ కలహాలతో నిన్న ఇంట్లో గొడవలు జరిగాయి. మృతుడు తన సోదరులకు ఫోన్ చేసి నాకు ఇంట్లో కుటుంబ కలహాలతో గొడవలు జరుగుతున్నాయని, నాకు బతకడం ఇష్టం లేదని చెప్పి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు అన్నారు. మృతునికి భార్యతో పాటు ముగ్గురు పిల్లలు ఉన్నారు. మృతుని సోదరుడు గుర్రాల చంద్రమౌళి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## కల కన్నా.. దాన్ని సాధించే శ్రమే ముఖ్యం



- **అభ్యర్థులు భయాన్ని వీడి లక్ష్యంపై దృష్టి పెట్టాలి**
- **కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, సెప్టెంబర్ 19 (వుదయం ప్రతినిధి):**

పోలీస్ కొలువు సాధించాలనే కలను సాకారం చేసుకోవాలంటే భయాన్ని వీడి లక్ష్యంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టి నిరంతరం శ్రమించాలని, అలా పట్టుదలతో ముందుకు సాగితే విజయం తప్పకుండా సాధ్యమవుతుందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా బీసీ, ఎస్సీ స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ ఉద్యోగాల కోసం ఉచిత శిక్షణకు ఎంపికైన 200 మంది అభ్యర్థులకు శనివారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతీదేవి చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా గతంలో స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొంది కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులను కలెక్టర్ సన్మానించారు. వారు తమ అనుభవాలను ప్రస్తుత అభ్యర్థులతో పంచుకున్నారు. మొత్తం 465 మంది దరఖాస్తు చేసుకోగా, అర్హత, ప్రతిభ ఆధారంగా 200 మందిని ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. అభ్యర్థులు 60 రోజుల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. తరగతులకు క్రమం తప్పకుండా హాజరై నోట్స్ రాసుకోవడంతో పాటు, సందేహాలను అధ్యాపకులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. రోజువారీ, వార, గ్రాండ్ టెస్టులు రాస్తూ తక్కువ మార్కులు వస్తున్న అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రభుత్వం స్టడీ సర్కిళ్లలో డిజిటల్ బోర్డులు, నాణ్యమైన స్టడీ మెటీరియల్, ఫర్నిచర్ వంటి సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. విద్యార్థి దశలో తనకు సీనియర్ అధికారులు అందించిన మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడిందని కలెక్టర్ గుర్తుచేశారు. శిక్షణ పొందుతున్న అభ్యర్థులు భవిష్యత్‌లో పోలీస్ యూనిఫామ్ ధరించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ఇన్‌చార్జ్ సునీతకుమారి, ఎస్సీ, బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు రమేష్, ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు రమణ, మోటివేటర్ సల్ల విజయ్‌బాబు, సిబ్బంది, అభ్యర్థులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణ, మహిళల భద్రత, ట్రాఫిక్ నిర్వహణపై దృష్టి సారించాలి

**డీఐజీ అంబర్ కిషోర్ ఝా**

**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**



కాళేశ్వరం జోన్-1 డీఐజీ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్ శనివారం ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్, వాంకిడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ విభాగాలు, రికార్డులు,కేసుల దర్యాప్తు పురోగతిని పరిశీలించారు. జిల్లా ఎస్పీ శ్రీమతి నితికా పంత్, ఐపీఎస్ పుష్పగుచ్ఛం అందించి డీఐజీకి స్వాగతం పలికారు. అనంతరం డీఐజీ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. పోలీస్ అధికారులతో కలిసి సర్కిల్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన డీఐజీ, వాటిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని అధికారులకు సూచించారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమబద్ధంగా భద్రపరచడంతో పాటు,వాటికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేసి నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, రికార్డులు,ఫైళ్లు, పత్రాలను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం సర్కిల్ పరిధిలో నమోదైన తీవ్రమైన నేరాల కేసులు,దర్యాప్తులో ఉన్న కేసుల సీడీ ఫైళ్లు,పెండింగ్‌లో ఉన్న విచారణ కేసులకు సంబంధించిన ఫైళ్లను డీఐజీ పరిశీలించారు. ఆయా కేసుల్లో దర్యాప్తు పురోగతి, కేసుల ప్రస్తుత స్థితి, నిందితుల అరెస్టులు,పెండింగ్‌లో ఉన్న కేసులు,కేసులు పెండింగ్‌లో ఉండటానికి గల కారణాలను సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ సిబ్బంది కిట్‌ను పరిశీలించి,వారి శాఖాపరమైన అవసరాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విధుల నిర్వహణలో ఎదురయ్యే ఇబ్బందులను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

కేసుల దర్యాప్తులో నాణ్యతతో పాటు వేగం కూడా ఉండాలని,నేరాలకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి,అన్ని ఆధారాలను సేకరించాలని అధికారులకు సూచించారు. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, న్యాయస్థానాల్లో కేసుల పురోగతికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని డీఐజీ సూచించారు. మహిళలు,బాలికల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పోలీస్ అధికారులు, సిబ్బంది పనిచేయాలని డీఐజీ అంబర్ కిషోర్ ఝా సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ పై షార్ట్ ఫిల్మ్ తీయడం అభినందనీయం



**దండేపల్లి: సెప్టెంబర్ 19 (వుదయం విలేకరి)**

యువకులు డ్రగ్స్ బారిన పడకుండా చైతన్యవంతులుగా తయారు కావాలని దండేపల్లి జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సంగర్ష్ రాజేశ్వరరావు అన్నారు. శనివారం పాఠశాల ఆవరణలో AKS యూట్యూబర్ ఆధ్వర్యంలో విడుదలైన చివరి శ్వాస షార్ట్ ఫిల్మ్ ను పదవతరగతి విద్యార్థులకు ప్రదర్శించి తిలకించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి,మత్తు పదార్థాల వల్ల జరిగే నష్టాలపై షార్ట్ ఫిలిం తీయడం అభినందనీయమని అన్నారు యువతకు ఇలాంటి షార్ట్ ఫిల్మ్ ద్వారా ఒక మంచి మెసేజ్ ఇచ్చి చైతన్య వంతులుగా తయారు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో షార్ట్ ఫిలిం యూనిట్ అల్లంల కుమారస్వామి యాదవ్. దూస రవీందర్. ఉపాధ్యాయులు అప్పాల మనోహర్.తిరుపతి. శ్రీనివాస్.నరసయ్య లు పాల్గొన్నారు.

# గణనాథుల చెంత కాంగ్రెస్ నేత కాటా సుధా శ్రీనివాస్ గౌడ్

- అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్లలో వైభవంగా వినాయక చవితి ఉత్సవాలు
- పలు మండపాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానం

అమీన్‌పూర్, సెప్టెంబర్ 19 (వుదయం)









అమీన్‌పూర్, బీరంగూడ డివిజన్ల పరిధిలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ శనివారం పలు కాలనీల్లోని వినాయక మండపాలను సందర్శించారు.భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు:బీరంగూడ గుట్ట కామన్, సాయి అంబికా కాలనీ, సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేజ్–1, యాక్సిస్ పాపా హోమ్స్, నవ్య గోకులం, తులసీవనం, ఇక్రిసాట్ కాలనీ ఫేజ్–2, శ్రీకృష్ణనగర్ కాలనీ, దివ్యశ్రీనగర్ కాలనీ, బసవేశ్వర ఎన్‌క్లేవ్, బ్యాంక్ కాలనీ ఫేజ్–2, సృజనలక్ష్మి ఫేజ్–1, ఫేజ్–3, శ్రీ సూర్యోదయ కాలనీ ఫేజ్–2, భ్రమరాంబనగర్ కాలనీ, మైత్రి మెడోస్, శ్రీ చరణ్ శ్రీ లక్ష్మీ నివాస్, గ్రీన్ మెడోస్ తదితర కాలనీల మండపాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా మండపాల్లో కొలువుదీరిన గణనాథుడిని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండపాల్లో అన్నదానాలు:పూజా కార్యక్రమాల అనంతరం ఆయా కాలనీ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ అన్నదాన కార్యక్రమాల్లో కాటా సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు. స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# సత్తయ్యను పరామర్శించిన రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు

ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)



కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కొండ దేవయ్య పటేల్ వచ్చిన సందర్భంగా కొమ్ముగూడ గ్రామానికి చెందిన గడ్డల సత్తయ్యను పరామర్శించారు. కొన్ని రోజులుగా జ్వరంతో బాధపడుతున్న సత్తయ్య ఆరోగ్య పరిస్థితిని జిల్లా నాయకులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కొండ దేవయ్య పటేల్ జిల్లా నాయకులతో కలిసి సత్తయ్య స్వగృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వైద్యుల సూచనలు పాటిస్తూ మందులు క్రమం తప్పకుండా తీసుకోవాలని, పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అనారోగ్య సమయంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోరిగం రాజారాం, రాష్ట్ర ఉపాధ్యక్షులు సోమశేఖర్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అని శెట్టి సదాశివ, కార్యవర్గ సభ్యులు, మున్నూరు కాపు కులస్తులు పాల్గొన్నారు.

# స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన

నాగిరెడ్డిపేట,వుదయం



స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాల్లో భాగంగా గ్రామ సర్పంచ్ గుల్లపల్లి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం ఆవరణల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. ఆవరణల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పరిసరాలను శుభ్రం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రత, చెత్తను వేర్వేరుగా వేయడం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి ఎంతో అవసరమని నిర్వాహకులు సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జయరాజ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఉపాధ్యాయులు ప్రతిభ, అంగన్‌వాడీ సమన్వయకర్త వజ్రవ్వ, మహిళా సంఘం సభ్యులు, వార్డు సభ్యులు సాయిబాబా, లాలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యంపై గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

నిర్మల్ జిల్లా (వుదయం ప్రతినిధి )19 సెప్టెంబర్ 2026




స్వచ్ఛతా హి సేవా ప్రచారంలో భాగంగా విబిజి రామ్ జి, సెర్ప్ సిబ్బందితో జిల్లా గ్రామీణ స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ, చెత్తను వివిధ పద్ధతుల్లో వేరు చేయడం, తగ్గించడం, పునర్వినియోగం, పునరుత్పత్తి పద్ధతులను ప్రోత్సహించడం పై కూలంకషంగా వివరించారు. వ్యర్థాల నుండి సంపద సృష్టించే విధానాలు, పరిశుభ్రత, పారిశుధ్యం, చెత్త నిర్వహణ పద్ధతులపై సిబ్బందికి స్పష్టమైన అవగాహన కల్పించారు. గ్రామాలు పచ్చదనంతో, పరిశుభ్రంగా వికసించాలంటే సమాజ భాగస్వామ్యం ఎంతో అవసరమని, పర్యావరణహిత స్థిరమైన జీవన పద్ధతులను పెంపొందించుకోవాలని వివరించారు. అనంతరం అందరూ స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సర్పంచ్‌కు వేధింపులు, బెదిరింపులు

- వ్యక్తిగత జీవితంపై అసభ్యకర ఆడియోలు, వాట్సాప్ మెసేజ్‌లు
- బొమ్మనపల్లికి చెందిన కత్తుల రమేష్‌పై కేసు నమోదు

(వుదయం ప్రతినిధి)చిగురుమామిడి,:

మహిళా సర్పంచ్ వ్యక్తిగత జీవితంపై కించపరిచేలా వాట్సాప్‌లో అసభ్యకర మెసేజ్‌లు పంపుతూ బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బొమ్మనపల్లి గ్రామానికి చెందిన మహిళా సర్పంచ్‌ను అదే గ్రామానికి చెందిన కత్తుల రమేష్ కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. సర్పంచ్ వ్యక్తిగత జీవితాన్ని టార్గెట్ చేస్తూ ఆమె వాట్సాప్‌కు అవమానకర మెసేజ్‌లు, అసభ్య ఆడియో రికార్డింగులు పంపిస్తూ తీవ్రస్థాయిలో బెదిరించాడు. దీంతో తీవ్ర మానసిక క్షోభకు గురైన బాధితురాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు నిందితుడు కత్తుల రమేష్‌పై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. నిందితుడు పంపిన వాట్సాప్ మెసేజ్‌లు, ఆడియో క్లిప్పింగులు సహా ఇతర ఎలక్ట్రానిక్ ఆధారాలను సేకరించి క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని, దర్యాప్తు అనంతరం నిందితుడిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# మహిళా సాధికారతకు బ్యూటీ రంగం దోహదం




- వేములవాడలో 'బిగ్గెస్ట్ మేకప్ సెమినార్'
- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ, సెప్టెంబరు 19 (వుదయం ప్రతినిధి) :

మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేందుకు బ్యూటీ అండ్ మేకప్ రంగం విస్తృత అవకాశాలను అందిస్తోందని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అన్నారు. వేములవాడలోని మగువ మేకోవర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'బిగ్గెస్ట్ మేకప్ సెమినార్'కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేకప్ రంగంపై ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక పరిస్థితులు, దూరభారం కారణంగా హైదరాబాద్, కరీంనగర్ వంటి నగరాలకు వెళ్లి శిక్షణ పొందలేని మహిళలకు స్థానికంగానే నాణ్యమైన శిక్షణ అందించడం అభినందనీయమన్నారు. వేములవాడలోనే ఆధునిక మేకప్ పద్ధతులపై నిపుణులచే శిక్షణ అందించేలా కార్యక్రమాన్ని నిర్వహించిన మగువ మేకోవర్ నిర్వాహకురాలు అపర్ణను అభినందించారు.మహిళలు, యువతులు ఇలాంటి శిక్షణా కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. బ్యూటీ పార్లర్లు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా ఎదిగి కుటుంబానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ.. మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు ఇటువంటి శిక్షణా కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో పలువురు బ్యూటీషియన్లు, మహిళలు, యువతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్ని దానాల్లో అన్నదానం గొప్ప

తహసిల్దార్ దాసరి రాజ మల్లయ్య, ఎస్ఐకే రాజు

రామడుగు, 19 సెప్టెంబర్ (వు దయం ప్రతినిధి)

రామడుగుమండల కేంద్రంలో మాల సంఘం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గణేష్ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదానానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా ఎస్సై కే రాజు, తాసిల్దార్ దాసరి రాజ మల్లయ్య,మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుని కృపతో ఏటా ఈ ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో కేవలం పూజలు, భజనలకే పరిమితం కాకుండా, 'అన్నదానం మహాదానం' అనే సంకల్పంతో ప్రతి ఒక్కరికీ స్వామివారి ప్రసాదాన్ని అందజేయడం సంతోషంగా ఉందన్నారు. , ఉత్సవకమిటీసభ్యులు.స్వచ్ఛంద సేవకులు పూర్తి సహకారాన్నిఅందించారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్నదాన వేదిక వద్ద అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు స్వయంగా వడ్డించి, క్రమశిక్షణతో ప్రసాద వితరణ సాగేలా పర్యవేక్షించారు. అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు భక్తులకు, సహకరించిన కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మొయిజ్, 14వ వార్డ్ మెంబర్ సిరికొండ పల్లవి సాయి, ఉత్సవ కమిటీ మెంబర్స్, భక్తులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాయక వేడుకల్లో ముస్లిం దంపతులు

నంగునూరు, సెప్టెంబర్ 19: వుదయం



వినాయక వేడుకల్లో మత సామరస్యం వెల్లివిరిసింది. సిద్ధిపేట నంగునూరు మండలం రాంపూర్ గ్రామానికి చెందిన గఫూర్–షబానా దంపతులు ఆదర్శంగా నిలిచారు. గఫూర్ బాల్యం నుంచే వినాయక వేడుకల్లో పాల్గొంటున్నారు. ప్రతి సంవత్సరం వేడుకల్లో ఆయన పాల్గొంటున్నారు. ఈ ఏడాది తన భార్య షబానాతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శనివారం ఉదయం, సాయంత్రం జరిగిన పూజలకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో కలిసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.గఫూర్–షబానా దంపతులు స్వయంగా ప్రసాదాన్ని తయారు చేశారు. ఇంట్లో పులిహోర, సిరా తయారు చేశారు.వాటిని వినాయక భక్తులకు ప్రసాదంగా పంపిణీ చేశారు. దంపతుల సేవను భక్తులు అభినందించారు. మతాలకు అతీతంగా పండుగల్లో పాల్గొనడం స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవమే సమాజానికి బలమని దంపతులు చాటి చెప్పారు. వినాయక వేడుకల వేదికగా మత సామరస్య సందేశాన్ని అందించారు. గఫూర్–షబానా దంపతుల సేవలు పలువురికి ఆదర్శంగా నిలిచాయి. పండుగలు కేవలం మతపరమైన వేడుకలు మాత్రమే కావని రాంపూర్ గ్రామానికి చెందిన షబానా – గఫూర్ దంపతులు చాటి చెప్పారు.పండుగలు మనుషులను కలిపే వేదికలని నిరూపించారు. మతాలు వేరైనా మనసులు ఒక్కటే అనే సందేశాన్ని అందించారు. ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవమే సమాజానికి నిజమైన బలమని చాటారు. షబానా – గఫూర్ దంపతుల మత సామరస్య స్ఫూర్తి అందరికీ ఆదర్శంగా నిలిచింది. "మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే" అనే సందేశాన్ని రాంపూర్ వినాయక వేడుకలు చాటి చెప్పాయి.



# కార్యకర్త కుటుంబానికి అండగా మహేశుప్తా, హరికృష్ణ

వుదయం న్యూస్ శివ్వంపేట, సెప్టెంబర్ 19

చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వడ్ల సుదర్శనాచారి అనారోగ్యంతో మృతి చెందడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశగుప్తా, మాజీ ఎంపీపీ అధ్యక్షుడు హరికృష్ణ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ .ఈ సందర్భంగా వారు చెరో రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణరావు, ఉపసర్పంచ్ పాపయ్యచారి, మాజీ సర్పంచ్ బాలామణి, మాజీ ఎంపీటీసీ దశరథ్, శంకర్ గౌడ్, కిషన్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు, పాల్గొన్నారు.

# విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసం, మానవీయ విలువలు పెంపొందించాలి - ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, సెప్టెంబరు 19 (వుదయం బ్యూరో):



ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యాబోధనతో పాటు వ్యక్తిత్వ వికాసం, మానవీయ విలువలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు.పట్టణంలోని వెలమ ఫంక్షన్ హాల్‌లో రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన హిందీ దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని, విద్యార్థుల్లో భాషా నైపుణ్యాల పెంపునకు ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమన్నారు.

భాషల పరిరక్షణతోనే సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందుతాయని, విద్యార్థుల్లో హిందీ భాషపై ఆసక్తి, అభిరుచి పెంపొందించేలా బోధనా పద్ధతులను మరింత సరళంగా, ఆకర్షణీయంగా రూపొందించాలని సూచించారు. కేవలం మార్కుల సాధనకే విద్య పరిమితం కాకుండా మంచి విలువలు, సామాజిక స్పృహ కలిగిన పౌరులుగా విద్యార్థులను తీర్చి దిద్దడమే విద్య ప్రధాన లక్ష్యమన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, కొంత సమయం, సహకారం అందించాలని కోరారు.జిల్లా విద్యాశాఖ అధికారి ఏ. రమేష్ కుమార్ మాట్లాడుతూ.. హిందీ భాష ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించడంతో పాటు దేశంలోని వివిధ భాషలు, సంస్కృతుల పట్ల గౌరవ భావనను పెంపొందించాలని సూచించారు. జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో హిందీ సబ్జెక్టులో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేసిన హిందీ ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు.రూప్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ.. హిందీ భాష అభివృద్ధితో పాటు విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు కృషి చేయాలని, భాషా పండితులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.అనంతరం హిందీ సబ్జెక్టులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే, డీఈఓ చేతుల మీదుగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, రూప్ జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్, హమ్ హరూన్, ఎండి బురహాన్, షాకిర్ పాషా, జహంగీర్, నాగేశ్వరరావు, రూప్లా నాయక్, సాజిద్, శ్రీనివాసులు, వెంకట రాజు, బసవయ్య, కురుమూర్తి, రాజు నాయక్, హిందీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# భరత్ కుటుంబానికి న్యాయం చేయాలి అధ్యాపకులపై సమగ్ర విచారణ జరపాలి





బీఆర్ఎస్వీ ధర్నా.. నాయకుల అరెస్ట్

నాగర్ కర్నూల్, సెప్టెంబరు 19 (వుదయం ప్రతినిధి):

నాగర్ కర్నూల్ మహాత్మా జ్యోతిబా పూలే బాలుర జూనియర్ కళాశాల విద్యార్థి కాలూరి భరత్ అనుమానాస్పద మృతి ఘటన జిల్లా వ్యాప్తంగా కలకలం రేపుతోంది. అధ్యాపకుల వేధింపుల కారణంగానే భరత్ ఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబ సభ్యులు, తోటి విద్యార్థులు ఆరోపిస్తున్న నేపథ్యంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో శనివారం ఆందోళన చేపట్టారు.

శ్రీపురంలోని గురుకుల కళాశాల ఎదుట బీఆర్ఎస్వీ జిల్లా సమన్వయకర్త అతినారపు విష్ణుసాగర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. భరత్ కుటుంబానికి న్యాయం చేయాలని, బాధ్యులైన అధ్యాపకులను వెంటనే సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని ఆందోళనకారులను అరెస్ట్ చేసి తెల్కపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా విష్ణుసాగర్ మాట్లాడుతూ.. గురుకుల కళాశాలలో విద్యార్థులను హాస్టల్‌లో నిర్బంధించి వేధిస్తున్నారని, టీసీలు, హాల్ టికెట్లు ఇవ్వబోమని, ప్రాక్టికల్స్‌లో ఫెయిల్ చేయిస్తామని ఆర్సీవో, ప్రిన్సిపాల్ బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు. భరత్ విషయంలో కూడా ఇదే తరహా వేధింపులు జరిగాయని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఘటన వెలుగులోకి వచ్చిన తర్వాత ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులు ప్రభాకర్ రెడ్డి, శంకర్, ప్రిన్సిపాల్ సెలవుపై వెళ్లడం అనుమానాలకు తావిస్తోందన్నారు. అధ్యాపకులను కాపాడేందుకు కొందరు రాజకీయ ఒత్తిళ్లు తీసుకొస్తున్నారని ఆరోపించారు. విచారణ పూర్తయ్యే వరకు వారిని సస్పెండ్ చేయాలని, ఆరోపణలు నిజమని తేలితే అరెస్ట్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

అంతకుముందు శుక్రవారం నాగర్ కర్నూల్‌లో ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశామని, శనివారం ఉదయం 10 గంటల్లోగా బాధ్యులను సస్పెండ్ చేయకపోతే పెద్దఎత్తున నిరసనలు చేపడతామని, నాగర్ కర్నూల్ పట్టణంలో కళాశాల బంద్ నిర్వహిస్తామని హెచ్చరించామని తెలిపారు. అయినా అధికారులు స్పందించకపోవడంతో శనివారం కళాశాల వద్దకు వెళ్లామని, పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేశారని అన్నారు. అక్రమ అరెస్టులతో తమ గొంతు నొక్కలేరని, భరత్ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆపబోమని స్పష్టం చేశారు.

గురుకుల విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రతకు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ధర్నాలో బీఆర్ఎస్వీ నాయకులు నరసింహ, అఖిల్ గౌడ్, లక్నారం బాలు, జానకిరామ్, ప్రశాంత్ కుమార్, రాకేష్, శివశంకర్, లక్ష్మణ్ నాయక్, శివ, జాకీర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్త కుటుంబానికి అండగా మహేశుప్తా, హరికృష్ణ

వుదయం న్యూస్ శివ్వంపేట, సెప్టెంబర్ 19 ....



చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వడ్ల సుదర్శనాచారి అనారోగ్యంతో మృతి చెందడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన కుటుంబానికి అండగా నిలిచారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ పబ్బ మహేశగుప్తా, మాజీ ఎంపీపీ అధ్యక్షుడు హరికృష్ణ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు. అనంతరం మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ .ఈ సందర్భంగా వారు చెరో రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10 వేల ఆర్థిక సాయాన్ని మృతుడి కుటుంబానికి అందజేశారు. పార్టీ కార్యకర్తల కుటుంబాలకు బీఆర్ఎస్ నాయకులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణరావు, ఉపసర్పంచ్ పాపయ్యచారి, మాజీ సర్పంచ్ బాలామణి, మాజీ ఎంపీటీసీ దశరథ్, శంకర్ గౌడ్, కిషన్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు

# పితృవియోగంలో ఉన్న బీరం హర్షవర్ధన్ రెడ్డికి కేటీఆర్ పరామర్శ

కొల్లాపూర్, సెప్టెంబరు 19 (వుదయం ప్రతినిధి):



పితృవియోగంతో బాధలో ఉన్న కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శనివారం పరామర్శించారు. ఎత్తం గ్రామ శివారులోని హర్షవర్ధన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న కేటీఆర్.. ఆయన తండ్రి బీరం లక్ష్మారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. లక్ష్మారెడ్డి మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం హర్షవర్ధన్ రెడ్డిని ఆలింగనం చేసుకుని ఓదార్చారు.అనారోగ్య కారణాలతో 87 ఏళ్ల లక్ష్మారెడ్డి గురువారం మృతి చెందగా.. శుక్రవారం ఎత్తం గ్రామ శివారులోని వ్యవసాయ క్షేత్రంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేటీఆర్ శనివారం అక్కడికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.కేటీఆర్ రాక సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికారు. జై కేసీఆర్, జై జై కేటీఆర్ అంటూ నినాదాలు చేశారు. కేటీఆర్‌తో కరచాలనం చేసేందుకు అభిమానులు ఉత్సాహం చూపారు. ఆయనను చూసేందుకు బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావడంతో వ్యవసాయ క్షేత్రం సందడిగా మారింది.కేటీఆర్ వెంట మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, ఆశన్నగారి జీవన్ రెడ్డి తదితరులు ఉన్నారు.అనంతరం కేటీఆర్ కొల్లాపూర్ నుంచి చిన్నంబావి మండల కేంద్రానికి బయలుదేరి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రంగినేని అభిలాష్ రావు స్వగృహానికి వెళ్లారు.